సంపుటము - VIII
నెం: 3

25 సెప్టెంబరు, 1992
శుక్రవారము,
(శక సం॰ 1914,
ఆశ్వీజ - 3)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజీ సం॰
1.	ప్రశ్నలు-వాటికి సమాధానములు	107
2.	వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన:	
	-ఉస్మానియా ఆసుపత్రి రోగుల వార్డులో దొంగతనం గురించి.	128
3.	సభా కార్యక్రమము	130
4.	వివరణ నిమిత్తం కోరిన అంశం:	
	-నటరాజన్, అన్సారీ కమీషన్ల రిపోర్టు సభా సమక్షములో పెట్టడము గురించి	132
5.	సభా కార్యక్రమము	150
6.	రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:	
	(1) మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి.	173
	(2) ఐ.డి.పి.ఎల్ నుండి మందుల కొనుగోలు గురించి.	188
7.	ప్రకటన:	
	సభా సమక్షములో వుంచిన పత్రములు	197
8.	సమితుల నివేదికల సమర్పణ:	
	(1) అంచనాల సమితి (1991-92) రెండవ నివేదిక	198
	(2) ప్రభుత్వ సంస్థల సమితి నివేదికలు:	198
	అంచనాల సమితి-1991-92 మూడవ నివేదిక నుండి పదవ నివేదిక వరకు	
9.	అనధికార తీర్మానము:	
	అనునూచిత వర్గములు, జాతుల ఆర్థిక ఉద్ధరణకై జాతీయ స్థాయిలో బ్యాంకు ఏర్పాటు కొరకు విజ్ఞప్తి	199
10.	1992-93 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన:	
	(1) అభ్యర్థన నెం॰ __ I - రాష్ట్ర శాసనమండలి	

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.

1992.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

పర్యవేక్షకులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉప సభాపతి	:	శ్రీ ఎ. ధర్మారావు
వ్యక్తుల పేర్ల సూచిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ సిహెచ్. హరరామజోగయ్య
	:	శ్రీమతి మేరీ రవీంద్రనాథ్
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
		శ్రీ మహమ్మద్ రజబ్ అలీ
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.డి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎ. పద్మనాభన్
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
ఉపకార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఎ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్వామి
	:	శ్రీ ఎం. శ్రీరామమూర్తి
	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ పాచ్. మణిభూషణాచారి
	:	కుమారి ఓ. ఇందిరాదేవి
	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.పాచ్. కేశవరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షలు

అధికార నివేదిక

(ఏడవ సమావేశము : ఇరవైఆరవరోజు)

శుక్రవారము, 25 సెప్టెంబరు, 1992.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

డాక్టర్ల ఆందోళనలు

241–

*7252– సర్వశ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు), సి. నర్సిరెడ్డి (మక్తల్), జె. రత్నాకరరావు (బుగ్గారం), జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి)– జి. నాగిరెడ్డి (ధర్మవరం):– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఒక ఉదాత్తమైన ఆశయం కోసం సేవలందిస్తారని భావిస్తున్న డాక్టర్ల ప్రజాప్రయోజనాలను దెవానికి వీడివేటి ఆందోళనలకు, సమ్మెలకు పాల్పడుతున్నారను విషయం వాస్తవమేనా;

(ఆ) బజారు కొట్లాటలకు దిగకుండా డాక్టర్లను నిలువరించడానికి ప్రభుత్వం రూపొందింపదలచిన యంత్రాంగమేమి;

(ఇ) 1992, జూన్‌లో అటి సంఘటన ఏదైనా ఉస్మానియా ఆస్పత్రిలో జరిగినదా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) లేదండీ.

అధ్యక్షా; దీంట్లో ఒక మాట చెప్పాలి. "కాదండీ" అని అనడంలో రెగ్యులర్‌గా అప్పాయింటీ అయినటువంటి డాక్టర్ల విషయం సమ్మెలు లేవని చెపుతున్నాను. కాని జూనియర్ డాక్టర్స్ మొదల్నైన వారి విషయంలో "కాదు" అనే మాటను దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, డాక్టర్లు వారి హక్కులను పరిరక్షించుకొనడానికి సత్యాగ్రహము ఇంకా ఏదైనా చేయవచ్చు· మంత్రిగారు వాల దయతో సమాధానం ఇచ్చారు వారి హక్కులను వారు నెరవేర్చుకొనే పద్ధతిలో చేస్తున్నారని· సెక్యూరిటీ ఏర్పాటు గురించి, స్పెషల్ ఫోర్సెస్‌ను స్పెషల్‌గా నియమించాలనే అంశం మీద డాక్టర్లు సమ్మెలో ఉన్నారు· మంత్రిగారు వారికి హామీ కూడా ఇచ్చారు· మరి హామీని అమలుపరచడానికి బడ్జెట్ కేటాయించారా? అదే విధంగా సెక్యూరిటీ లేని కారణంగా ఫుస్తెల దొంగతనం జరిగింది· దాని మీద ఏమైనా చర్యతీసుకొన్నారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో జరిగిన కొన్ని సంఘటనల దృష్ట్యా జూన్ 20వ తేదీ నుండి జూన్ 25వ తేదీ వరకు జూనియర్ డాక్టర్లు సమ్మె చేయడం జరిగింది· ఒక సంఘటన జరిగితే, సెక్యూరిటీ లేదని చెప్పితే, సమ్మె జరుగు తున్నప్పుడే వారితో మాట్లాడి, 1·7·1992 నుండి ఈ రెండు ఆసుపత్రుల్లో సెక్యూరిటీ ఏర్పాట్లు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించడమైనది· తప్పనిసరిగా, ఏ మాట అయితే చెప్పామో, ఆ మాటను అమలుచేసి, 1·7·1992 నుండి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయడం జరిగింది· నేను విద్యాసాగర్‌రావుగారికి మనవిచేసేదేమిటంటే, సెక్యూరిటీ ఏర్పాట్లు అనేవి ఆసుపత్రి ఆవరణలోనూ, దారిలోనూ, వార్డులోనూ, అక్కడక్కడ ఉంటాయి కాని, డాక్టరు రోగిని పరీక్షించే ప్రతి ప్రదేశంలోనూ లేదా మరొకచోట కాని ఏర్పాటుచేయడం అనేది ఉండదు· ఈ సెక్యూరిటీ ఏర్పాట్లు వాంఛనీయమా, కాదా అనే చర్చ, ఆలోచన ఉన్నప్పటికీ కూడ 1987వ సంవత్సరంలో గత ప్రభుత్వం వాగ్దానం చేసింది కాని ఆ వాగ్దానం అమలుపరచకుండా ఉన్నది· కాని 1·7·1992 నుండి ఈ వాగ్దానాన్ని అమలు పరచింది ఈ ప్రభుత్వమే అని నేను మనవిచేస్తున్నాను· అధ్యక్షా, ఇది మాత్రమే కాకుండా, జూనియర్ డాక్టర్లు కొన్ని సందర్భాల్లో సమ్మె చేయడం జరుగుతున్నది· ఉదాహరణకు, 16·10·1989 నుండి 12·12·1989 వరకు వాళ్ల ఎమాల్యుమెంట్స్ పెంచాలని కోరుతూ రమారమి 57 రోజులు సమ్మె చేయడం జరిగింది· అలాగే జూన్, 1992 లోనూ, మధ్య మధ్య వారు సమ్మె చేస్తున్నారు· ఈమధ్య ప్రయివేట్ మెడికల్ మరియు డెంటల్ కాలేజీలు ఇచ్చిన సందర్భంలో కూడా జూనియర్ డాక్టర్లు సమ్మెకు పూనుకొన్నారు· ఏమైనప్పటికీ కూడ, బహుశా ప్రశ్న వేసిన గౌరవ సభ్యుల అభిప్రాయం ఈ వృత్తిలో ఉండే వారు సమ్మెకు పాల్పడటం మంచిది కాదు అనే భావం నాకు స్ఫురిస్తున్నది· అది వారు (డాక్టర్లు) ఆలోచించవలసిన విషయం· ప్రభుత్వం ఈ వృత్తి పైన గౌరవంతో ఈ వృత్తిలో ఉండే, జూనియర్ డాక్టర్లు కానివ్వండి, రెగ్యులర్ డాక్టర్లు కానివ్వండి, వారికేదైనా సమస్యలున్నప్పుడు సముచిత రీతిలో ఆలోచన చేసి, స్పందించి, పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నామని మనవిచేస్తున్నాను·

శ్రీ జి· ముక్కుందరెడ్డి:– అధ్యక్షా, జూనియర్ డాక్టర్లు వారికి కావలసిన సౌకర్యాల కొరకు, హక్కుల కొరకు సమ్మె చేయడంలో తప్పు లేకపోవచ్చు కాని, ఈమధ్య వారు చేసిన ఆందోళన వల్ల రోగులకు అత్యవసరమైన వైద్య సేవలు లభించకపోవడం వల్ల, రోగులు ఎన్నో నష్టాలకు, కష్టాలకు గురికావలసి వచ్చింది· దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తున్నదా? అట్లాగే డాక్టర్ల విషయంలో కూడా

అత్యవసరమైన డాక్టర్లనుగా కొందరిని మినహాయింపులు లేకుండా చెయ్యడం విచారకరం· దీనివల్ల చాలామంది రోగులు హాస్పిటల్స్ ఖాళీచేసి, ప్రయివేట్ హాస్పిటల్స్ పాలయినట్లుగా చాలా సందర్భాలలో పత్రికలలో మూడడం జరిగింది· భవిష్యత్తులో ఇటువంటివి నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె· రోశయ్య:– ప్రధానంగా వారి సమస్యల పరిష్కారం కోసం అయితే, నేను మనవిచేస్తున్నాను· ఏ సందర్భంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యడం జరగలేదు· ఎమాల్యుమెంట్స్ గురించి జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తే పరిష్కారం చేశాము· పే ఎనామలీస్ సరిచేసేందుకు కూడా ప్రభుత్వం ఒప్పుకుంది· చాలా కాలంగా పెండింగ్‌గా ఉన్నప్పటికీ మిగతా కేటగిరీస్‌కు ఆమోదించి, దీనికి ఆమోదించకపోతే ఈ ప్రభుత్వమే ఆలోచించి, 1·4·1992 నుంచే పే ఎనామలీస్‌ని కూడా ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నం చేశాము· సెక్యూరిటీల విషయంలో నా వ్యక్తిగత అభిప్రాయం ఏమంటే, సెక్యూరిటీని ఏర్పాటుచేస్తే చక్కబడుతుందని లేకపోయినా – మీరు కానీ నేను కానీ రోజూ బాడీగార్డ్‌ను పెట్టుకుని ఏ మృత్యువైనా నిర్వహిస్తామని అనుకోను· అందులో కూడా డాక్టరుగా పనిచేసే ఉత్కృష్టమైన వృత్తిలో గల వారికి, సెక్యూరిటీ ద్వారా పరిష్కారం చేస్తామనేది లేకపోయినా, వారు కోరితే ప్రభుత్వం ఆలోచించి, 1987లో ప్రభుత్వం హామీ ఇచ్చింది· కానీ ఎందుకో అమలుచెయ్యలేదు· 1·7·1992 నుంచే దానిని కూడా అమలుచేశాము· గౌరవ సభ్యుని మాటతో నేను ఏకీభవిస్తున్నాను· జూనియర్ డాక్టర్లు కానీ మరొకరు కానీ మెడికల్ డిపార్ట్‌మెంట్‌లోని వారు సమ్మెకు దిగితే కొన్ని ఇబ్బందులు వస్తాయి· రోగుల చికిత్సకు ఆటంకాలు వస్తాయి· కొన్ని సందర్భాలలో జూనియర్ డాక్టర్లు మరీ ఉత్సాహంగా పికెటింగ్ చేస్తామని, సీనియర్ డాక్టర్లను కూడా అడ్డగించిన సందర్భాలున్నాయి· ప్రభుత్వం సున్నితమైన సమస్యగా ఎప్పటికప్పుడు దీనిని ఆలోచించి తగిన పరిష్కారాలు చేస్తూ, డాక్టర్లు కానీ, జూనియర్ డాక్టర్లు కానీ ఆ వృత్తిలోని ప్రతివారికీ కూడా, ఎవరికీ అన్యాయం జరిగిందనే అపస్కారం లేకుండా న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నాము· డాక్టర్లకు అప్పీల్ చేస్తున్నాను· వారు కూడా ఉత్కృష్టమైన వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు గాను, తరుణంగా సమ్మెలకు దిగకుండా ప్రజలను ఇబ్బందికి గురిచెయ్యకుండా, వారికేదయినా సమస్యలుంటే చెప్పమనీ, ఇది డెమోక్రాటిక్ గవర్నమెంట్ అనే మాట పదేపదే చెబుతున్నాను·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు):– ఈ ప్రశ్నలో "బజారు కొట్లాటలు" అని ఉంది డాక్టర్ల గురించి· ఈ పదం నా మనసుకి నచ్చలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కరక్టేనండీ·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– బ్రోడ్ యూనియన్ మూవ్‌మెంట్ అనేది ప్రతి సెక్షన్ ఆఫ్ ఎంప్లాయీస్‌కు ఉంది· మనకూ ఉంది· సామాన్యులకూ ఉంది· డాక్టర్లు చేస్తే బజారు కొట్లాటలూ, మనం సర్కారీ ధర్నాలు చేసినా ఫరవాలేదా? అందువల్ల డాక్టర్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డిమాండ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం చూడాలి· నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా డాక్టర్ల మీద దాడి చేస్తే, వారు సమ్మెకు దిగితే, నేను వెళ్లి రాజీచేసిన

పరిస్థితి వచ్చింది· వారి ఇంటర్నల్ సెక్యూరిటీ కోసం పోలీసులను పెడుతున్నారా? వారినే ప్రత్యేకంగా పెట్టుకోమన్నారా? ప్రొసీడింగ్స్ నుంచి ఈ "బజారు కొట్లాటలు" అనే పదాన్ని తొలగించాలి· వెంటనే వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– శ్రీనివాసులు రెడ్డిగారికి ఈ ప్రభుత్వంపైనా, నా పైనా ఉన్న ఉక్రోషాన్ని ఈ ఉపప్రశ్న వ్యక్తం చేసోంది· అధ్యక్షా, ఈ ప్రశ్న నేను వేశానా? చెప్పండి·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఉక్రోషం కాదు· రోశయ్యగారంటే నాకు ఎంతో ప్రేమ ఉంది····

శ్రీ కె· రోశయ్య:– ప్రశ్న వేసింది గౌరవ సభ్యులు· లెజిస్లేచర్ సెక్రటేరియట్ ప్రింట్ చేసింది·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– ఆ పదజాలం బాగా లేదు అన్నాను కానీ రోశయ్యగారు ప్రశ్న వేశారని నేను అనలేదు· బజారు కొట్లాటలు అనే పదం బాగా లేదు అన్నాను· నా మీద కక్షతో ఆయన మాట్లాడుతున్నారు· నాకు రోశయ్యగారంటే ఎంతో ప్రేమ·

శ్రీ బి· పురుషోత్తమరావు:– శ్రీనివాసులురెడ్డిగారి నుంచి భాష నేర్చుకునే అవసరం నాకు లేదు·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:– నేను మోటివ్స్ ఎట్రిబ్యూట్ చెయ్యడం లేదు· పురుషోత్తమరావుగారికి బాధ కలిగింది· వారి గురించి నేను వ్యక్తం చెయ్యలేదు· నేను విచారన్ని వ్యక్తం చెయ్యమన్నా చేస్తాను· వారంటే నాకు గౌరవం ఉంది· కానీ ఆ భాష బాగాలేదు అన్నాను కానీ మరొకటి కాదు· పురుషోత్తమరావుగారి గురించి ఒక్క మాట అనలేదు·

శ్రీ బి· పురుషోత్తమ రావు:– ఎక్స్‌పుంజ్ చెయ్యరాదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చేసేందుకు వీలు లేదు· క్వశ్చన్‌లో వచ్చింది·

శ్రీ కె· రోశయ్య:– నేను ప్రశ్న చదివి కూడా వినిపించలేదు· ఏమన్నారంటే····

శ్రీ బి· పురుషోత్తమ రావు:– రోశయ్యగారి వద్ద కానీ శ్రీనివాసులు రెడ్డిగారి వద్ద కావే వేర్చుకోవవసరం లేదు·

శ్రీ కె· రోశయ్య:– ఈ ప్రశ్నలో ఇట్టా ఉంది· సర్కారు సమ్మె చేస్తే ఫరవాలేదా? డాక్టర్లు మేస్తే తప్పా అన్నారు· దానికి ఎవరినీ ఉద్దేశించి అన్నట్లు? ఒక్కసారి గుర్తు తెచ్చుకోవండి· పాపం వారికి ఏదో బాధ కలిగి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవన్నీ వద్దండీ·

శ్రీ కె· రోశయ్య:– ప్రశ్న వేసినవారు ఆలోచించే వేశారు· లెజిస్లేచర్ సెక్రటేరియట్ అన్ని వేసి ప్రశ్న నాకు పంపింది· దానిని మార్చే అధికారం నాకు లేదు· సమాధానం చెప్పాను· నా సమాధానంలో పొరపాటున కూడా ఆక్షేపించే పదం లేదు·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– పురుషోత్తమరావుగారు అన్నారు· రోశయ్యగారితో, శ్రీనివాసులు రెడ్డిగారి ప్రేమ వ్యవహారం మనకు సంబంధం లేదు· పురుషోత్తమరావుగారు ప్రశ్న వేశారు· వారికి రోశయ్యగారు కానీ శ్రీనివాసులు రెడ్డిగారు కానీ చెప్పే అవసరం లేదు· కానీ గౌరవ అధ్యక్షులు చెప్పారు· కాబట్టి వారి మాట వినాలని మనవి·

శ్రీ టి· పురుషోత్తమరావు:– ఈ ప్రశ్న అడగడంలో ఉద్దేశం వైద్య వృత్తిలో ఉన్న వారిని అవమానించాలి అని కాదు కానీ వారు మానవతా విలువలను మరచిపోయారు కనుకనే ఈ పదం వాడాను· అసలు దీని మీద సమగ్రమైన చర్చ అవసరం· ఉస్మానియా కానీ మరొకటి కానీ ప్రభుత్వ హాస్పటల్స్‌కి వెళ్లిన వారెవరయినా గంటసేపు అక్కడ నిలబడలేరు· ఆరోగ్య శాఖ మంత్రిగారు అక్కడకు వెళ్లి, ఏదయినా వ్యాధి రాకుండానో, ఇన్‌ఫెక్షన్ రాకుండానో బయటకు రాలేని పరిస్థితిలో రోగులు ఈ విధంగా దినదినం ఎంతో బాధ పడుతున్నారు అనే ఉద్దేశంతో ఆ పదం వాడానే తప్ప మరొకటి కాదు· అవమానించడం కానీ మరొక విధంగా కానీ కాదు· ఆ విధంగా సఫకేషన్ స్థితిలో అటువంటి సర్వీసులలో ఉన్న వారు బయటకు వస్తే, బజారులోకి వస్తే, వారిని ఆదుకునేందుకు చేసేదేమిటి? ఎస్సెన్షియల్ సర్వీసెస్‌గా ట్రీట్ చేస్తారా· రోగులను ఎట్లా ఆదుకుంటారు? పరిస్థితి చూస్తే మనకు తెలుస్తుంది· హాస్పటల్స్‌లో రోగులు ఎంతో బాధపడే పరిస్థితి ఉంది· రోగులు, వారి కుటుంబాలు దయనీయ పరిస్థితిలో ఉన్నారు· దీనిపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తుందా? ఏ విధంగా ఆలోచిస్తారు? పదేపదే ఈ పరిస్థితి రావడానికి డాక్టర్ల జీతాల విషయంలో ఎనామలీస్ ఉన్నాయి అనేది వాస్తవమా? కారణాలు ఏమిటి?

శ్రీ కె· రోశయ్య:– వివర వేసిన ప్రశ్నకు మొదట సమాధానం చెబుతాను· సమ్మెకు కారణాలు ఏమంటే ఉస్మానియా హాస్పటల్‌లో క్లాస్–4 ఉద్యోగులకు ఒక జూనియర్ డాక్టర్‌కు వివాదం వచ్చింది· దానిపై సమ్మె చేశారు· గాంధీ హాస్పటల్ వారు దానిపై ప్రతిస్పందించి చేశారు· గుంటూరులో జూనియర్ డాక్టరు మీద, క్లాస్–4 ఎంప్లాయిస్ మీద రోగి బంధువులు ట్రీట్‌మెంట్ సరిగ్గా లేదని ఘర్షణ పడ్డారు· ఫలితంగా సమ్మెకు దారి తీసింది· 1987లో జరిగింది మాత్రం వారికి గల ఎనామలీస్‌ను క్లాక్ చేయాలని· మొన్న లేటెస్ట్‌గా జరిగిన సమ్మె, ప్రభుత్వం కొన్ని మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ ఇవ్వడం వల్ల జరిగింది· నిరసనగా చేశారు· కారణాలు వేరు వేరుగా ఉన్నాయి· సమ్మె చెయ్యడం ఉచితమా, కాదా అనే వివాదంలోకి పోను· మనం వెళ్లి నుంచిని, ఇన్‌ఫెక్షన్ లేకుండా బయటకు వచ్చే పరిస్థితి ఉందా అనే మాట కాదు కానీ పరిస్థితి మెరుగుపరచవలసిన అవసరం చాలా ఉంది· ఈ రోజుగల పరిస్థితులలో గవర్నమెంట్ హాస్పటల్స్ నాకు తృప్తి కలిగించే విధంగా లేవని స్పష్టంగా ఇప్పుడే కాదు గతంలో కూడా మనవిచేసారు· మెరుగు చెయ్యడానికి గవర్నమెంట్

డెసిషన్ మాత్రమే చాలదు· అక్కడ పని చేసే డాక్టర్లకు అంకిత భావం, క్లాస్–4 ఉద్యోగులతో సహకారం ఉండాలి· మిగతా పేరా మెడికల్ డిపార్ట్‌మెంట్‌లలో కూడా మిగతా వృత్తుల మాదిరిగా కాకుండా ప్రజలకు సేవచేసే వృత్తి అనే భావం కలగాలి· ప్రయత్నం చేస్తున్నాము· రియల్ ప్రాబ్లమ్స్ అంటే పే ఎనామలీస్ అంటే రెక్టిఫై చేశాము· ఎమాల్యుమెంట్ పెంచాలంటే ఒప్పుకున్నాము· కొన్ని చోట్ల హాస్పటల్స్ లేవనే అందోళన ఉంది· దానికి ప్రయత్నం చేస్తున్నాము· రద్దీకి తగినంతగా ఇంప్రూవ్ చెయ్యాలంటే ఎక్స్‌పెండిచర్ ఎక్కువగా ఇన్‌వాల్వ్ అయి ఉంటుంది· బెడ్స్ పెంచాలి· ఒరిజినల్‌గా ఉస్మానియా హాస్పటల్ నిజాం కాలంలో 300 పడకలతో ఉంది· ఇప్పుడు 1200 వరకూ సంఖ్య పెరిగింది· బిల్డింగ్స్ అవే· పెంచలేకపోతున్నాము· మార్చురీ దారిలో ఉంది· శవాలు, కుప్పలు కుప్పలుగా వేసే పరిస్థితి ఉంది· దుర్గంధం ఉంది· ఆలోచిస్తున్నాము· నిధులు రావడం కష్టంగా ఉంది· దీనిలో భాగంగా గతంలో ఉన్న ప్రభుత్వం వైద్య విధానపరిషత్తులో గల హాస్పటల్స్‌లో సర్వెన్ కేటగిరీస్‌కు ఫీజు వసూలు పెట్టారు· కానీ సరిగ్గా ఇంప్లిమెంట్ కాలేదు· దానిని ఇంకా ఇంప్రూవ్‌చేస్తే బాగుంటుంది· జీల్లా హాస్పటల్స్‌లో అర్హత గల వారు రూ· 5 ఇస్తే ఆ విధంగా వసూలు చేసి, హాస్పటల్స్ డెవలప్ చేయాలనేది ఒక ఆలోచన· ప్రభుత్వమే కాకుండా, ఇతర ఆర్థిక సంస్థల నుండి సహాయం పొంది, డెవలప్ చేయాలనేది ఉంది· ప్రయత్నిస్తున్నాము· పరిస్థితి మెరుగుపరచడానికి నేను బిటక వేసి, సమాధానం చెప్పలేను· సమగ్రంగా ఆలోచిస్తున్నాము· దానికి స్వరూపం రావాలంటే కొంత సమయం పడుతుంది·

1·50 శ్రీ బి· బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఒక విషయం సభ దృష్టికి తెస్తున్నాను· ఎవరూ అపార్థం చేసుకోవద్దు· "బజారు కొట్లాట" అని అంటున్నారు· బజారులో కొట్లాట లేకపోతే రాజకీయనాయకుడు కాదు· నేను ప్రశ్న వేస్తున్న దానిలో ఎవరూ తప్పు పట్టడానికి వీలు లేదు· రోశయ్యగారు కానీ, శ్రీనివాసులరెడ్డిగారు కానీ తప్పు పట్టవద్దు· పురుషోత్తమరావుగారు అక్షరాల నూరు శాతం కరెక్ట్‌గా అన్నారు· తప్పు లేదు· ఇప్పుడు డాక్టర్స్‌కు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది· కానీ హాస్పటల్స్‌కు వచ్చిన మహిళలను మోసం చేసే పేరవీకారులు వున్నారు· వివాహితులైన స్త్రీలను అంటే 20, 30 సంవత్సరాల లోపు వున్న గ్రామీణ స్త్రీలను ఎంతో మందిని మాయమాటలు చెప్పి బెడ్ మీద నుంచి తీసుకువెళ్లి మానభంగాలు చేసిన సంఘటనలు వున్నాయి· ప్రతి రోజు ఇవి జరుగుతూ వున్నాయి· వీటిని అరికడతారా? రోగులందరికి రక్షణ కల్పించాలి హాస్పటల్‌లో పోలీసు ఔట్‌పోస్ట్ ఎంత వరకు వున్నదంటే గతంలో కొండపల్లి సీతారామయ్యను హాస్పిటల్‌లో జాయిన్ చేస్తే పోలీసులు వున్నా కూడా రక్షించుకోలేకపోయారు· ఒక దిక్కు రోగులు, ఒక దిక్కు నక్సలైట్స్, ఇలా ఇంకా ఎవరయినా వచ్చినప్పటికి కూడా పగడ్బందీగా పోలీసు సెక్యూరిటీ వుంటుందా? ఇక ముందు ఇలాంటివి జరగకుండా ఏమి చేస్తారు? ఆ రకమైన ఉద్యోగస్థుల మీద ఏమి చర్య తీసుకుంటున్నారు? ఆ నకిలీ పేరవీకారులను అక్కడ వుండనీయకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇప్పుడు అరెండ్ చేసిన సెక్యూరిటీ, పోలీసు ఫోర్స్ కాదు· మామూలుగా రిక్రూర్డ్ పీపుల్స్ దగ్గరనుంచి వాళ్ల అర్హనెగ్జిబేషన్‌తో కాంటాక్ట్ చేసుకుని

ఆరు మాసాలు అంటే జూలై 1వ తేదీ నుంచి 31·12·1992 వరకు తాత్కాలికంగా ఏర్పాటు చేశాము· ఈ మధ్య కాలంలో గవర్నమెంట్ ఒక ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లాగానే ఇలాంటి రిక్వయర్‌మెంట్స్ కోసం సెక్యూరిటీ ఫోర్స్‌ను క్రియేట్ చేస్తుంది· వాళ్ల దగ్గర నుంచి తీసుకునే ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము· ఈ సెక్యూరిటీ ఫోర్స్ వున్నంత మాత్రాన ప్రతి బెడ్ దగ్గర జరుగుతుందని కానీ, ప్రతి మనిషికి ఏమి జరుగుతుందని కానీ చూడడం కష్టం· సెక్యూరిటీ ఫోర్స్ ఓవరాల్ కాంపౌండ్‌కు మాత్రమే లిమిటెడ్ నెంబర్‌లో వుంటుంది· ప్రతి రోగి దగ్గర ఒక అటెండెంట్ గాకుండా ఇద్దరు, ముగ్గురు, నలుగురు కూడా అటెండెంట్స్ వస్తూ వుండడంతో ఎప్పుడు చూచినా ఉస్మానియా ఆసుపత్రి 10 వేల మంది రోగులు కానీ, అటెండెంట్స్ కానీ వుండే పరిస్థితి వున్నది· వాళ్లతో కొందరు నకిలీలు చేరుతున్నారు· సిన్న గౌరవనీయ విద్యాసాగరరావుగారు చెప్పారు· అక్కడ జరిగిన సంఘటనపైన వివరాలు తెప్పించాను· కేసు కూడా వున్నది· ఆఖరున తమరి అనుమతితో ప్రకటన కూడా చేస్తాను· గవర్నమెంట్ సాధ్యమయినంతవరకు ఇలాంటి అరాచకాలు, అకృత్యాలు హాస్పటల్స్‌లో జరగకుండా వుండడానికి ప్రయత్నిస్తున్నాము· కానీ బాల్ రెడ్డిగారు చెప్పినట్లు అమాయకులు గ్రామీణ ప్రాంతాలనుంచి వస్తే కొందరు మేము డాక్టర్‌ను చూపిస్తాము, బెడ్ చూపిస్తాము అని అవి, ఇవి మాటలు చెప్పి రోగుల దగ్గర చేరుతారు· హాస్పటల్ స్టాఫ్‌కు ఏమి అనిపిస్తుందంటే వాళ్లు కూడా అటెండెంట్స్ అనే భావన కలుగుతుంది· అందువలన గుర్తించడం కష్టంగా వున్నది· ఏది ఏమయినా గవర్నమెంట్ ధ్యేయం మాత్రం హాస్పటల్స్‌లో ఈ అరాచక పరిస్థితి లేకుండా సాధ్యమయినంతవరకు ఒక మంచి వాతావరణం కల్పించేదానికి ప్రయత్నం చేస్తున్నది·

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– అత్యవసర సర్వీసులలో ఇలాంటి బందులు, సమ్మెలు కావద్దని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు· అది వాస్తవమే· కానీ ఈ మధ్యలో కొంత మంది పేదలకు సేవ చేయడానికి అత్యవసర సర్వీసు సడన్‌గా మందులు అందించడానికి, లేకపోతే హాస్పటల్స్‌కు తరలించడానికి గాని 'ఆపద్బంధువు' అని ఒక పెడికల్ అక్కడక్కడ చౌరస్తాలలో పెట్టి టెలిఫోన్ చేస్తే ఆ పెడికల్ వచ్చి హాస్పటల్‌కు తరలించే ఏర్పాటుచేశారు· ఆ వాహనాలు నడిపించే డ్రైవర్లు సమ్మె చేశారు· ఈ అత్యవసర సర్వీసులను, ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఇంత ఖర్చు పెట్టి చేస్తున్న వాటికి చట్టాలలో మార్పు తేవాలి· ఇవాళ వీళ్ల కోరికలు ఈ రకంగా సమ్మెలు, మరి పెద్దలు అన్నట్లుగా బజారున పెట్టడంలో తప్పు ఏమీ కాదు· మరి వారి విద్యుక్తధర్మాన్ని మరచి సమ్మెలే కాదు, ఈ మధ్యలో రాస్తా రోకో చేసిన సందర్భాలు వున్నాయి· వాటిని ప్రభుత్వం ఏమయినా గట్టి చర్యలు తీసుకుని చట్టాలలో మార్పులు చేస్తారా?

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, వారు మంచి మాటే చెప్పారు· 'ఆపద్బంధువు' మన మాజీ స్పీకర్ నారాయణరావుగారి అధ్వర్యంలో మంచి సర్వీసు చేసింది· ప్రభుత్వం వైపు నుంచి వారి సేవలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను· ఆ సర్వీసులో వున్న డ్రైవర్లే సమ్మె చేస్తున్నారు అని చెప్పారు· ఇది కొంచెము ఆలోచించి ఈ పద్ధతులలో మార్పు తేవాలి· రెండవ మాట ఈ అత్యవసర సర్వీసులలో సమ్మెలు మంచిది కాదనే అవగాహన బాల

ఎక్కువగా వున్నది· అంతేగాకుండా పీరియాడికల్‌గా స్పెషల్ నోటీసు ఇచ్చినప్పుడు దానిని ఎగ్జామిన్ చేసి ఇది రీజనబుల్ డిమాండ్ కాదని చెప్పి కొన్ని, కొన్ని సందర్భాలలో గవర్నమెంట్ సమ్మెలను అత్యవసర సర్వీసులలో ప్రొహిబిట్ చేస్తూ, ప్రొహిబిటో ఆర్డర్స్ కూడా ఇస్తూ వాటిని నివారిస్తున్నాం· అయినా జరుగుతున్నాయి· సమ్మెలో పాల్గొన్న వారి నాయకులతో మాట్లాడి సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం· గవర్నమెంట్ వైపు నుంచి మరొకసారి స్పష్టంగా చెబుతున్నాను· వాళ్ల జస్ట్‌యిన్ ప్రాబ్లమ్స్ ఏమయినా వుంటే తప్పనిసరిగా ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుంది· కానీ వాళ్లు కూడా అయిన దానికి, కానిదానికి సమ్మెలకు ఉపక్రమించవద్దనే మాటతో గౌరవ సభ్యుల అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను·

మార్కెటింగ్ కమిటీల నిధులను ప్రభుత్వ కోశాగారములలో జమచేయుట

242–

*7215– సర్వశ్రీ ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్), సిహెచ్· విద్యాసాగరరావు, ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్), టి· రాజేశ్వరరావు, బి· బాల్‌రెడ్డి:– మార్కెటింగ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపరా:

(అ) రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు తమ వసూళ్లలో 50 శాతాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా పెట్టుబడిపెట్టు ప్రస్తుత పద్ధతికి మారుగా తమ రాబడి వసూళ్లనన్నింటినీ ప్రభుత్వకోశాగారములలో జమచేయవలసిందిగా ఆ కమిటీలను ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది ఆ కమిటీల ఆర్థిక వనరులను దెబ్బతీయదా;

(ఇ) ఆ కమిటీల వనరులను పెంచుటకు ఇతర చర్యలు వేటినైనా ప్రభుత్వం యోచించుచున్నదా?

మార్కెంటింగ్ శాఖమంత్రి (శ్రీ కె· రామిరెడ్డి):– (అ) అవునండీ· మార్కెట్ల చట్టం 14వ విభాగం ప్రకారం, మార్కెటు కమిటీల నిధులను "అత్యంత సమీపంలోని ప్రభుత్వ ట్రెజరీలోగాని, ప్రభుత్వ అనుమతితో బ్యాంకులలోగాని సింగిల్ బ్యాంక్ అకౌంటు" లో ఉంచవలసి ఉంటుంది· తదనుసారంగా, అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల నిధులను ప్రభుత్వ ట్రెజరీలో ఉంచడమవుతున్నది· అయితే, 1·4·1992 నుండి 23·6·1992 వరకు గల కొద్దికాలం పాటు ప్రభుత్వ అనుమతితో నిధులను బ్యాంకులలో ఉంచడమయింది·

(ఆ) లేదండీ·

(ఇ) లేదండీ·

బ్యాంకులలోనే మార్కెట్ కమిటీల నిధులను పెట్టినట్లయితే ఆర్థిక వనరులను పెంచుకునే అవకాశం ఉంటుంది. దీని విషయంలో ఈ మధ్యనే ప్రభుత్వం ఆలోచించి ఒక మీటింగ్ పెట్టడం జరిగింది ఫైనాన్స్ సెక్రటరీతో, అగ్రికల్చర్ సెక్రటరీతో అన్ని విధాలా ఎగ్జామిన్ చేసి తదుపరి నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథరెడ్డి:– గవర్నమెంట్ పాలసీ పరంగా విధంగా మరొక సారి ఇంకో విధంగా ఉంది ఇ ఎస్.టి యు. ఫండ్స్‌ను ఎం ట్ గ్రోత్ పెట్టమం. వచ్చే ఇంటెరెస్ట్‌తో ఎస్సెట్స్ పెంచుకోవచ్చునని అనుకున్నారు. ఎ ఎక్కువ డెవలప్ చేయవచ్చని అనుకొని పేట్టారు. గ్రామ పంచాయతీలకు వచ్చేసరికి ఎ ఎలాగో పోయింది తేని ట్రెజరీలో పెట్టమంటారు. ఈ విషయంలో కూడా గ్ ప్లిమెంట్ చేసే ఎక్కువ రూమ్ వేసుకోవడమో, ఫర్నిచర్ వంటివి కొనుక్కోవడ ఇవ్వడమో. ఇక్కడ ట్రెజరీలో పెట్టారు. రెండు నెలలు మాత్రమే కమర్షియల్ బ్యాంకులలో ఎస్, టిలో ఎడ్జస్ట్ చేస్తే కానీ ట్రెజరీలో పెట్టడం వల్ల వచ్చే ఇంటెరెస్ట్‌తో ఉపలబ్ధి చేసుకునే అవకాశం పోయింది. కనుక ప్రభుత్వం ఏదో ఒక పద్ధతి పెట్టాలి. ట్రెజరీ కానీ కమర్షియల్ బ్యాంకులలో కానీ ఎక్కడో ఒక చోట అనే నిర్ణయం తీసుకోవాలి. గ్రామ పంచాయతీలలో ఉన్న కమర్షియల్ బ్యాంకులలో పెడితే దుర్వినియోగం అవుతోందని అంటున్నారు. దుర్వినియోగం ఎక్కడున్నా అవుతుంది. ట్రెజరీలో పెడితే తీసుకోవడానికి కాదు. పది రూపాయలు గ్రామ సర్పంచ్ తీరుగుతున్నాడు. దానికి కౌంటర్ సిగ్నేచర్ కావాలి. ఇద్దరూ కలవరు. తీసుకోనీయడానికి కాదు. ట్రెజరీ ముడుపులుంటాయి. అంతా కలిపి ఎంతో ఖర్చవుతుంది. పోగో ఒక పద్ధతి పెట్టండి.

శ్రీ కె. రామిరెడ్డి:– దుర్వినియోగం సమస్య కాదు. ఇంతకుముందునుంచీ ట్రెజరీలోనే ఉంచడం జరుగుతోంది. గౌరవ సభ్యుడు చెప్పినట్లు, అదే అభిప్రాయంతోనే బ్యాంకులలో ఉంచాలని ప్రయత్నించడం జరిగింది. ప్రభుత్వానికి సంబంధించిన ఇబ్బందుల వల్ల తిరిగి ట్రెజరీలో ఉంచాలని ఆర్డర్స్ ఇచ్చాము. అయినా ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని ఒక మీటింగ్ పెట్టాము. ఫైనాన్స్ సెక్రటరీతో, అగ్రికల్చర్ సెక్రటరీతో అన్ని విషయాలు ఆలోచించి, బ్యాంకులలో ఉంచే ప్రయత్నం చేస్తామని చెప్పాను. రైతులకు ఇబ్బంది కలిగించే విషయాలు లేవు. ఎప్పుడు పడితే అప్పుడు ట్రెజరీ నుంచి తీసుకోవచ్చు. ఎటువంటి ఇబ్బంది లేదు. వారికి సౌకర్యాలు కల్పించడానికి అన్ని విధాలా కార్యక్రమం చేపట్టడం జరిగింది. గౌరవ సభ్యుని అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. తప్పకుండా ప్రయత్నం చేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రైతులతోనే మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ లాభపడుతుంది. రైతులు లేకపోతే మార్కెట్ లేదు. ఈ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా రైతులు ఇచ్చిన డబ్బు ఇంత వరకూ ఎంత? ఆ డబ్బు ఎక్కడ పెట్టారు. ఆ డబ్బును ఎట్లా సద్వినియోగం చెయ్యాలనేదానికి ఒక సూచన చేస్తున్నాను. రైతే దేశానికి వెన్నెముక, రైతే రాజ్యం అంటున్నాము. ఆ రైతు బక్కచిక్కిపోతే, అప్పుల పాలయితే పంటలు పండవు. కూరగాయలు

ఉండవు. పాలు ఉండవు, ఏమీ ఉండవు. అటువంటి రైతులు అభివృద్ధిలోకి రావాలంటే ప్రత్యేకంగా వారికి ఒక బ్యాంకు ఉండాలి. వచ్చే కోట్ల రూపాయలు దానిలో పెట్టి, రైతులకు రుణాలు ఇచ్చే విధానం ఉండాలి. రూ. 5 వేల నుంచి రూ. 10 వేలు, రూ. 50 వేల వరకూ ఇచ్చేట్లు ఉండాలి. ఆర్థికనిపుణుల మతను బట్టి ఈ విధంగా రుణాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెడతారా? రైతుల బాగోగుల గురించి చెబుతున్నాను.

శ్రీ కె. రామిరెడ్డి:– ఈ విషయాలు చాలా రోజులనుంచీ ఆలోచిస్తున్నాము. ఈ మధ్యనే మార్కెటింగ్ బ్యాంక్ అని ఒకటి స్థాపించాలని అనుకున్నాము. ఈ డబ్బు నీలువలు దాదాపు రూ. 188 కోట్లు మార్కెటింగ్‌కి సంబంధించి బ్రిజరీలో ఉన్న మాట వాస్తవం. ఇది రైతులకు సంబంధించిన డబ్బు. డబ్బును రైతులకు వినియోగించాలి, వారి సౌకర్యాలకు ఇవ్వాలి అనే ఉద్దేశంతో 'లేగ్గోస్' తేసుకోవడం జరిగింది. ఆటంకం లేకుండా పని జరుగుతోంది. రూ. 12 కోట్లు విత్‌డ్రా చేశాము. ప్లాన్‌లో కూడా ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. అయితే అటువంటి సౌకర్యాలు కలిగించే విషయంలో వెనక్కిపోవడం లేదు. కానీ కొన్ని పద్ధతులు అవలంభించవలసిన అవసరం ఉంది. వారన్నట్లుగా మార్కెటింగ్ బ్యాంక్‌ని కూడా ఒకటి పెట్టి, దాని ద్వారా రైతులు మిడిల్‌మెన్ చేతుల్లోకి పోకుండా, వారి బిజినెస్ ట్రాన్సాక్షన్ జరపాలనే ఉద్దేశంతో మేము ఆలోచిస్తున్నాము. ఒక మీటింగ్ పెట్టాము. కొందరు బ్యాంకర్స్‌తో కలిసి. సెంట్రల్ గవర్నమెంట్‌కు అన్ని విషయాలు చెప్పాము. వారు కూడా అభినందించారు. త్వరలోనే ఒక బ్యాంకు పెట్టే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, మార్కెట్ కమిటీలలో రైతులమండి మార్కెట్ సెస్ వసూలు చేస్తున్నారు. ఈ డబ్బంతా కూడా నేషనలైజ్డ్ బ్యాంకులలో పెట్టాలనే నా అభిప్రాయం. బ్రిజరీలో పెడితే గవర్నమెంట్ దేనికయినా వాడవచ్చును. ఇది రైతుల సంక్షేమం, శ్రేయస్సు కోసం కనుక నేషనలైజ్డ్ బ్యాంకులలో ఫిక్స్‌డ్ డిపాజిట్ పెట్టాలి. వచ్చే ఇంట్రస్ట్‌తో రైతులసంక్షేమం చెయ్యవచ్చును. రెండో విషయం. మార్కెట్ కమిటీలలో సెస్ వసూలు చేస్తున్నారు. మా జిల్లాకు సంబంధించి ఎన్నో మార్కెట్ యార్డులను రూ. 1 కోటి పెట్టి ఏర్పాటు చేసారు. కానీ ఏ ఉద్దేశంతోనయితే వాటిని ఏర్పాటుచేశారో ఆ ప్రకారం కూడా కాదు కనీసం ఒక్క రూపాయి కూడా వ్యవసాయ ప్రకారం వారికి ఖర్చు చెయ్యడం లేదు. రూ. 50 లక్షలు ఖర్చు చేసి ప్లాట్‌ఫార్మ్స్ కడుతున్నారు. ఆ [illegible] ఉన్నాయి. టీవీ సి.వి. గోడవున్స్‌గానో, సివిల్ సప్లయిస్ గోడవున్స్‌గానో [illegible] రైతులకు ఉపయోగించడం లేదు. రైతుల పంటలు అమ్ముడుపోవాలంటే, [illegible] వేళ గిట్టుబాటు ధర రావడం లేదు. ఈ డబ్బు ఖర్చు చేసి ఇంటరస్ట్ [illegible] ఇవ్వాలి. శ్రీకాకుళం జిల్లాలో ఒక్క పైసాకూడా ఉపయోగించడం [illegible]

చేసింది· దానికి కొన్ని పద్ధతులున్నాయి· మళ్ళీ ఒక మీటింగ్ పెట్టాము అందులో నిర్ణయించి క్యాబినెట్‌కు పోవాలి· తరువాత నిర్ణయం తీసుకుంటాము· తప్పకుండా ప్రయత్నిస్తాము· వసతులు, అన్ని విషయాలలో అన్ని విధాలా వారికి సౌకర్యాలు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాము· ఎర్రన్నాయుడుగారికి మనవి· కోస్టల్ ఏరియాలో రైతులు మార్కెట్ యార్డులకు రావడం లేదు· సహకరించి, రైతులు మార్కెట్ యార్డులకు వచ్చే ప్రయత్నం చేస్తే, రోడ్స్, మిగతా అన్నీ కూడా తప్పకుండా చేసే ప్రయత్నం చేస్తాము·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు చేసిన తప్పు చల్లగా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు· The question is whether it is a fact that orders were issued by the State Government directing the Agricultural Marketing Committees in the State to remit all their revenue receipts into the Government Treasuries as against the present practice of investigating 50% of the receipts as fixed deposits? దీనికి జవాబు చెప్పడం లేదు· సెక్షన్ 14 ప్రకారం— As per Sec. 14 of the Markets Act, the funds of the Market Committees are to be kept in a single bank account with the nearest Government Treasury or with the permission of the Government, in banks he said.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– స్పెసిఫిక్‌గా చెప్పలేదు కానీ బ్రాడ్‌గా చెప్పారు·

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:– స్పెసిఫిక్‌గా అన్సర్ రావాలి· రూల్స్ డీవియేట్ చేశారు· దివాలా తీశారు కనుక బక్క చిక్కిన రైతు కాస్త పచ్చగా ఉంటే వాడి మీద పడి ఆ డబ్బును మిగతా దుర్వినియోగానికి ఉపయోగించేట్లుగా బెంజిరీలో పెట్టుకుని మాయం చేశారు· సమాధానంలో 'అవును' అన్నారు· సెక్షన్ 14 ప్రకారంగా ఇది పెట్టమన్నారు· కనుక 50 శాతం తీసేసి మొత్తం డబ్బు బెంజిరీలో వేసుకుని ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తున్నారు· ఇది ఇల్లీగల్· సెక్షన్ 14కి వ్యతిరేకం·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సెక్షన్‌కి వ్యతిరేకం కాదు· రైతులకు ఉపయోగపడదు అనే మాట ఉంది· మీరే బెంజిరీలో పెట్టమ్మ అన్నారు·

Sri Ch. Vidyasagar Rao:– Provided 50% should be deposited as fixed deposits. In the answer it is clear. స్వావలంబనే ఉండాలి· ఈ సొసైటీలు స్వావలంబనగా ఉండాలి· ఈ పద్ధతిలో తీసుకున్నాము· ఇదీ ఇప్పుడు కాదు· తెలుగుదేశం పార్టీ ఉండగా, చివరలో ఆలోచన వచ్చి, డబ్బు తీసుకోవడం జరిగింది· దాదాపు రూ· 50 కోట్ల నుంచి రూ· 90 కోట్ల వరకూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన డబ్బును సెక్యూరిటీగా

[illegible] ట్రెజరీలు ఎక్కడ[illegible]. మ[illegible] యిగారులకు ఇబ్బందులు[illegible]వంటి కార్య
[illegible] ప్రయోగాను అమలుచేసి పరిస్థితిలో ఈ గోదా ఈ రాష్ట్రం ఉంది. రాష్ట్ర
[illegible] ప్రతిపాదన అధ్యయనం చేసి [illegible] డబ్బును మీరు ఉపయోగించుకొన్నారు.
[illegible] గోదావరి[illegible]ను సేకరించు [illegible]బ్బు అధ్యక్షా, ఈ డబ్బు ఎప్పటినుండి
[illegible] [illegible], [illegible] [illegible] ఎన్ని కోట్ల రూపాయలు ఆ విధంగా
[illegible] [illegible] [illegible] [illegible]నదీ? ఈ విధంగా డబ్బు జమచేయడం వల్ల,
మార్కెట్ [illegible] [illegible] పనులు ఏర్పాటుచేసుకోలేనటువంటి దుస్థితి ఉన్నదా?
లేదా?

శ్రీ [illegible]:- అధ్యక్షా, ప్రస్తుత విధానం గురించే నేను చెపుతున్నాను. నేను ఒక తెదీ కూడ చెప్పాను. అంతకు పూర్వం కూడా ఒక ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెప్పడం జరిగింది. బ్యాంక్‌లో ఉంచాలని ఆలోచన మాత్రం రాలేదు. అయితే నేను ఈ మధ్యనే మీకు తేదీలు కూడ ఇచ్చాను. 1.4.1992 నుండి 23.6.92 వరకే బ్యాంక్‌లో ఉంచడం జరిగింది. అంతకుపూర్వం ట్రెజరీలోనే డబ్బును ఉంచడం జరిగింది ఈ రెండు నెలలు తప్ప, ఇంక ఎప్పుడూ అలా జరుగలేదు. రెండు నెలల డిపాజిట్‌కు 25 లక్షల రూపాయలు వాటి మీద వచ్చిన మాట వాస్తవం. తరువాత కొన్ని కారణాల వల్ల వీత్‌డ్రా చేయడం జరిగింది. అటువంటి లొసుగులను తొలగించాలని, కార్యదర్శులను పిలిచి, సమావేశం ఏర్పాటుచేసి, మళ్ళీ బ్యాంక్‌లో ఉంచడానికి ప్రయత్నం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రస్తుత విధానం మాత్రం మొదటి నుండి లేదు. ఈ రెండు నెలల వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతితో వీత్‌డ్రా చేసి, బ్యాంక్‌లో ఉంచడం జరిగింది. ఎందుకంటే కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మోండా మార్కెట్, సబ్‌మండీలను తరలించడానికి కావలసిన భూమిని సేకరించే విషయంలో కాని, లేదా కొన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసే విషయంలో కానివ్వండి డబ్బు కోసం పదే పదే ప్రభుత్వం దగ్గరకు పోయి బదులు, బ్యాంక్‌లో ఉంచుకొంటే వెంటనే పెన్న చెప్పిన కార్యక్రమాలను పూర్తిచేయడానికి వీలుపడుతుందనే ఉద్దేశంతో ఈ యొక్క డబ్బును వీత్‌డ్రా చేయడం జరిగింది. ఆర్థికశాఖ, మరియు మా శాఖ కార్యదర్శులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి, ఒక నిర్ణయం చేసిన తరువాత తిరిగి ఆ డబ్బును బ్యాంక్‌లో తప్పక ఉంచడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

BRIDGE ON GODAVARI LINKING GODAVARIKHANI AND MANCHIRYALA

243-

***7493.-Q- Sri B. Janardhan:- Will the Minister for Roads and Buildings be pleased to state:**

(a) the funds allotted during 1992-93 for the bridge being constructed on Godavari River linking the towns of Godavarikhani in Kareemnagar District and Manchiryala in [illegible] District; and

(b) the time by which the construction of bridge will be completed?

Minister for Roads & Buildings (Sri J.C. Diwakara Reddy):- (a) Amount allotted during 1992-93 is Rs. 28.00 lakhs.

(b) The construction of the bridge is expected to be completed by 30.6.1993.

శ్రీ ఎం· ఓంకార్:- సార్, ఈ వంతెన కాస్ట్ ఆఫ్ ఎస్టిమేట్ ఎంత? అది ఎప్పుడు ప్రారంభమైంది?

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ వంతెన 1977వ సంవత్సరంలో మొదలు పెట్టారు· అనాడు 210 లక్షల రూపాయలు అయితే, మరి ఈవేళ రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం 487 లక్షల రూపాయలు·

శ్రీ ఎం· ఓంకార్:- సార్, ఈ సంవత్సరం కేటాయించిందేమో కొన్ని లక్షలు అని మాత్రమే చెప్పారు· మరి దాని ఎస్టిమేట్ కాస్ట్ రూ· 4 కోట్ల పైన అయింది· 1993 సంవత్సరానికి పూర్తిచేస్తామని వారు చెప్పారు· సబ్జెక్ట్ టు కరెక్షన్స్· అయితే ఇంత డబ్బు ఒక సంవత్సరంలో ఎలా ఖర్చు పెడుతారు? ఎలా పూర్తిచేస్తారు? ఉన్నది ఉన్నట్టు చెప్పమనండి·

శ్రీ జె·సి· దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, వారు సరిగా అర్థం చేసుకోలేదనుకొంటా· నేను చెప్పింది ఏమిటంటే, ఒరిజినల్‌గా ఎస్టిమేట్స్ వేసినపుడు 210 లక్షలు అయింది· ఈవేళ అది 487 లక్షలు అయ్యింది అని· ఇప్పటి వరకు మేము 4,53,42,754 రూపాయలు ఖర్చు పెట్టడటం జరిగింది, మిగతా మొత్తాన్ని కూడ ఖర్చుపెట్టి పూర్తి చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

శ్రీ టి· పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ వంతెన అదిలాబాద్ జిల్లాను కరీంనగర్ జిల్లాతో కలిపే వంతెన· దీనివల్ల హైదరాబాద్ నుండి అదిలాబాద్ పోవడానికి దాదాపు 100 నుండి 150 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది· తెలుగుగంగ ప్రాజెక్టు అయినా పూర్తి అవుతుందేమో కాని ఈ వంతెన పూర్తి అవుతుందన్న నమ్మకం మా ప్రాంత ప్రజలకు లేదు· సంవత్సరానికి ఒక పిల్లర్, సంవత్సరానికి ఒక స్లాబ్ చొప్పున వేసుకొంటూ, 25 సంవత్సరాల నుండి ఈ పని జరుగుతూ ఉన్నది· ఇంకా ఒక కోటి రూపాయలు పని ఉందని నా అభిప్రాయం· కాని మార్చి వరకు ఖర్చు పెట్టడానికి బడ్జెట్‌లో కేవలం 25 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది· కాని మంత్రిగారు ఈ వంతెన నిర్మాణాన్ని 1993వ సంవత్సరంలో పూర్తి చేస్తామంటున్నారు· కాని నా అనుమానం ఇంకా రెండు, మూడు సంవత్సరాలు అవుతుంది· అసి.దీనికి ఇంకా స్పిల్ ఓవర్ వర్క్ ఎంత? ఇప్పుడు ఉన్న కమిట్‌మెంట్ ఎంత? ఈ వంతెన నిర్మాణం త్వరగా పూర్తిచేయడానికి బడ్జెట్ కేటాయింపును అధికం చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, ఇందాకే మనవిచేసాను. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమం చాల ఆలస్యంగా జరుగుతున్న మాట వాస్తవమే. అందువల్ల 33 స్పానల్‌లో 25 స్పానల్‌లు పూర్తిచేయడం జరిగింది. అలాగే 99 బీమ్స్ ఉంటే 89 పూర్తి చేయడం జరిగింది కాబట్టి ఇది జూన్ నాటికి ఖచ్చితంగా పూర్తి అవుతుందని మంత్రిగారు తమరికి మనవిచేస్తున్నాను. రూ. 487 లక్షలకు గాను రూ. 453 లక్షల వరకు ఇప్పటి దాకా ఖర్చు పెట్టడం జరిగింది ఇంకా కేవలం రూ. 430 లక్షల బిల్లుల ఖర్చు పెట్టవలసి ఉంది. అది కూడ ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఖచ్చితంగా ఇది పూర్తి అవుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- ఆ అనివార్య కారణాలేమిటో మంత్రిగారినే చెప్ప మనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆర్థిక ఇబ్బందులేండి

శ్రీ జి - ముకుందరెడ్డి:- అధ్యక్షా, ఒరిజినల్ ఎస్టిమేటీ ప్రకారం స్పానల నిర్మాణం ప్రారంభించబడిందని మంత్రివర్యులు అన్నారు. అయితే ఒక స్పాన్ మంజూరు కావలసిన దానికొరకు ఈ మొత్తం ప్రాజెక్టు నిర్మాణమే ఆగిపోతున్నది. అది వాస్తవమేనా?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒక స్పాన్ వేయవలసి వచ్చినప్పుడు నిర్మాణం ఆగిపోవడమనే మాట వాస్తవమే ఒక్కొక్క స్పాన్ ఖరీదు రూ. 8 లక్షలు అవుతున్నది. వాటి కొరకు టెండర్లు పిలవడం జరిగింది. అది ఇప్పుడు ఫైనల్ స్టేజీలో ఉంది. ఇది ఖచ్చితంగా పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

FARM, YEMMIGANOOR

247-

*7016-Q.- Sarvasri Karra Subba Reddy (koilkuntla), K. Kalavenkata Rao (Vunukur) and M. Raghuma Reddy (Nalgonda):- Will the Chief Minister be pleased to state:

(a) whether any employee or employees of Agricultural Development Farm, Yemmiganoor, Kurnool District have agreed to sell the paddy seed raised in the said farm during 1991-92 (Khariff season) to A.P. Seed Development Corporation;

(b) whether it is also a fact that the employees of the said farm have made an illegal gain of about Rs. 60,000/- by selling about 200 bags of paddy seed raised in the said farm, [illegible] to the A.P. Seed Development Corporation; and

(c) whether the A.P. Seed Development Corporation has [illegible] about Rs. 12,500/- in the above said [illegible] paddy seed during

On behalf of the Chief Minister, Minister for Cooperation (Sri V. Rambhupal Chowdary):- (a) Yes, Sir.

(b) No, sir.

(c) No, Sir.

శ్రీ ఎం· ఓంకార్:– 'ఉప్పులేని కూర, పప్పు లేని పెళ్లి', ప్రతిపక్షాలు లేని చట్ట సభలు ఉన్నాయి·

COMMITTEE ON PAD BANK EMPLOYEES

250-

*5535.Q.- Sarvasri V. Jayapal (Parkal), Ch. Vidyasagar Rao and T. Rajeswar Rao:- Will the Minister for Cooperation be pleased to state:

(a) whether it is a fact that a Commission headed by a senior I.A.S. Officer was constituted by Government to examine the implications of service matters of erstwhile PAD Bank Employees that arose due to introduction of Single Window System; and

(b) whether the Commission has given its report; and if so recommendations made by the Commission and accepted by the Government?

Minister for Co-operation (Sri V. Rambhupal Chowdary):- (a) Yes, Sir.

(b) The Commission has given the report to Government and the recommendations made by the Commission have been accepted by the Government in toto.

శ్రీ వి· జయపాల్:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, కమీషన్ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించిందని చెప్పారు? మరి ఆ రిపోర్టులోని సిఫారసులను అమలుచేయడానికి మంత్రిగారు ఎంత కాలం తీసుకొంటారో దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· రాంభూపాల్ చౌదరీ:– స్పీకర్ సార్, ఏకగవాక్ష విధానం ప్రవేశపెడుతున్నప్పుడు, స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక బ్యాంకులను విలీనం చేయవలసివచ్చినప్పుడు, సంబంధిత ఉద్యోగుల సర్వీసు విషయాలను పరిశీలించుటకు, ఐ·ఏ·ఎస్· అధికారి అయిన పి· సుందరేశన్ అధ్యక్షతన ఏకసభ్య కమీషన్ వేయడం జరిగింది· వారు ఇచ్చినటువంటి 9· నివేదికను యధాతథంగా ఆమోదించడం జరిగింది· వారు యిచ్చిన రిపోర్టును గవర్నమెంటు ఉ· అంగీకరించిన తరువాత ఉద్యోగులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది· High Court in turn directed the Government to submit within three months.

ఒక డ్రాఫ్టు స్కీము తయారుచేసి సర్వేను మేటర్స్ అంతా కోర్టుకి సమర్పించడం జరిగిందని తెలియచేయడం జరిగింది· 3 నెలల్లో సమర్పించాలన్న ఆదేశాల ప్రకారం కమీషనర్/రిజిష్ట్రారు ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌కు ఆదేశాలు యిచ్చి రిపోర్టును కోర్టుకు సమర్పించడం జరిగింది· గవర్నమెంటు ప్లీడరు ప్రయత్నం చేసినప్పటికీ యింతవరకు కూడ కోర్టులో క్లియర్‌గా డైరెక్షన్ రాకపోవడంతో ఇష్యూ అక్కడే పెండింగులో ఉన్నది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి·– సంఘం ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందన్నారు ఆ నివేదికను సభ ముందు పెట్టవలసిందిగా చెప్పాము· ఆ విషయం చెప్పరేమిటి?

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– కమీషను యిచ్చిన రిపోర్టును గవర్నమెంటు ఇన్ టోటో అంగీకరించి, కమీషనరు/రిజిస్ట్రారుకు అమలుచేయవలసిందిగా ఆదేశాలు యిచ్చాము· ఈలోగా ఉద్యోగులు కోర్టుకు వెళ్లడం జరిగింది· ఆ రిపోర్టు కావాలంటే గౌరవ సభ్యులకు లైబ్రరీలో దొరుకుతుంది· వి విల్ కీప్ ఇన్ ది లైబ్రరీ·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– లైబ్రరీలో ఎందుకు సార్· ఇక్కడపెట్టవచ్చు కదా· తరువాత, ఉద్యోగులు కోర్టుకు వెళ్లారు అంటున్నారు· ఎందుకు వెళ్లారు? ప్రభుత్వ గురించా? కోర్టులో స్టాండింగ్ కౌన్సిల్ వెకేట్ చేయించి రిపోర్టు ప్రకారం కావలసిన చర్యలు కావలసిన సదుపాయాలు కల్పించవచ్చు కదా? ఎందుకు వెకేట్ చేయించలేదు?

శ్రీ వి రాంభూపాల్ చౌదరి:– మీకున్న అభిప్రాయాలే ప్రభుత్వానికే ఉండబట్టే దానిని అంగీకరించి కమీషను యిచ్చిన రిపోర్టు జస్టిఫైయబుల్‌గా వున్నదని, సర్వేను మేటర్సు అమలుచేయాలనే ఉద్దేశంతో గవర్నమెంటు అంగీకరించింది Meanwhile the Covernment instructed the Commission to implement it. తరువాత షార్ట్ టెర్మ్ ఉద్యోగులు తమతో లాంగ్ టెర్మ్ ఉద్యోగులు సమంకాదని కోర్టుకి వెళ్లడం జరిగింది అది ఉద్యోగుల మధ్య వున్న తగవు· అంతకన్న ఏమీ లేదు· వీలయినంత త్వరలో గవర్నమెంటు ప్లీడరు ద్వారా వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము·

శ్రీ ఎ· నరేంద్ర:– మంత్రిగారు జవాబులో సుందరేశన్ కమీషను వేశామని చెప్పారు· ఉద్యోగులు హైకోర్టుకు వెళ్లారన్నారు· ఆ తరువాత గవర్నమెంటు మరో కమిటీని దేన్నయినా వేసిందా? దానికి ఎవరు హెడ్? ఆ కమిటీ దేనికోసం అప్పాయింట్ చేయబడింది? ఇంకో కమిటీ వేశారు· ఆ కమిటీ రిపోర్టు యింతవరకు సభ ముందు పెట్టలేదు· ఆ కమిటీ ఏమిటి? ఆ కమిటీ హెడ్ ఎవరు· సభకు చెప్పాలి·

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– ఎంప్లాయీస్ సర్వేను మేటర్సు వరకు సుందరేశన్ కమిటీ వేశాం· సింగిల్ విండోని పరిపుష్టి చేయడానికి యింకో కమిటీ వేయడం జరిగింది· వారి రిపోర్టు కూడ ప్రభుత్వానికి యివ్వడం జరిగింది· అది ప్రభుత్వ పరిశీలనలో వుంది·

శ్రీ ఏ· నరేంద్ర:– ఆ కమిటీ రిపోర్టు సభలో పెట్టాలి కదా?

Sri V. Rambhupal Chowdary:- There is nothing secret. We will pass on to the Member.

సంప్రదింపు నిపుణులుగా పనిచేస్తున్న డాక్టర్లు

244–

*7246– సర్వశ్రీ సి· నర్సిరెడ్డి, జి· ముకుందరెడ్డి, జె· రత్నాకరరావు, జి· నాగిరెడ్డి:– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలకు వ్యతిరేకంగా చాలా మంది ప్రభుత్వ డాక్టర్లు ఒకటికంటే ఎక్కువ ప్రదేశాలలో సంప్రదింపు నిపుణులుగా వ్యవహరిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) డాక్టర్లు ఎక్కడెక్కడ సంప్రదింపు నిపుణులుగా వ్యవహరిస్తున్నారో వై అధికారులకు తెలియపరిచారా?

వైద్య, ఆరోగ్య శాఖమంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) అటువంటి సంఘటనలేవీ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరగలేదు·

(ఆ) డాక్టర్లు ఎవ్వరూ అటువంటి సమాచారాన్ని అందచేయలేదు·

శ్రీ జి· ముకుందరెడ్డి:– ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న చాలామంది స్పెషలిస్టు డాక్టర్లు వారి నిర్దేశిత కాలంలో అనేక ప్రైవేటు ప్రదేశాలలో కూడ వైద్య సేవలు అందచేస్తున్న విషయం మనకు తెలుసు, ప్రజలకు తెలుసు· దీనివల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల చికిత్సకు కేటాయించాల్సిన సమయాన్ని కేటాయించడం లేదు· వారు బయట ప్రైవేటు ప్రాక్టీసు పెంచుకోవడంతో చాలా రోగులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఈనాడు ప్రజలు భావిస్తున్నారు· దీనిని నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా? అదే విధంగా ప్రభుత్వానికి ఈనాడు కన్సెల్టెంట్లుగా పనిచేస్తున్న డాక్టర్లు వ్రాతపూర్వకంగా తెలియచేస్తున్నారా?

శ్రీ కె· రోశయ్య:– టెక్నికల్‌గా డాక్టర్లమైన ఏదైనా కంప్లైంటు వచ్చాయా అంటే లేదన్నాము· గౌరవనీయులు ముకుందరెడ్డిగారు, యింకా అనేక మందికి చెప్పేది, డాక్టర్లుగా ఒకచోట మాత్రమే వారు కన్సెల్టెన్సీ పెట్టుకోవమ్మ· వారు ఆ విరునామా ప్రభుత్వానికి తెలియపరచాలని చెప్పినప్పటికీ దానికి ఖచ్చితంగా కట్టుబడి వుండకుండా ఒకటి కంటే ఎక్కువగా రెండు మూడు ఆసుపత్రులకు, నర్సింగ్‌హోంలకు కొంతమంది డాక్టర్లు వెడుతున్నారన్న మాటకు కాదనే, అంతా సవ్యంగా వుందనే నేను చెప్పలేను· వ్రాతపూర్వకంగా ఫిర్యాదులేవీ లేవని మాత్రం అన్నాను· ఇప్పుడు ఉన్నటువంటి నాన్ ప్రాక్టీస్ అలవెన్సు, ఈ పని జరుగుతున్న పద్ధతి – వీటిపై సమగ్రంగా ఆలోచన చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం

ఇదివరలో ఒక కమిటీని నియమించడం జరిగింది· 19·7·1988లో Expert Committee was constituted with the following to go into the question of ban on private practice. Sri L. Suryanarayana, Vice-Chancellor of University of Health Sciences, Dr. C.V. Krishna Rao, Director of Medical Education, Dr. C.S. Bhaskaran, Director, institute of Preventive Medicine, Dr. Dhanraj, Superintendent of Osmania Hospital, Dr. Lokabai, retired professor of gynaecology. వీరిని మెంబర్స్‌గా పెట్టి 1988లో ఒక కమిటీ వేయడం జరిగింది· వారు ఈ సమస్యపైన ఆలోచించి కొన్ని రికమెండేషన్స్ యివ్వడం జరిగింది· అయితే ఈ రిపోర్టు జనవరి 1989లో ప్రభుత్వానికి వచ్చింది· ఈ రిపోర్టులోని రికమెండేషన్స్ అమలుపరచాలంటే ప్రభుత్వానికి సంవత్సరానికి అదనంగా 5 కోట్ల రూపాయలు వ్యయం అవుతుంది· అయినప్పటికీ ఈ రిపోర్టును దృష్టిలో ఉంచుకుని సభ్యులు చేస్తున్న ఆలోచనలు, వారి మాటలు, యితరత్రా ప్రజల మాటలను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఈ నాన్‌ప్రాక్టీసింగ్ అలవెన్సు యిస్తూ యిలాగే కొనసాగించడమా లేక మార్పు చేయాలా అని ఆలోచిస్తోంది· ప్రక్క రాష్ట్రాల్లైన కేరళ, కర్ణాటక, తమిళనాడుల్లో ఉన్న పద్ధతి ఏమిటని ఒక సమగ్రమైన విచారణ చేస్తున్నాము· త్వరలోనే దీనిపైన ప్రజానీకానికి ఒక యితోధిక ప్రయోజనం కలిగే విధంగా ఏమి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· రత్నాకరరావు:– మంత్రిగారు తమ సమాధానంలో 1988లో కమిటీని వేస్తే 1989లో రిపోర్టు యిచ్చారని అంటున్నారు· తరువాత అప్పటినుంచి యిప్పటివరకూ అంటే ఎటువంటి చర్య తీసుకున్నదీ ఏమీ చెప్పలేదు· అంతేకాకుండా డాక్టర్లు యిక్కడి నర్సింగ్ హోములకే కాకుండా టీచ్లాలకు కూడ వెడుతున్నారు·

– శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఇది చాలా సున్నితమయిన సమస్య· గతంలో ఒకప్పుడు 9·30 టోటల్‌గా బ్యాన్ ఆఫ్ ప్రైవేట్ ప్రాక్టీస్ అని పెట్టారు· కానీ దాని అమలు విషయంలో ఉ· వచ్చిన చిక్కులు ప్రభుత్వం పునరాలోచన చేసి అప్పటికి ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోవడం జరిగింది· ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఉన్నాకూడా ఇతర రాష్ట్రాలలో ఎలా జరుగుతుంది ఏమిటి అని ఎందుకంటే, బెటర్ విధానం ఏమన్నా ఉందా అని ఆలోచిస్తున్నాము· కొందరపడి ఒక నిర్ణయం చేసి మరల దానిపై పునరాలోచనచేసే భావనరాకుండా జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము· వారు చెప్పింది నిజం· అక్కడక్కడ కంప్లయింట్స్ కర్ణాకరినిగా నేను వింటున్నాను ఎక్కడయినా రిటెన్‌గా, స్పెసిఫిక్‌గా వస్తే గవర్నమెంట్ నిబంధనలకు అనుగుణంగా విచారణ చేస్తుంది· జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ సివిల్ సర్వన్స్, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్‌తో నేను మాట్లాడినప్పుడు దీనిని ప్రస్తావించడం జరిగింది· ఈ పద్ధతి కాకుండా మెరుగైన పద్ధతి ఏదయినా పెట్టుకుందామా లేక ఈ బ్యాన్ ఇలాగే ఉంచుదామా అని ఎం·పి·పి·ఏ· ఇస్తున్నాము· ఇంత ఎం·పి·పి·ఏ· పే చేస్తున్నా కూడా సక్సెస్‌ఫుల్ కాలేదు· వారిదగ్గరనుండి అనుకొన్న రీతిలో సర్వీసెస్ అందడంలేదు అంటున్నారు· ఇది కూడా మనసులో పెట్టుకొని ఆలోచన చేసి మీ సలహా యివ్వండి· ఇతర రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని అధ్యయనం చేస్తున్న కమిటీ

రివోర్టు· వీటన్నింటిని సాధ్యమయినంత త్వరలో సమగ్రమయిన ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాను అని మనవిచేస్తున్నాను·

నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యంవల్ల ఒక శిశువు మరణం

246–

*7238– సర్వశ్రీ జి· ముకుందరెడ్డి, బి· పురుషోత్తమరావు, జె· రత్నాకరరావు:– వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మాలతి నిర్లక్ష్యం మూలంగా 1992 జూలై మాసంలో ఒక శిశువు మరణించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ డాక్టరుపై తీసుకున్న చర్య ఏమి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– (అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ జి· ముకుందరెడ్డి:– అధ్యక్షా, ఈ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సంఘటన జరిగినట్లు పత్రికలలో వచ్చిన ఆరపణ వాస్తవమేనా? వస్తే ప్రభుత్వ దృష్టికి రాలేదా? వస్తే ఈ సంఘటనపై ప్రభుత్వం ఏవిధంగా స్పందించింది? ఏ విధమయిన చర్యలు తీసుకున్నారు? లేకపోతే ఏవిధమయిన చర్యలు తీసుకోబోతున్నారు? తెలుసుకోగోరుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, ఈ సంఘటన జరిగినట్లు పత్రికలలో రావడమే కాకుండా శ్రీ పి· యాదగిరి అనే ఒకాయన ఈ శిశువు మరణంపట్ల ఆయన డాక్టరు పైన ఆరోపణ చేస్తూ కంప్లయింట్ చేశారు· ఆ కంప్లయింట్‌ను నిష్పాక్షికంగా విచారణ చేయవలసిందిగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్, నల్గొండ వారిని అడిగాము· అయన సంపూర్ణంగా విచారణ చేసి సవివరమయిన నివేదిక యిచ్చారు· ఆ నివేదిక ప్రకారం పరిశీలన చేస్తే ఆ డాక్టరు తప్పు లేదు· డాక్టరు ఇన్‌స్ట్రుమెంట్ వెళ్లడం జరిగిందనే మాట ఉంది· ఒకటి ఏమిటంటే మరి ఆ హాస్పిటల్లో శస్త్రచికిత్స చేయబోయే ముందు కావలసిన బ్లడ్ గ్రూప్ కూడా ఆ గ్రూప్ ఆమె గ్రూప్ అవునా కాదా అని· అది కాకుండా ఆవిడ బయట ల్యాబ్‌లో ఎక్కడో పరీక్ష చేయించుకొని తీసుకొని వస్తే మరల ఆవిడ బ్లడ్‌గ్రూప్ ల్యాబ్‌లో టెస్ట్ చేసి ఎగ్జాక్ట్ గ్రూప్ నిర్ధారణ చేసుకునేదానికి కొంత వ్యవధి పట్టింది తప్ప డాక్టర్ నిర్లక్ష్యం గానీ, పొరబాటుగానీ ఏమీ జరగలేదని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ యిచ్చిన నివేదికలో ఉంది· ఆ నివేదిక మేరకు ప్రభుత్వం అంతటితో ఆ విషయాన్ని డ్రాప్ చేసింది·

249–

*7457(జెడ్)– శ్రీ డి· శివరామరాజు (అశ్వారావుపేట):– ఉద్యానవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ)· ఉద్యానవన శాఖలో 200 మాలీల పదవులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా:

(ఆ) మాలీలు మరియు మాలన్స్ కొరతవల్ల జంటనగరాలలోని వివిధ ఉద్యానవనములలో పని స్తంభించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆ పదవులను భర్తీచేయుటకు తీసుకుంటున్న చర్యలేవి;

(ఈ) ఏళ్ళతరబడి చాలామంది వ్యక్తులు రోజు వారీ కూలి పద్ధతిపై మాలీలుగా పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఉ) అయిత, వారి సర్వీసులను క్రమబద్ధీకరన చేసేందుకు తీసుకుంటున్న చర్యలేవి?

ఉద్యానవనాల శాఖామంత్రి (శ్రీ ఎం· బాలరాజు):– (అ) 215 మాలీల/మలాన్స్ పదవులు ఖాళీగా ఉన్నాయి· ప్రస్తుతం ఉపాధికల్పన కేంద్రం ద్వారా దినసరి వేతనాలపై క్యాజువల్ కార్మికులను నియమించడం ద్వారా 104 మాలీల/మాలాన్స్ పదవులను భర్తీ చేయడం జరిగింది·

(ఆ) లేదండీ·

(ఇ) ఉపాధికల్పన కేంద్రం నుండి అభ్యర్థులను తీసుకొని 45 మాలీల/మాలాన్స్ ఖాళీ పదవులలో నియమించడానికి/భర్తీచేయడానికి తనను అనుమతించాలని కోరుతూ ఉద్యానవనాల శాఖ డైరక్టరు 1992, ఆగస్టులో ప్రతిపాదనలను సమర్పించారు· ఈ విషయాన్ని పరిశీలించవలసివుంది·

(ఈ) 104 మంది క్యాజువల్ కార్మికులు గత రెండు సంవత్సరాలుగా దినసరి వేతన ప్రాతిపదికపై పనిచేస్తున్నారు· వారిని ఉపాధికల్పన కేంద్రం నుండి తీసుకోవడమైంది·

(ఉ) ఈ విషయాన్ని పరిశీలించవలసివుంది·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఈ మాలీ, మలాన్స్ అనేవాళ్ళు లాస్ట్‌గ్రేడ్ ఉద్యోగస్తులు· వీళ్ళు· ఒక్కొక్కరు 10 సంవత్సరాలకు తక్కువ కాకుండా ఇందులో పని చేస్తున్నారు· దినసరి వేతనం గానీ, ఎస్·ఎం·ఆర్· గానీ ఏదో కొన్ని తిర్పు కంట్రాక్ట్

బిల్ యిస్తున్నారు· రకరకాల పేర్లతో కొనసాగిస్తున్నారు· ఇది స్కిల్డ్ జాబ్ కాదు· ఎంప్లాయిమెంట్‌నుండి కాల్స్ తెప్పించి ఆ ప్రకారం భర్తీచేయడం అనేది చాలా హానికరంగా తయారవుతుంది కనుక దీని విషయంలో ఏదన్నా సూత్రం పెట్టి 5 సంవత్సరాలప్పెనుండీ పనిచేస్తున్న వారిని వీరిదగ్గర ఖాళీలు ఉన్నప్పుడు అబ్జార్బ్ చేసుకోడానికి, ఎంప్లాయ్‌మెంట్‌కు రాయకుండా వీళ్లను తీసుకోవడం అనే విషయం ఇదివరకు కొన్ని డిపార్ట్‌మెంట్స్ తీసుకున్నాయి· వీరు కూడా ఆ డిపార్ట్‌మెంట్స్‌ను అనుసరిస్తారా?

శ్రీ ఎం· బాలరాజు:– అధ్యక్షా, ఇప్పుడు మా దగ్గర పనిచేస్తున్న మాలి, మలాన్ని ప్రస్తుతం 2 సంవత్సరాలు వాళ్ల సర్వీసు· అయితే 5 సంవత్సరాలు అయిన తరువాత ఎంప్లాయిమెంట్ ద్వారా తీసుకోడానికి మేము సూచించడం జరిగింది·

శ్రీ ఎం· ఓంకార్:– 5 సంవత్సరాలు తరువాత ఎంప్లాయిమెంట్‌కు రాయకుండా తీసుకుంటామన్నారు· ఇది మామీగా తీసుకోవచ్చా?

శ్రీ ఎం· బాలరాజు:– ఎంప్లాయిమెంట్‌కు రాసి ఎంప్లాయిమెంట్ యిచ్చిన తరువాత·····

శ్రీ ఎం· ఓంకార్:– సార్, ఇప్పుడు మాలి, మాలన్ని మీలెక్క ప్రకారం రెండు సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు గదా? రెండు సంవత్సరాలనుండి పనిచేస్తున్నారు· మెట్రిక్యులేషన్ క్వాలిఫికేషన్ లేకపోతే వీల్ని స్కిల్డ్ లేబర్ కాదు· నీళ్లుపోసి తోటపనిచేసే కూలీలకోసం ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీకు రాయవలసిన అవసరం ఏమి ఉంది?

శ్రీ ఎం· బాలరాజు:– అధ్యక్షా, దీనికి అంతటికీ మా డిపార్ట్‌మెంట్ ద్వారా ఒక స్క్రీనింగ్ కమిటీ ఉంది· చీఫ్ సెక్రటరీ ఛైర్మన్, ప్లానింగ్ సెక్రటరీ, ఫైనాన్స్-సెక్రటరీ ఒక డెసిషన్ తీసుకున్న తరువాత, 5 సంవత్సరాలు అయిన తరువాత తీసుకుంటాము·

Mr. Deputy Speaker:- Postponed question is further postponed with the request of the concerned members. It is being extended to Monday.

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– మంత్రిగారు ఏదో అర్జెంట్ కార్యక్రమం ఉందని పోస్ట్‌పోన్ చేశారు· ఇది సోమవారం వచ్చేట్లుగా చూడండి· కోట్ల రూపాయల కుంభకోణం ఇందులో ఉంది కాబట్టి సోమవారం ఖచ్చితంగా వచ్చేట్లుగా చూడాలని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారు వచ్చిన తరువాత దీనికి సమాధానం చెప్పించండి సార్· లేకపోతే ప్రజలు మమ్మలను తప్పుపట్టే అవకాశం ఉంది· సభ్యులు నోటీసు యిచ్చారు కానీ వితీడ్రా కాలేదు· దీనికొక కాంప్లికేటెడ్ రూల్ ఉంది· ఇది చాలా

సీరియస్ యిస్యూ దయచేసి మీరే బాధ్యత వహించి ఈ క్వశ్చన్ మళ్ళీ శాంప్లింగ్‌లో వచ్చి, సమాధానం వచ్చేలా చూడాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సోమవారానికి వోస్ట్ పోస్ట్‌ను

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ప్రకటన
ఉస్మానియా ఆసుపత్రి రోగుల వార్డులో దొంగతనం గురించి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కావాలంటే పోస్ట్ చేస్తాము

శ్రీ ఎ· నరేంద్ర:– కావాలని అంటే కాదు వచ్చినట్టుగానే నా క్వశ్చన్ అయింది· అయిన తరువాత దానిని మళ్ళీ ఎందుకు పోస్ట్ చేయలేదు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అట్లాగ అటువంటివి, ప్రతిరోజు సభ జరిగిన తరువాత వచ్చినవి పోస్ట్ చేయవలసినవి కొన్ని డజన్లు వున్నాయి· దానికి సమయము ఏది? అవన్నీ పోస్ట్ చేయడానికి సమయం లేదు·

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్షా, అనేక ప్రశ్నలు వస్తూ వుంటాయి ఇది రాష్ట్ర గౌరవానికి సంబంధించినటువంటిది రాష్ట్ర ప్రభుత్వంలో ఒక మంత్రిగారు అవినీతి చర్యలలో ఇరుక్కొని అయినటువంటి సంగతి· దీనిమీద అనేకమైన రిపోర్టులు ఇచ్చారు కోర్టులో కేసు నడుస్తున్నది· సి బి·ఐ· వారు ఇక్కడ అడిగారు· ఇవన్నీ ఉన్నాయి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– మినిస్టరుగారి స్టేట్‌మెంటు అయింది 304 కూడా పోస్ట్ చేశాము· కాని ఆ రోజున సభ జరగనీయనందున వాయిదా పడిపోయింది

శ్రీ ఎ· నరేంద్ర:– మినిస్టరుగారి స్టేట్‌మెంటు అయిన తరువాతనే సమస్యను డిపార్ట్‌మెంటువారు ఇచ్చినటువంటి రిపోర్టు అది· మినిస్టరుగారి స్టేటిమెంటు కంటే ముందు కాదు అది·

Mr. Deputy Speaker:- I did not allow anything further. I am sorry Mr. Narendra. మీ నోటీసు మళ్ళీ కావాలని అంటే మళ్ళీ పోస్ట్ చేస్తాము

శ్రీ ఎ నరేంద్ర:– చీఫ్ మినిస్టరుగారు కనీసం రిప్లయి అయినా ఎప్పారీ కదా· చీఫ్ మినిస్టరుగారు కనీసం దానిని ఖండించినా ఖండించారీ· కలెక్టివ్ ప్రభుత్వం అంటున్నారు· కలెక్టివ్ ప్రభుత్వం ఎక్కడుంది? ఒక మంత్రిమీద ఇంత పద్ద ఆరోపణలు జరిగి టెంట వర్షాలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం కనీసం స్టేటిమెంటు అయినా ఇవ్వాలా లేదా? అది కనీస కర్తవ్యం అవునా, కాదా మీరైనా చెప్పండి

మిస్టరు డెప్యూటీ స్పీకర్:– ఎపారు ఫ్రం 304 నోటీసు ఇక్కడ మీరు స్పెషల్‌గా కూడా రెయిజ్ చేసారు కనుక the Government may take note of it and they may reply.

శ్రీ ఎ· నరేంద్ర:– నోటు చేసుకోవడం కాదు· ఇప్పుడు దీనిలో ప్రభుత్వం స్టేట్ మెంటు ఇవ్వాలా, అక్కర లేదా తమరు చెప్పండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను తెలియచేయవలసిన అవసరం లేదు·

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్షా, అది ఎట్లాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 మళ్లీ పోస్టుచేయమని అంటే మళ్లీ పోస్టు చేస్తాము, పాతది వెనుకకు నెట్టివేసి·

శ్రీ ఎ· నరేంద్ర:– బాధ్యతాయుతమైన మంత్రిగారి మీద ఆరోపణలు వస్తున్నాయి· ఇది మామూలు విషయం కాదు· ఇన్ని కోట్ల రూపాయల అవినీతిపరుడు మంత్రి పదవిలో ఉన్నారనేటటువంటిది· బెంగుళూరు సి·బి·ఐ· వారికి అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డం పడినటువంటిది· ఇటువంటివి అనేకమైన అంశాలువున్నాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవన్నీ మీ అభిప్రాయాలు, అవి ఫ్యాక్ట్స్ కాదు కదా· Whether it is a fact or not, it has to be examined. That is your allegation. It has to be ascertained.

శ్రీ ఎ· నరేంద్ర:– అభిప్రాయం ఏమిటి అధ్యక్షా?

Mr. Deputy Speaker:- It is your allegatin.

Sri A. Narendra:- Sir, it is not an allegation. We are ready to prove.మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంటే·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రూవ్ అయ్యేవరకు ఇది ఎలిగేషనే?

శ్రీ ఎ· నరేంద్ర:– ఎట్లాగ? మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు· స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత మళ్లీ కస్టమ్స్ అధికారులవారు మళ్లీ పెద్ద అభాండం వేసి శ్రీ మాదాల జానకిరాంగారు కోట్ల రూపాయల అవినీతి కార్యక్రమాలలో ఇన్‌వాల్వ్ అయినారని పత్రికలలో వచ్చింది· దానిమీద స్టేట్‌మెంటు ఏమిటి? ప్రభుత్వం ఏమి స్పందించింది? ప్రభుత్వం ఏమి చేస్తున్నది? కలెక్టివ్ మంత్రివర్గం అన్నారు· ఆ కలెక్టివ్ మంత్రివర్గంలో ఒక మంత్రి మీద ఇంత పెద్ద అవినీతి జరిగిందని వచ్చినప్పుడు ప్రభుత్వంలో ఉన్న మిగిలిన మంత్రుల బాధ్యత కాదా అనీ అడుగుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మెన్షన్ చేశారు· గవర్నమెంటు ఫాలో అయినారు కదా·

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్ష, తమరు ఈవిధంగా వదలివేస్తే ఎలాగ? మాకు స్పెసిఫిక్ ఆన్సరు రావాలి కదా·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్ష, మీరు ఎలిగేషను అన్నారు· మేము ఏమీ అనడం లేదు; గిల్టీ యాక్ ఫ్రూవ్డ్ అనడం లేదు· ప్రభుత్వోద్యుగులు కానీ ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వారు కాని ఏమైనా కేసులో ఇరుక్కుంటే if they are required for even an interrogation, they will be suspended. That is the rule of the law.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఒకసారి దానిమీద ప్రస్తావించడం, మంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వడం అయిపోయింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మా వైపునుంచి ప్రస్తావన జరుగుతుంది కాని ఆ వైపునుంచి ఈ సమస్య పరిష్కారం కోసం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు; దానిని డిన్నె చేయడం లేదు· సి.బి.ఐ· వారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాస్తే you have denied to give permission. ప్రభుత్వం ఎంత క్రిపుల్ అయిపోయింది·

Mr. Deputy Speaker:– Again you have sufficiently highlighted the matter and brought to the notice of the Government.

Sri Ch. Vidyasagar Rao:– Sir, you can direct the Government.

Mr. Deputy Speaker:– We cannot compel the Government to act according to your desires.

Sri Ch. Vidyasagar Rao:– We are asking the Hon'ble Speaker to dismiss the Government. You are in powerful position.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నాకు అంత పవర్ ఇచ్చినా నా దగ్గర ఆ పవర్ లేదు;

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్ష, మేము అంతా మీ ప్రక్కన ఉన్నాము, మేము ఇస్తున్నాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఇచ్చినా కూడా మైనారిటీయే కదా·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అక్కడ ఎన్ని గ్రూపులు ఉన్నాయో మీకు తెలియదు సార్· మేము ఖచ్చితంగా ఎంత మద్దతు ఇస్తున్నామో అంత మద్దతు ఇవ్వడానికి అక్కడ ఒక గ్రూపే కూడా లేదు·

Mr. Deputy Speaker:– Alright. You have sufficiently highlighted the matter. It is left to the Government. It is for them to give a statement.

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్షా, దానిమీద ఏమైనా ఒక స్టేట్‌మెంటు ప్రభుత్వంనుంచి ఇప్పించాలి·

Mr. Deputy Speaker:- Without casting aspersions, you have made some allegations. Now it is their duty to act or not.

శ్రీ ఎ నరేంద్ర:– ఆ రోజున ముఖ్యమంత్రిగారు సభలో స్టేట్‌మెంటు ఇస్తామని అన్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సమయం ఉంది కదా· యు హావ్ నో మెన్షన్డ్ ఎబౌట్ ఇట్·

శ్రీ ఎ· నరేంద్ర:– రేపు ఇప్పించండి·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీ 304 పోస్టు పోన్ చేస్తాము ఇఫ్ యు ఆర్ నో డిసీరియస్ అది డిస్కషనుకు వస్తే దానిమీద మంత్రిగారు స్టేట్‌మెంట్ కూడా ఇస్తారు·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, ఈనాడు ప్రవాసాంధ్రులైనటువంటి ఉపాధ్యాయులు కొంతమంది ఒరిస్సా రాష్ట్రంలో గంజాం జిల్లాలో పనిచేస్తున్నారు· ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లాలో నూటికి 85 మంది తెలుగు వారు వున్నారు· ఆ రాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలామందిని ఉపాధ్యాయులుగా నియమించడం జరిగింది· ఈనాడు ఆ ఒరిస్సా ప్రభుత్వంలో కొంతమంది ఒత్తిడివల్ల ఆ ఉపాధ్యాయులందరిని తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి· గతసారి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, శ్రీకాకుళం వచ్చినప్పుడు అక్కడ వినతిపత్రాలు ఇచ్చారు· It is the mutual understanding between the two States. వారి ఉపాధ్యాయులు మన రాష్ట్ర బార్డరులో ఉండే జిల్లాలలో ఉండటం, మన ఉపాధ్యాయులు అక్కడ పనిచేయడం దేశం మొత్తం మీద జరుగుతుంది· సుమారు 22 మంది ఉపాధ్యాయులు అక్కడ తెలుగువారికి పాఠాలు బోధించడానికి ప్రభుత్వం నియమించింది· వారిని తొలగించడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి కనుక నేను ఈ రిప్రజంటేషను తమకు పంపిస్తున్నాను· వెంటనే ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించాలని కోరుతున్నాను· ఒరిస్సా ప్రభుత్వం నిబంధనలతో వారికి ఉద్యోగాలు దొరికాయి కనుక వారిని రిమూవ్ చేయకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఒరిస్సా ప్రభుత్వంతో మాట్లాడాలని మనవిచేస్తున్నాను· ఈ ప్రవాసాంధ్రులైన ఉపాధ్యాయుల గురించి ఈ రిప్రజంటేషనును తమకు పంపిస్తున్నాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, నా డోర్నకల్ నియోజకవర్గంలో ఈనాడు కరువు విలయతాండవం చేస్తున్నది· అది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను· సత్వరం ప్రభుత్వం మా డోర్నకల్ నియోజకవర్గాన్ని, అదే విధంగా వరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాను· ఈ సంవత్సరం జూన్ నెల ప్రారంభం అయినప్పటినుంచి కురిసిన వర్షాల పరిస్థితి చూస్తే మా నియోజకవర్గంలో, అలాగే వరంగల్ జిల్లాలో సాధారణ వర్షపాతంలో 30% కన్నా ఎక్కువ కురియలేదు· వేసిన మెట్ట పంటలు

ఎండిపోయాయి చెరువులలోకి కాని కుంటలలోకి కాని నీరు రాకపోవడంవల్ల వాటిలో నీరు లేకుండా పోయింది.

. మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – జీరో అవర్‌లో విషయం మాట్లాడే అయితే చేయాలి

10 50 ఉ శ్రీ డి.ఎస్. రెడ్డానాయక్ – కరువు పరిస్థితి గురించి మేము ఇదం ప్రథమంగా నోటీసు ఇచ్చామండి. కరువు మీద స్టేట్ మొత్తం మీద డిస్కస్ చేయడానికి మాకు అవకాశమివ్వలేదు ఇప్పుడయినా చెప్పకపోతే ఎట్లా సార్. బావులలో నీటి మట్టము తగ్గి [illegible] బావులు త్రవ్వుకొనే శక్తి లేదు వాళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా [illegible] మోటినట్టయితే, 220 కి వి [illegible] అయినప్పుడు, 170 [illegible] చూస్తామే సప్లయి చేస్తున్నారు అదేవిధంగా, 132 కి వి లైను ఉండి, 110 [illegible] మాత్రమే సప్లయి అవుతున్నది...

(బెర్)

మా అయ్యగారిపల్లె సబ్‌స్టేషన్‌లో 21, 22వ తేదీలలో 11 కవి [illegible] మాత్రమే రికార్డయింది దాని ఫలితంగా మోటర్లు కాలిపోయాయి మోటార్లు తిరగలేదు మంచినీరు దొరకక, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామాల్లో ఎడ్ల బండ్ల మీద నీరు తీసుకొనిపోయి త్రాగే పరిస్థితి ఏర్పడింది త్రాగుటకోసం నీరు తెస్తున్నారు. బావులు త్రవ్వుకోడానికి రైతులకు ఋణము ఇవ్వడం లేదు వరంగల్ జిల్లాలో సహకార బ్యాంకులకు 40 శాతం ఋణాలు వసూలు కాలేదు దానివల్ల ఏ బ్యాంకుకి ఋణము ఇవ్వలేదు. మీరు వెంటనే వరంగల్ జిల్లాను, డోర్నకల్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను దయచేసి ప్రభుత్వముద్వారా జవాబు ఇప్పించండి. నేను 22, 23 తేదీలలో నా నియోజకవర్గానికి వెళ్లాను వెళ్లినప్పుడు ..

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి (మడకసిర).– అధ్యక్షా, ఇది అనంతపురం జిల్లాకు సంబంధించిన విషయం జిల్లాలోని ప్రజలందరూ తీవ్రమైన ఆందోళనతో, నిరాశా నిస్పృహలతో వున్నారు. మీకు తెలుసు; అనంతపురం జిల్లా నిరంతరం కరువుకు గురయ్యే జిల్లా. దీనికి శాశ్వతంగా కరువు నివారణ కోసము ఒక ప్రత్యేకమైన పథకాన్ని రూపొందిస్తామని, ప్రభుత్వము ప్రకటించింది. ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు పుట్టపర్తికి వచ్చినప్పుడు మా జిల్లా, ఎం.ఎల్ ఏ లు, ఎం పీ.ల సమక్షములో 1,028 కోట్ల పథకముతో ఒక కార్యక్రమాన్ని తీసుకొమ్మని ప్రధానమంత్రిగారిని కోరడం, తద్వారా మేమందరం ఇటీవలనే మూడు నెలల క్రితం ఢిల్లీకి వెళ్లినప్పుడు గౌరవనీయ ప్రధాన మంత్రిగారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎలాబొరేట్ చేయకండి, స్పీచ్‌ని.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:– మేము ప్రధానమంత్రికి రిప్రజెంటేషన్ ఇస్తే, ప్రధాన మంత్రిగారు వెంటనే తనయొక్క సమ్మతిని చెప్పారు. మేము ఖచ్చితంగా మా జిల్లాకు ఈ

పథకాన్ని తీసుకుంటాము. 8వ పంచవర్ష ప్రణాళికలోనే దీనికి కావలసిన నిధులను ఇస్తామని అన్నారు. ఈ 1992-93 ఆర్థిక సంవత్సరములో దీనికి కావలసిన నిధులు ఇస్తాము. మీ రాష్ట్ర ప్రభుత్వంనుండి 15 రోజులలోప నివేదికను తీసుకొని రండని అన్నారు. మా దురదృష్టమేమో, కానీ, మూడు నెలలయినా కూడా రాష్ట్ర ప్రభుత్వమునుండి నివేదిక వెళ్లలేదు. నేను కోరేది ఏమిటంటే, ప్రభుత్వ జవాబుదారిగా తీసుకొన్న మంత్రులు ఇక్కడ ఎవరున్నారో తెలియదు కానీ, దయచేసి, దీనికి సంబంధించిన మంత్రిగారికి డైరెక్షన్ ఇవ్వండి. రెవిన్యూ మంత్రిగారు వినడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ....

(ఇంటరప్షన్స్)

దెంగారెడ్డిగారూ సబ్జెక్టును ఫాలోకండి. నోట్ చేసుకోండి

శ్రీ ఎస్. రాఘువీరారెడ్డి:- అనంతపురం జిల్లా కలెక్టరుగారు అన్ని శాఖలనుండి రిపోర్టు తెప్పించి, దాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఇక్కడనుండి శ్రీనివాసన్‌గారు వోయి, అక్కడ కేంద్రములో వున్నటువంటి శంకరన్‌గారు అందరితో మాట్లాడారు. అక్కడ వారు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. నీరు పంపడమే ఆలస్యం. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లుగా ప్రభుత్వము వ్యవహరిస్తున్నది. దయచేసి తమరు డైరెక్షన్ ఇవ్వండి. ఎప్పటిలోగా నివేదికను పంపుతారు? ఇప్పుడే హామీ ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడి ప్రజలు అత్మాహుతి చేసుకోడానికి ఉద్యుక్తులైనారు. చాలా తీవ్రమైన ఆందోళనతో వున్నారు. ఎప్పటిలోగా రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తారో హామీ ఇవ్వాలని మరి మరి కోరుతున్నాను. ప్రధానమంత్రిగారు మాకు హామీ ఇచ్చారు నిధులు ఇవ్వడానికి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెవిన్యూ మినిస్టరుగారు చెబుతారా సమాధానము దీనికి?

డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి:- ఆఫ్‌హాండెడ్‌గా ఎట్లా చెప్పాలి అధ్యక్షా? అయినా రఘువీరారెడ్డిగారు చెప్పింది నిజాన్ను. పేపర్లో చూచిన ప్రకారం గత సంవత్సరములో 15 కోట్ల రూపాయలు ఎక్సయిజ్ ఇన్‌కమ్ వుంటే, ఈ సంవత్సరం 30 కోట్లు అని వచ్చింది పేపర్లో. మరి, కరువు ఎక్కడుందో అర్థం కావడం లేదు....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- రెవిన్యూ మంత్రిగారు పూర్తిగా అవమానాన్ని...

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- రఘువీరారెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకొన్నాను.

శ్రీ ఎస్. రఘువీరారెడ్డి:- ఇది చాలా సీరియస్ ఇస్యూ.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అనంతపురం జిల్లాకు నేను గత వారంలో వెళ్లాను. When compared to other districts, it is better. కొంచెము. బెటర్‌గా వుంది. మహబూబ్‌నగర్ జిల్లా కంటే బెటర్‌గా వుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– ····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది జీరో అవర్· డ్రాఫ్ట్ మీద డిస్కషన్ కాదు· జీరో అవర్‌లో you cannot continue your speech like that. You should only make a mention in the Zero Hour.

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– వారిని కోరేది····

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- It is not allowed.

శ్రీ ఎ· వీరప్ప (నల్లమడ):– అధ్యక్షా, నీ నియోజకవర్గములో కరువు విషయం గురించి 304 ఇచ్చాను· కదిరి ఏరియా అంతా కరువు తీవ్రంగా వుంది పంటలన్నీ ఎండి పోతున్నాయి· దిక్కులేని పరిస్థితిలో ప్రజలున్నారు· ఆ విషయాన్ని మంత్రిగారిని గమనించాలని కోరుతున్నాను· అలాగే అంతటా నీరులేని పరిస్థితి వుంది· కదిరి ఏరియాకు సంబంధించి ప్రత్యేకంగా రిపోర్టు తెప్పించుకొని, వెంటనే సహాయం అందించడానికి ప్రయత్నము చేయాలని మనవిచేస్తున్నాను· మా మిత్రుడు ఇదివరలో చెప్పిన ప్రకారం, కేంద్ర ప్రభుత్వానికి ఈ ప్రభుత్వము రిపోర్టును పంపాలని కోరుతున్నాను· సెంట్రల్ గవర్నమెంటు ఇస్తామని అంటూ వుంటే స్టేట్ గవర్నమెంటు రిపోర్టును ఎందుకు పంపించ లేదు?

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– ఇది అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు సంబంధించింది· ముఖ్యమంత్రిగారి పోర్ట్‌ఫోలియోగా వుండేను· వారికి బదులుగా ఎవరయినా వున్నచో, వారు నోట్ చేసుకొని, వెంటనే చర్యతీసుకుంటే బాగుంటుంది· ఇప్పుడు ఎరువుల రేటు పెరుగుతున్నది· రేట్లు పెరగక ముందు కొన్ని స్టాక్సు ఈ ఫర్టిలయిజర్ ఏజెన్సీల దగ్గర – అంటే అగ్రోగాని, మార్కుఫెడ్ దగ్గరకానీ వుండిపోయాయి· వీటి నన్నిటిని డైరెక్టొరేట్ ఇన్ టరన్ డీల్లాకు ఎలాట్ చేశారు· ఆ జాయింట్ డైరెక్టర్ ఇన్‌టరన్ డివిజన్స్‌కు ఎలాట్ చేశారు· కానీ, ఈనాడు అగ్రోలో కానీ, మార్కుఫెడ్‌లో కానీ జిల్లాలో వేరేహౌసింగ్ కార్పొరేషన్ గోడవున్స్ గానీ మహబూబ్‌నగర్ జిల్లాలో లేవు· అక్కడ జాయింట్ డైరెక్టరు ఇనిషియేటివ్ తీసుకొని, అక్కడి స్టాక్సును ఇన్‌టరన్ డివిజన్ లెవల్‌లో పంచాలి· కానీ, ఆ విధంగా కాకుండా, క్రింది డివిజన్ లెవెల్‌లో అసిస్టెంటు డైరెక్టరుకు ఇవ్వడం జరిగింది· అసిస్టంటు డైరెక్టరు వచ్చి, అగ్రో, మార్కుఫెడ్‌ను అడిగితే వాళ్ళు స్టాక్సు లిఫ్ట్ చేసి ఇవ్వడం లేదు· స్టాక్సు లేవని తెలుస్తున్నది· ఎవరయితే ముందు డైరెక్టరుకు చెప్పారో, ఆ స్టాక్సు ఇప్పుడు లేవు· వెంటనే డైరెక్టరుకు చెప్పి, ఏజెన్సీ – అగ్రో, మార్కుఫెడ్ దగ్గర ఎవరియతే స్టాక్సు వున్నాయో, వాటిని జిల్లాస్థాయి లిఫ్ట్‌చేసి పంపేటట్లు చేయాలని కోరుకున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నరసింహారెడ్డిగారు, వారు చప్పింది కన్వేచేయండి·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– ఎవరినయినా బాధ్యత తీసుకొమ్మని చెప్పండి సార్· ఎవరూ వినడం లేదు చెప్పినా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇట్లా ఇవ్వండి నేను ఎండార్స్ చేసి పంపుతాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీ బాధలను అర్థము చేసుకొంటున్నాను సార్· తమరు నోట్ చేసుకొమ్మని అంటే, కనీసం నోట్ చేసుకోవడం కాని, ప్రభుత్వము తరఫున బాధ్యత వహించడానికి సిద్ధంగా లేకపోతే, మీరు వారి రిస్కులోకి వచ్చి, అది తీసుకొని పంపిస్తున్నారంటే అంతకన్నా సిగ్గుచేటు లేదని మీద్వారా వారికి తెలియచేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లేదండి వారు నోట్ చేసుకొన్నారు·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– చౌదరిగారు ఆ సబ్జెక్టు చూస్తున్నారు· వారు నాప్రక్క సీట్ నెయిబర్· వారు ఎందుకు రాలేదు తెలియదు· నేనా విషయాన్ని వారికి అందచేస్తాను నాపైన విశ్వాసం వుంటే· లేకపోతే తాము అందించినా నాకు అభ్యంతరం ఏమీ లేదు· రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పింది నేను విన్నాను· సబ్జెక్టు నాకు తెలియదు· కానీ, వారు చెప్పింది వీన్నాను·

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– తక్షణమే చర్యలు తీసుకోవడం జరగాలి· లేకపోతే వున్న స్టాక్స్ కూడా మాయమయ్యే పరిస్థితి వుంది·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– హౌస్ అడ్జర్న్ అయిన 15 నిముషాల లోపల అగ్రికల్చర్ డిపార్టుమెంటు సెక్రటరీగారికి ఇన్‌ఫర్మేషన్ పంపిస్తాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఇప్పుడు హోం మంత్రిగారికి రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినటువంటి విజ్ఞప్తి పత్రము సర్· అసలు నా నియోజకవర్గంలో హాకేంపేటలో 109 సర్వే నెంబరులో పెంకటేశ్వర గోరక్షణ సమితికి సంబంధించిన లాండు ఉన్నది· దానిని పద్మినీ కోపరేటివ్ సొసైటీ వారు హౌసింగు స్కీము క్రింద డెవలప్ చేసుకుంటున్నారు· అయితే అక్కడ ఒక మతానికి సంబంధం ఉన్నటువంటి యూసుఫ్ రహమతుల్లా, జాయింటు సెక్రటరీ ఆఫ్ ఇండియా మజ్లీస్ గ్రేవ్‌యార్డు ప్రొటెక్షన్ అని అతను ఆ రకంగా ప్రాంతరాబాదు ప్రజలను రెచ్చగొట్టడానికి పత్రికా ప్రకటనలు చేస్తున్నాడు· అక్కడ గ్రేవ్‌యార్డు ఉన్నది, దానికి ప్రొటెక్షన్ ఉన్నది· దానికి బౌండరీస్ ఉన్నాయి· ఇది ఎందుకు చెబుతున్నా నంటే అసలు హైదరాబాదులో మత కలహాలు సృష్టించడానికి, శాంతిభద్రతలను భంగపరచ డానికి, సంఘ విద్రోహాలను రెచ్చగొట్టడానికి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు· గ్రేవ్ యార్డులను బుల్‌డోజర్సుతో శ్మశానేచేస్తున్నారు· ఇటువంటిది బాల్‌రెడ్డి నియోజకవర్గములో జరుగుతున్నది· అల్లకల్లోలము జరుగుతున్నది అని చెప్పి అక్కడ మాయొక్క కార్యకర్త దళిత మోర్చా నాయకుడు నరసింగరావు అంటే అతని ఇంటిమీదకి కొంతమంది సంఘవిద్రో హులు పోయి అతనిని మర్డరు చేస్తామని చెప్పడం జరిగింది· అక్కడ హరిజనులకు రక్షణ లేకుండా పోతున్నది· తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు· వారు గ్రేవుయార్డ్‌ని రక్షించుకోవాలి

అంటే రెవిన్యూ మినిస్టరుకి కలెక్టరుకి చెప్పి రక్షించుకోమనండి మాకు అభ్యంతరము లేదంటున్నారు· అదే విధంగా గోరక్షణ సమితికి సంబంధించిన లాండును రక్షించవలసిందిగా పోలీసులకు రెవిన్యూ వారికి చెప్పడం జరిగింది· తప్పుడు ప్రకటనలు చేసే వారి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· నేను హోం మంత్రిగారికి సిన్ననే ఒక విజ్ఞప్తి పత్రము ఇచ్చాను· పోలీసు కమీసనర్‌కి చెప్పాను· డి·సి·పి·కి చెప్పాను· కాని ఎవ్వరూ చర్యలు తీసుకోవడం లేదు· ఈవేళ హైదరాబాదు పట్టణంలో శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది· నేను హోం మంత్రిగారిని అభినందిస్తున్నాను· ఇక ముందు కూడ సంఘ విద్రోహులను రెచ్చగొడుతూ తప్పుడు ప్రకటనలు చేసేదానిని అరికట్టకపోతే శాంతి భద్రతలు భంగము అయిపోతాయి కాబట్టి శాంతిని కాపాడాలని హోంమంత్రిగారిని కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభను 15 నిమిషములు ఎడ్జర్న్ చేస్తున్నాను

సభ తిరిగి ఉదయం 11·27 గంటలకు సమావేశమ్మనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము సభా కార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చిన్నారెడ్డి 304····

·20

శ్రీ ఎ· నరేందర్:– అధ్యక్షా,····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అవి అన్నీ మెన్షన్ అయిపోయాయి· ఇంకా మళ్లీ ఏమిటి, జీరో అవర్ అయిపోయింది·

శ్రీ ఎ· నరేందర్:– 304 అధ్యక్షా· తమరికి నేను మనవిచేశాను· ఈ అల్‌కటీర్ విషయముగా సిన్న· చాలా ఇంపార్టెంట్ విషయం ఉన్నది· రేపు 304గా ఎడ్మిట్ చేయించమని తమతో మనవిచేసాను· తమరు హామీ ఇచ్చారు సభలో· ఈ రోజు తప్పనిసరిగా వస్తుందని అల్‌కటీర్ విషయం మాట్లాడడానికి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ట్విస్ట్ చేయకండి, ఫాక్ట్స్ చెప్పండి· "If it is already admitted, I will certainly post it" అన్నాను·

శ్రీ ఎ· నరేందర్:– కాదు, అట్లాకాదు· ఎడ్మిట్ చేయమని స్పీకర్‌గారు స్వయముగా చెప్పి వెళ్ళారు· మీ కార్యాలయములో అడగండి, ఎడ్మిట్ చేయమని స్పష్టంగా చెప్పారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎడ్మిట్ అయి లేదు· ఎడ్మిట్ అయినవి అంతకుముందే చాలా ఉన్నవి· అందుకని కండిషనల్‌గా ఇచ్చాను· విషయం చూసుకోకుండా ఇక్కడ మాట్లాడితే బాగా ఉండదు·

శ్రీ ఎ· నరేంద్ర:– తమరు ఈ రోజు ఇస్తాము అన్నారు· ఎందుకంటే····

Mr. Deputy Speaker:- It was not admitted. I gave an assurance to post it provided that it was already admitted. But it was not admitted.

శ్రీ ఎ· నరేంద్ర:– ఈరోజు సెకండ్ ఎస్·ఓ·సి కోసం అల్‌కబీర్ మీద మీటింగు జరగుతూ వున్నది· దానిని అపవలసిన అవసరం ఉన్నది· దానిలో ఇండస్ట్రీస్ మినిస్టర్ రామచంద్రారెడ్డిగారికి, అనేకమ్మెనబువంటి పెద్దలకు ప్రమేయం ఉన్నది·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి మినిస్టర్ మీద బురద చల్లడమేనా, లేకుంటే ఇది····

శ్రీ ఏ నరేంద్ర:– ప్రతి మినిస్టర్ కాదు· ఉన్న ఫాక్ట్ దీనిలో చీఫ్ సెక్రటరీ ఇన్ వాల్వ్ అయి వున్నాడు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లోగడ ఈ విషయం వచ్చింది· రామచంద్రాండ్డిగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు సభలో· As a matter of fact it is only a repetition now. He made a statement for half an hour in this House on that subject.

శ్రీ ఏ· నరేంద్ర:– ఏమని ఇచ్చారండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇచ్చారు· అది అంతా చెపితే మళ్ళా అరగంట

శ్రీ ఎ· నరేంద్ర:– దీని మీద చర్చ జరగవలసిన అవసరం వుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లోగడ డిస్కస్ చేయడం జరిగిందని స్పీకర్‌గారు దానిని ఎడ్మిట్ చేయలేదు· మీరు ఎడ్మిట్ అయిందని చెప్పారు నాకు నేను ఆఫీస్‌లో ఎగ్జామిన్ చేస్తే ఎడ్మిట్ కాలేదు·

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ· నరేంద్ర:– పొల్యూషన్ బోర్డు తరపున దాని ఛైర్మన్‌గా చీఫ్ సెక్రటరీగారు ఉన్నారు· వారు ఈరోజు మీటింగు కండక్ట్ చేస్తున్నారు· సెకండ్ ఎస్·ఓ·సి· ఇచ్చి అల్‌కబీర్ ఎక్స్‌పోర్ట్స్ ప్రారంభం చేయాలనే దానిమీద ఆయన ఈ రోజున ఎస్·ఓ·సి ఇవ్వడం కోసం మీటింగు పిలిచారు· దీనిలో ప్రభుత్వానికి పూర్తి బాధ్యత వున్నది· ప్రభుత్వములో ఉన్నటువంటి అందరు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ అయి వున్నారు· చీఫ్ సెక్రటరీగారు ఉన్నారు, మన ఇండస్ట్రీస్ మినిస్టర్, అనేకమంది వున్నారు· కాబట్టి తమరు దీనిని అనుమతించవలసిన అవసరం వుంది· ఇది చాలా సీరియస్ విషయం· దీని మీద చర్చకు తమరు అనుమతి ఇవ్వాలి· ఎందుకంటే హ్యాకోర్స్····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎందుకండి మళ్లీ రిపిటేషన్ - ఎన్నిసార్లు చెపుతారు. Same subject which is not in the agenda....

శ్రీ ఎ. నరేంద్ర:- హైకోర్టు ఎనిమిది వారాలలో రిపోర్టు సబ్మిట్ చేయమని ఇచ్చింది సెంట్రల్ గవర్నమెంటుకి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎంతసేపూ చెప్పిందే చెప్పడం. ఇట్ యీజ్ నాట్ ఇన్ ది ఎజెండా.

శ్రీ ఎ. నరేంద్ర:- ఎనిమిది వారాలలో కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టు సబ్మిట్ చేయ మని హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. సంవత్సరం కాలం అయింది, రిపోర్టును సబ్మిట్ చేయడానికి ఎందుకు జాప్యంచేశారు? రిపోర్టు పంపారా లేదా అనేది స్పష్టంగా తెలియ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు అడ్మిట్ అయ్యాక మాట్లాడండి కాని ముందే అంతా మాట్లాడి తరువాత ప్రశ్న వేస్తామంటే ఎట్లా?

శ్రీ ఎ. నరేంద్ర:- తమరు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవకాశం ఇచ్చాక క్లుప్తంగా మెన్షన్‌చేసి ఆపుచేయాలి, కాని దీనిని రిపీట్‌చేస్తే ఎట్లా?.... You are repeating the same subject. It is not in the agenda.

శ్రీ ఎ నరేంద్ర:- తమరేమో 28వ తారీఖున అసెంబ్లీని పూర్తిగా మూసివేయాలన్న అభిప్రాయంతో ఉన్నట్టు తెలుస్తున్నది. 28వ తారీఖున అయిపోయాక ఇక ఎప్పుడు అవకాశం ఇస్తారా? నెక్స్ట్ సెషన్‌లో ఇస్తారా?....

Mr. Deputy Speaker:- You said that it was admitted. But it was not admitted. Is it not misleading? మీరు అడ్మిట్ అయిందని పర్సనల్ నాలెడ్జ్ ఉన్నట్టు చెప్పారు అడ్మిట్ కాలేదు. You said that it was admitted. It was not a fact.

శ్రీ ఎ. నరేంద్ర:- మీ ఆఫీసును అడగండి. మీ ఆఫీసులో 304 నోటీసును అడ్మిట్ చేయమని స్పీకర్‌గారు స్పష్టంగా చెప్పివోయారు. అందువల్ల దానిని మీరు పోస్ట్‌చేయాలని మనవిచేస్తున్నాను. ఇది సీరియస్ ఇష్యూ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విషయం చెప్పలేదే మీరు? అడ్మిట్ చేయమని స్పీకర్‌గారు చెప్పారని అనలేదు, అడ్మిట్ అయింది అన్నారు....

శ్రీ ఎ. నరేంద్ర:- అనేక విధాలుగా ఆరోపణలు ఉన్నాయి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టరుగారు చెపుతారు····

శ్రీ ఎ· నరేంద్ర:– మినిస్టరుగారు ఏం చెపుతారు? డిస్కషన్ అయ్యాక కదా చెప్పేది?····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మైక్ వదలితేకదా మినిస్టరుగారు చెప్పేది····

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, నిన్నకూడా నరేంద్రగారు, బొర్రెడ్డిగారు, విద్యాసాగర్‌రావుగారు నేను సభలో లేనప్పుడు నా పేరు మెన్షన్‌చేశారు· అలకబేర్ అనే ఇండస్ట్రీకి సంబంధించి నేను ఇండస్ట్రీస్ మంత్రి అయిన తారీఖునుంచి ఈ తారీఖువరకు నాకు ఎలాంటి ఫైలు రాలేదు· ఎన్నిరాన్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్నలకు అసెంబ్లీలో సమాధానం చెప్పే బాధ్యతను ముఖ్యమంత్రిగారు నాకు అప్పచెపుతారు· గత అసెంబ్లీలో దీనికి సంబంధించిన అంశం విద్యాసాగర్‌రావుగారు మెన్షనుచేస్తే నేను నా ఛేంబర్‌లోకి ఆఫీసర్స్‌ను పిలిచి మాట్లాడి, ఫ్యాక్ట్స్ తెలుసుకొని ఈ హౌస్‌లో చెప్పాను· అప్పుడు గౌరవ సభ్యులు నరేంద్రగారు లేరు, కానీ బొర్రెడ్డిగారు ఉండిరి· ప్రతిసారీ నా పేరు మెన్షన్ చేయడం మంచి పద్ధతి కాదు, మరియు బాధ్యతారాహిత్యం కనక నా పేరు చెప్పకండి· నాకు ఏమీ సంబంధంలేదు· ఇప్పుడు కూడా ఇండస్ట్రీస్ మినిస్టరు అన్నారు· నేను ఏమీ రిపోర్టు పంపలేదు· ఎవరు ఏం రిపోర్టు పంపారో నాకు తెలియదు, అది నా పని కాదు· నిన్న నా పేరు మెన్షన్ చేశారు నేను ఇంటర్‌లో వారి దగ్గరకు పోయి అడిగాను· స్పీకర్‌గారు అడినుట్ చేసినట్టయితే ఇన్‌ఫర్మ్‌గా సమాధానం చెపుతాననాన్ను· అయితే అక్కడ పోయిచూస్తే ఆయన దానిని అడ్మిట్‌చేసి పోలేదు· పదో నేను ఆఫీసర్స్ దగ్గరకుపోయి దీనిని అడ్మిట్ చేయవద్దన్నానని గడిగడికి ఈ హౌస్‌లో చెపుతున్నారు, నేను రక్తం చేతులతో ఉన్నాను అని కొన్ని పలికులు వ్యాయడం జరిగింది, ఇలాంటివన్నీ నేను భరించలేను· నేను జవాబు కూడా చెప్పదలచుకోలేదు· ముఖ్యమంత్రిగారు చెపుతారు· దయచేసి నా పేరు మెన్షన్ చేయవద్దనండి·

శ్రీ ఎ· నరేంద్ర:– దానికి సంబంధించిన అంటున్నారు· ఇండస్ట్రీస్ డి [illegible] రిపోర్టు ఉంది, అందులో క్లియరుగా వ్రాసి ఉంది, ఎన్ని పేజీలు ఉన్నా మేము సారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అధెంటికేటెడ్ కాపీనా అది? ఏదో ఒక ఫాల్స్ కాపీయో తెచ్చి చదివి కేరెక్టర్ ఎసాసినేషన్ చేస్తే ఎట్లా? No, this character assassination is not good. It denigrates the dignity of the House

శ్రీ ఎ· నరేంద్ర:– ఫాల్స్ కాపీ కాదు ఇది· ఇది ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన సర్క్యులేట్ అయిన కాపీ·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, జీరో అవర్ అయ్యాక బయటకుపోయి వచ్చాము· ఇంకా ఇదేమిటండీ? ఇది పద్ధతా? ఒక బాధ్యతగల పార్టీ ఇట్లా చేయడం మంచిదాండీ?

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- You are misusing the indulgence of the Chair. Kindly resume your seats. That is all.

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- ఇదంతా రికార్డులోకి పోనడానికి వీలులేదు, జీరో అవర్ అయిపోయింది, 304 తీసుకోవలసిందే····

శ్రీ ఎ· నరేంద్ర:- 304 ఎందుకు ఇవ్వలేదు, తమరు సమాధానం ఇవ్వరా?····

Mr. Deputy Speaker:- You have misled the Chair yesterday. Though it was not admitted, you told me that it was admitted. So, you misled the Chair yesterday.

శ్రీ ఎ· నరేంద్ర:- తమరు 304 నోటీసును అడ్మిట్‌చేస్తామని సభలో వాగ్దానం చేశారు, ఎందుకు మాకు అవకాశం ఇవ్వలేకపోయారనేది కావాలి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను వాగ్దానంచేసింది ఏమిటంటే ఆల్‌రెడీ అడ్మిట్‌చేసివుంటే పోస్ట్ చేస్తానన్నాను· స్పీకర్‌గారు అడ్మిట్ చేయలేదు, మీరు మిస్‌లీడ్ చేశారు···

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- రూల్స్ ప్రకారం అడ్మిట్‌చేసే అధికారం స్పీకర్‌గారికే ఉంది; డిప్యూటెడ్‌చేసే వారికి లేదు· మీరు ఎందుకు వాదనలోకి దిగుతారు? స్పీకర్‌గారికి చెప్పి వ్యాయించుకోవాలి కాని డెప్యూటీ స్పీకర్‌గారు ఎట్లా వ్యాస్తారండీ?···

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్ష్యా,····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారూ, నేను కండిషనల్‌గా చెప్పాను, వారు అడ్మిట్‌చేసి వుంటే పోస్ట్ చేస్తానన్నాను· మీరు చెప్పింది కరెక్ట్ కాదు· మీరు పొరపాటుగా చెప్పి నేనేదో పొరపాటు చేసినట్టుగా చెపుతారేమిటి?····

శ్రీ సివెచ్· విద్యాసాగరరావు:- మమ్ములను శ్రీపాదరావుగారు పిలిచారు, సంబంధిత స్టాఫ్‌ను కూడా పిలిచారు· మేము చాలా రోజులుగా ఎడిలేట్ చేస్తున్నాం, ఇది చాలా ప్రధాన మైన అంశం, మా పార్టీపరంగా ఇచ్చిన 304 నోటీసును అడ్మిట్ చేయాలని మేము చెప్పితే ఖచ్చితంగా అడ్మిట్ చేస్తున్నామని చెప్పారు· 304 నోటీసు అయినా, ఇంకేదయినా వర్షకు అనుమతించడానికి మీకు ఒక విషయం చెపుతాను· నరేంద్రగారు లేవి మాట్లాడేటప్పుడు రామచంద్రారెడ్డిగారి పేరు ప్రస్తావించినంత మాత్రాన మీరు వారికి అవకాశం ఇచ్చారు· అయితే మేము ఏమంటున్నామంటే మంత్రిగారు 25·4·1992 నాడు వారి ఛేంబర్‌లో మీటింగ్ పెట్టి it was said that all political parties except some individuals in B.J.P. are in support of this agitation.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిస్కషన్‌లోకి పోతున్నారు····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– దీనిలో వ్యాశారు, బి·జె·పి· సభ్యులు కొందరు మాత్రమే అన్నారు· మొత్తం బి·జె·పి·, విశ్వహిందూ పరిషత్, మిగిలిన అంతా దీనిలో ఉన్నాం· అలాంటప్పుడు ఏదో కొంతమంది మెంబర్స్ మాత్రమే ఉన్నారు, కాబట్టి యాబిటేషన్ లేదు, యాబిటేషన్ చేసేవారి మీద చర్యతీసుకొంటామన్నారు· అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వానికి ఫుడ్ అండ్ ఎగ్రికల్చర్ డిపార్ట్మెంట్ రిపోర్టు పంపించవలసివుండగా – ఇది నా డిపార్ట్మెంట్, నేను డీల్ చేస్తాను, మీరు డీల్చేస్తే చర్య తీసుకొంటామని పొచ్చ రించారు· అలాంటప్పుడు సబ్జక్ట్ శాసనసభలో ప్రస్తావనకు రాకపోతే····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సబ్జెక్ట్అంతా డిస్కస్ చేస్తారా?····

Sri P. Ramachandra Reddy:– Sir, I totally dispute. Mr. Vidyasagar is most uncharitable. I totally dispute. I never said. I request you to remove all these things from the record which is against the procedure.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– లక్షలాది పలువులను ఒక గంటలో కోసే పరిస్థితి రాబోతున్నది, దీనిని ఆపమనండి· He is personally known to us. We respect Hon'ble Ramachandra Reddy Garu. Definitely we do not want to humiliate him. In no way we have got personal grudge against him. పర్సనల్గా మాకు ఏమి గ్రడ్జ్ ఉంటుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బౌట్ ఆఫ్ ది వే కూడా నేను మీకు అవకాశం ఇచ్చాను, గవర్నమెంట్ ఫాల్ అయింది, Executive has got its own powers. Judiciary also has got its own powers. Legislature has got its own powers. We cannot give stay orders against the Government's executive orders. డైరెక్షన్ ఇవ్వండి అంటే డైరెక్షన్ ఇవ్వడానికి ఇదేమైనా అప్పీల్ లేట్ అథారిటీనా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మా పాయింట్ను మీరు కేవ్చేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్యాచ్ చేశాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇందులో సబ్జక్ట్ మేటర్ ఏమిటంటే ల్నెవ్స్వాక్ ప్రకారం ఎన్ని గేదెలు ఉన్నాయి, ఎన్ని గొర్రెలు వున్నాయి అనే రిపోర్టు ఉంది· ఆ రిపోర్టుకు భిన్నంగా ఎన్·ఓ·సి· ఇస్తున్నారు· దానిని స్టాప్ చేయమనండి, కూర్చుంటాం· How can you keep quiet. To whom we are going to request? We approached the President of India. We approached Sri P.V. Narasimha Rao Garu.

Mr. Deputy Speaker.- I will post your notice to Monday if you so desire. As a matter of fact, yesterday I was misled by your party.

Dr. Ch. Vidyasagar Rao:- In the meanwhile, I request the Hon'ble Speaker to give a direction or to request the Hon'ble Minister that Minister should give an assurance to the House that N.O.C. is not going to be issued. That is sufficient. When Prime Minister of India is interested in the matter, when the High Court is interested in the matter, now....

Mr. Deputy Speaker:- Withdraw the motion. The Hon'ble Member. I cannot give any direction. The Constitution does not warrant to give any direction by the Chair. I want Mr. Chinna Reddy proceed. మండేకు ఇస్తాను అండి - నోటీసు ఇవ్వండి, మండేకు పోస్ట్ చేస్తాను· 11·40 ప·

(బి·జె·పి· గౌ· సభ్యులందరూ తమ స్థానాలలో లేచి నిలబడినారు)

(ఇంటరప్షన్స్)

పాడావిడి తప్ప ఏమీ లేదు.... మండేకు పోస్ట్ చేస్తాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- మీరు ఒక అంశాన్ని లేవనెత్తారు - తరువాత వారు అడ్మిట్ చేశారు· మీరు జీరో అవర్‌లో చర్చలేదు అన్నప్పుడు - రేపు మండేకు పోస్ట్ చేస్తాను అన్నప్పుడు దాని గురించి చర్చ ఎందుకండి?....

శ్రీ బి· బాల్‌రెడ్డి:- సెకండ్ ఎన్·ఓ·సి· యిచ్చినాము బోఫ్ సెక్రటరీగారు....

Mr. Deputy Speaker:- Now I will admit. It will be posted on Monday.

శ్రీ ఎ· నరేంద్ర:- మండే అని పారిపోతారు....

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- దయచేసి ఆ మాట అనవద్దు - మీరు ఎప్పుడూ అనుకోవద్దు పారిపోతామనేమాట లేదు మాదగ్గర....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు, మండే తప్పకుండా ఎడ్మిట్ చేస్తాను·

(ఇంటరప్షన్స్)

శ్రీ సివోచ్ విద్యాసాగరరావు:– ఒక సబ్‌మిషన్ సార్···· ఇందులో మేము ఎవరి మీద సర్‌నల్‌గా పోవడానికి సిద్ధంగా లేము· నేను ఒకటి మనవిచేస్తున్నాను· 304 మీద ధరోలి డిస్కస్‌చేయడానికి సిద్ధంగా వున్నాము· అఫిషియల్స్, చాలా డిపార్ట్‌మెంట్స్ ఇన్‌వాల్వ్ అయి వున్నాయి – రిపోర్ట్స్ వున్నాయి· ప్రధానమంత్రిగారు – హ్యాకోర్ట్ వారి డైరెక్షన్ వున్నది· కాబట్టి యిది చాలా జాగ్రత్తగా చేసుకునే నిషయం· డేట్స్‌లోకి పోకుండా, వారికి సంబంధం వున్నద అని అపాదించడం లేదు· ఇది ఒక సీరియస్ ఇష్యూ···· ఇవాళ సెకెండు ఎస్ ఓ·సి· యివ్వబోరున్నారు· ప్రతి 8 గంటలకు పడువులు – 1500 గొర్రెలు ప్రతి ఒక్క షిప్పులో పోతాయి – సుమారు 4 లక్షల పడువులు కట్ అయిలే, మీరు – మంత్రిగారికి కోరుకుంటున్నాను – మండే వరకు సెకండ్ ఎస్·ఓ సి· యివ్వబోమని ఎస్యూరెన్స్ యిస్తే····

Mr. Deputy Speaker:– We will discuss on Monday.

Sri Ch. Vidyasagara Rao:– Prime Minister of India is very much interested in it. He gave a direction to the Government to furnish the entire report and the reports are ready. It is a serious matter.

Mr Deputy Speaker:– Government will take notice of your views.

శ్రీ సివోచ్· విద్యాసాగరరావు:– ఎస్ ఓ·సి· సెకండ్ – రాకుండా మూడాలి· ఛాంబర్‌లో యివన్నీ డిస్కస్ అవుతున్నాయి సార్····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సెక్రటేరియట్‌లో మీటింగ్స్ జరుగుతున్నాయి – హోమీ యివ్వండి?····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమి చేద్దాము సభలో యిలా అలవాటు అయిపోయింది· నేను హోమీ యివ్వడం ఏమిటండి?····

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎస్·ఓ·సి విషయంలో చీఫ్ సెక్రటరీగారికి ఆదేశాలు యివ్వండి? ఇప్పటికే తారుమార్నెపోయింది· ప్రధానమంత్రికే మోసం చేస్తే ఎట్లా?····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాగ్జిమమ్ ఇంటరెస్ట్ చూపించాను· దయచేసి కోపరేట్ చేయండి···· Please co-operate in proceeding further.

శ్రీ వి· జగపతిరావు (కరీంనగర్):– అధ్యక్షా, 304 పర్మిట్ చేసినా, జీరో అవర్‌లో పర్మిట్ చేసినా అభ్యంతరం లేదు కాని – సమయం కాని సమయంలో మిస్‌క్యోట్ చేసుకుంటూ,

హ్మాకోర్టును మిస్‌క్వోట్ చేసుకుంటూ, ప్రధానమంత్రిగారు చెప్పింది కూడా మిస్‌క్వోట్ చేసుకుంటూ····

(ఇంటరప్షన్స్)

(బి·జె·పి· పార్టీ గౌరవ సభ్యులు నిలబడ్డారు)

హ్మాకోర్టు జడ్జిమెంటును మిస్‌క్వోట్ చేసుకుంటూ, ప్రధానమంత్రిగారికి ఆపాదిస్తూ, సంబంధం లేనటువంటి మంత్రిగారికి, నాకు సంబంధం లేదని చెప్పినా కూడా ఎన్‌వీరాన్‌మెంటుతో సంబంధం లేదు, దానికి సంబంధించిన ఎనిమల్ హౌస్‌బండరీ డిపార్ట్‌మెంటుతో సంబంధం లేదు, ఎలాంటి జోక్యం లేదు అని చెప్పినా కూడా పదే పదే మంత్రిగారు పేరు తీసుకుంటూ, అవకాశం వచ్చినప్పుడల్లా, దుమ్మెత్తిపోయడం – ప్రచారం చేయడం మంచిది కాదు· సభలో వుండె గౌరవ సభ్యులకు, మంత్రులకు గాని, గౌరవ మర్యాదలు వున్నాయి· కాని, మనకు వుండె హక్కులను ఉపయోగించి ప్రతివారిపై దుమ్మెత్తి పోయడం – దీనికి రాజకీయ రంగువేయడం సబబుగా లేదు· చర్చ పెట్టించండి పోయిన సషన్‌లో కూడా వచ్చింది· మంత్రులుగాని, సభ్యులుగాని, ఎవరు అయినా గాని అపవాదులు పెట్టి, పేపర్లకు ఎక్కి, వ్రాయించడం, యీ రకంగా సభ్యులు చేయడం మంచిది కాదు····

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– పేపర్లో అనేది మా పేపర్లు కావు· పేపర్లో వచ్చింది సార్···· జగపతిరావుగారు చెప్పినదాంతో యాక్సెప్టు చేస్తాము సార్· ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యీ రకంగా సభను సాగనివ్వరా?····

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– శ్రీ జగపతిరావుగారు అందులో కాంగ్రెసు సభ్యులకు చెప్పితే బాగుండేది· మీరు, మేము డిస్కషన్ కాదు; దుమ్ము మేము పోసుకోవడం కాదు· మీలో మీరే దుమ్ము పోసుకుంటారు· మీ పేపర్లే అవన్నీ···· జగపతిరావుగారు చదివిన పేపర్లే···· డాక్యుమెంట్సు – ఎవిడెన్సు వున్నాయి· మేము ఏదైనా ఒక ఎలిగేషన్ చేస్తే మేము దానికి ఖచ్చితంగా కట్టుబడి వున్నాము – తప్పుచేస్తే క్షమాపణ బేషరత్తుగా మంత్రిగారికి కాని, డిపార్ట్‌మెంటుకుగాని క్షమాపణ కోరడానికి సిద్ధంగా వున్నాం· క్లించింగ్ ఎవిడెన్సు ఉన్నది· 304 మండే ఇస్తున్నారు – దానికి ఒప్పుకుంటున్నాం· Everything is there. Why you are unnecessarily provoking?

(Interruptions)

చాలా యాక్టివ్‌గా వున్నారు· ఎన్·ఓ·సి· – సెకండుది యివ్వడానికి····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనేక దఫాలుగా చర్చకు వచ్చినా దాన్ని చర్చకు పెట్టుకుంటారు····, అడ్మిట్ చేశాను అయినప్పటికి యింటరెస్టు మాపిస్తున్నారు కాబట్టి మండేకు పోస్టు చేస్తాను·

శ్రీ ఎ· నరేంద్ర:– డెరెక్షన్ యివ్వండి?····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దివాకర్‌రెడ్డిగారూ, వారి అభిప్రాయాలను, ఫీలింగ్స్‌ను నోట్ చేసుకోండి····

(ఇంటరప్షన్స్)

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– ఎన్·ఓ·సి·ని ఉపసంహరించుకుంటామని చెప్పండి? లక్షలాది పశువులు కోయబోతున్నారు· As against the wishes of the people, as against sentiments of the people....

(Interruptions)

శ్రీ ఎ· నరేంద్ర:– మీరు చెప్పినట్లు సోమవారంనాడు డిస్కస్‌చేస్తాము····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నా రెస్పాక్షకు రావాలి····

శ్రీ ఎ· నరేంద్ర:– సోమవారమే, డిస్కస్ చేద్దాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈరోజు ఎలాచేయడానికి వల్ల కాదు·

శ్రీ ఎ· నరేంద్ర:– స్పీకర్‌గా తమరు వల్లకాదంటే ఎలా?

డాక్టర్ జి· చిన్నారెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా హృదయవిదారక పరిస్థితులను తమద్వారా సభ దృష్టికి తీసుకురావడానికి అనుమతించినందుకు మొట్టమొదటగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను·

(బి·జె·పి· గౌరవ సభ్యులనుండి తీవ్ర అంతరాయాలు)

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వున్నటువంటి వర్షాభావ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన శాసనసభ్యులందరూ, పార్టీలతో నిమిత్తం లేకుండా····

(ఇంటరప్షన్స్)

ఈ సమస్యను గురించి నోటీసు యిచ్చారు· అధ్యక్షా, తమరు దయతో అడ్మిట్ చేశారు· గతంలో రెండు సార్లు ఈ విషయంలో చర్చ జరగడానికి అవకాశం యిచ్చారు· కానీ తెలుగుదేశం పార్టీ వారు ప్రతి దినం ఈ సభను స్తాల్ చేయాలని, ఈ సభముందు వున్న నిర్దిష్ట కార్యక్రమం జరుగకుండా చేయాలనే ఉద్దేశంతో గొడవ చేయడంవల్ల, ఇంతక్రితం రెండుసార్లు పోస్ట్ చేసినప్పటికీ డిస్కస్ చేయలేకపోయాము· ఈనాడు అవకాశం కల్పిస్తామని తమరు నిన్న చెప్పి, అదే విధంగా ఈనాడు అవకాశం కల్పించారు· ఈనాడు యిక్కడున్న ఒకే ఒక ప్రతిపక్షం భారతీయ జనతాపార్టీ కూడా మాతో ఈ విషయం చర్చించడంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను· మా జిల్లా ప్రధాన సమస్య అయిన కరువు

పరిస్థితిని గురించి చర్చించడానికి దయలో తమరు అంగీకరించి, చర్చకు అవకాశం యివ్వ వలసిందిగా మనవిచేస్తున్నాను.

(అధ్యక్షా, అధ్యక్షా అంటూ టి.డి.పి. గౌరవ సభ్యులంతా నిలబడి గట్టిగా అనడం ప్రారంభించారు)

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, అనుమతించకపోతే సిగసనగా ఇలాగే నిలబడి వుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కొన్ని రాష్ట్రాల్లో మీ పార్టీ ప్రాధుర్యం కూడా చేస్తున్నది. అన్నీ తెలిసిన మీరే ఈ విధంగా చేస్తే, సభ ఎలా నడుస్తుంది?

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, మేము వోడియంలోకి రావడం లేదు. చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది మంది పద్ధతి కాదు. సభ రూల్సు ఎక్కడికక్కడ.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, తమరు సోమవారంనాడే అడ్మిట్ చేయండి. సోమవారమే చర్చ కొనసాగిస్తాము. అంతలోపలే ఎన్.ఓ.సి. పాస్ అయి పంపించే పరిస్థితి వుంది. ఎన్.ఓ.సి.ని తాత్కాలికంగా రెండు రోజులు ఆపండి. చర్చ తరువాత ఏమయినా చేసుకోనీయండి. అంతవరకు ఆపమని తమరు ప్రభుత్వానికి ఆదేశాలు యివ్వండి. రేపు అంతమాత్రం మా రెస్పాన్సిబిలిటీ లేకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కేస్ వినకుండా జడ్జిమెంట్ ఎప్పినట్లు, చర్చ వినకుండా ఆదేశాలు యివ్వమంటే ఎలా?

శ్రీ ఎ నరేంద్ర:– కొన్ని లక్షల పశువులు చనిపోతున్నాయి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ లోపలఏమైనా జరిగిపోతుందనా? ఒకవేళ జరిగిపోయిన. No heavens are falling. This is not the way to represent the matter.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మేము ఎక్కువేమీ అడగడం లేదు. చీఫ్ సెక్రటరీగారు సెకండ్ ఎన్.ఓ.సి. యిస్యూ చేస్తున్నారు. వాటిని కాపాడడం కోసం ఉత్తర్వులు జారీ చేయండి. సోమవారం వరకు కాపాడండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను ఎలా అపుతాను? అన్నీ తెలిసి నన్ను అపమంటారేమిటి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్జిక్యూటివ్‌కు నన్ను ఆదేశాలు యివ్వమంటారేమిటి? మీకు పరిస్థితి తెలుసు· సభ రూల్స్ తెలుసు· అన్నీ తెలిసి ఈ విధంగా ప్రవర్తించడం న్యాయం కాదు·

శ్రీ ఎ· నరేంద్ర:– మాకు తెలుసు కాబట్టి ఈ విధంగా నిలబడి వున్నాము· డెమోక్రసీ మీద విశ్వాసం వుంది కాబట్టి యిక్కడ నిలబడి వున్నాము· లేకపోతే పోడియం దగ్గరకు వచ్చే వారము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అక్కడ నిలబడి చేయంది ఏముంది? పోడియం ముందుకు రాక అడ్డం పడింది ఏముంది?

శ్రీ కె· ప్రభాకరరావు (అమలాపురం):– అధ్యక్షా, బ్లేమ్ అండ్ ఎగ్జేన్, ఏదైనా యిస్యూ వచ్చినప్పుడు వారు స్పీకర్‌ను, బిజినెస్ రూల్స్ ప్రకారం, ఫలానా రూల్స్ ప్రకారం చేయండని రిక్వస్ట్ చేయవలసి వుంటుంది· ఏ రూల్ ప్రకారం స్పీకర్‌గారు ప్రభుత్వానికి డైరెక్షన్ యివ్వాలో చెప్పమనండి· స్పెసిఫిక్‌గా చెప్పవలసి వుంటుంది· చాలా వేగ్‌గా డైరెక్షన్స్ యివ్వమంటే What is your competency?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఏ రూల్ ప్రకారం చర్చ అడిగారో చెప్పవలసిందిగా వారు అడిగారు· ఈ శాసనసభలో సభాపతిగారు నిన్న 304 క్రింద చర్చకు అనుమతి యిస్తాను అని చెప్పడం జరిగింది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు మిస్‌లీడ్ చేసిన దాని మీదట, మీ ఫాల్స్ స్టేట్‌మెంట్ మీద, ఇట్ యీజ్ ఆల్‌రెడీ అడ్మిటెడ్ అన్న దాని మీదట వారు అలా చేశారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మేము శాసనసభాపతిని మిస్‌లీడ్ చేయలేదు· ఒకవేళ మేము మిస్‌లీడ్ చేసినా It is the bounden duty of the Hon'ble Speaker to confirm the issue with the Secretary. The Secretary was there. Unfortunately the Speaker is in Delhi. He has assured in the House, because of the urgency of the matter, we said the Speaker had agreed for posting it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఛాంబర్స్‌లో చెప్పిన దానికి, హౌసీడింగ్స్‌కు తేడా వుంటుంది· There is no reasons behind your statement. There is no reasons behind your insistence.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, మా ముందు అడ్మిట్ చేసి 304ను టేబుల్ మీద పెట్టారు సర్· వారు రూల్ అడిగారు కాబట్టి చెప్పను· నిన్న చర్చ వచ్చింది కాబట్టి, ఈనాడు వస్తుందని ఆశించాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందులో రీజన్ లేదు. ఎంత ఆర్గ్యూచేసినా ప్రయోజనం లేదండీ.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– మంత్రిగారికి అన్నీ తెలుసు. సెకండ్ ఎన్.ఓ.సి. యివ్వబడదు అని చెప్పమనండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, వారు కూర్చుంటే సమాధానం చెబుతాను. ఈ యిస్యూలో చాలా హార్డ్ అయినాను. ముఖ్యమంత్రిగారిని సిన్న కోరాను, సమాధానం చెప్పండి. మీ సబ్జెక్టు అని. గౌరవ సభ్యులు ప్రత్యేకంగా నా మీద ఎటాక్ చేస్తున్నారు బయటా, లోపలా కూడా. నేను చాలా బాధపడి సిన్న ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరాను. ఎన్.ఓ.సి. ఫైనల్‌గా యిస్యూ చేస్తున్నారు ఈ రోజు, అంటే అది న్యాయం కాదు. ప్రొసీజర్, సిస్టం ప్రకారం చేయాలి కదా. ఈ రోజు వున్నపరిస్థితి ఫస్ట్ దాకా అట్లాగే వుండాలని కన్వే చేస్తాము. ఇప్పటి ఛీఫ్ సెక్రటరీ అప్పుడు ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీగా వుండేవారు. ఛీఫ్ సెక్రటరీని, నన్ను యిన్‌వాల్వ్ చేయడం న్యాయం కాదు. గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారు, నరేంద్రగారు, లోకాయుక్తకు యివ్వండి, జైలుకు పంపుతారు. స్పీకర్‌గారికి యివ్వండి, రాజీనామా పెడతాము. ఎటాక్ చేయడం, ప్రొసీజర్‌కు భిన్నంగా నడవడం న్యాయం కాదు. సోమవారం దాకా అని అన్నారు. ఫస్ట్‌దాకా ఈనాడు వున్న పరిస్థితి వుంటుందా అండీ? సీట్ దగ్గరకు వెళ్ళి డిస్కషన్ పెట్టించుకుంటే, గవర్నమెంట్ నుండి సమాధానం చెబుతాము అన్నాము. నా మీద ఎలిగేషన్స్ పెడుతున్నారు భావ్యం కాదు. ముఖ్యమంత్రిగారు చెప్పాలా, నేను చెప్పాలా అని అడిగాను. ఇంతకంటే జెంటిల్‌నెస్ ఏమయినా వుందా? రాజీనామా పెట్టి పొమ్మంటే పోతాము. మా కొలువు యింకా రెండు రోజులు వుందండీ. ఎందుకు యిలా చేస్తారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, నేను యిండస్ట్రీస్ మినిస్టర్‌ను అయినా నాదగ్గర కాగితం లేదు. విద్యాసాగరరావుగారి పొజిషన్‌లో అన్నీ కాగితాలు వున్నా, యింకా చర్చ ఎందుకు? డిస్కషన్ ఎందుకు? ఇప్పుడు బ్రేండింగ్ కాలేదు కానీ కాగితాలు రెడీగా వున్నాయి. ఇంకా రిపోర్టు, చర్చ ఎందుకు? వారి దగ్గర అన్నీ వున్నాయి. మమ్మల్ని మళ్ళీ వేయకండి. హౌస్‌లో వున్నాము. నీతిగా బ్రతుకుదామని అనుకుంటున్నాము. రోజూ హౌస్‌లో ఒకరి మీద ఒకరు ఎలిగేషన్స్, చర్చలు నడుస్తున్నాయి. నేను హార్డ్ అయినాను. పేపర్లో రావడం, సంబంధంలేనివి మీద పడితే ఎలా తప్పించుకోవాలో అర్థం కావడం లేదు. చర్చించండి. ప్రభుత్వం పోదు. మాకు డెమోక్రసీ పైన విశ్వాసం వుంది. అసెంబ్లీని చక్కగా నడపండి.

(ఇంటరప్షన్స్)

వుండవయ్యా (శ్రీ ఎ. నరేంద్రను ఉద్దేశించి) నెలరోజులు అసెంబ్లీ నడవనిచ్చారా? మెయిన్ అపోజిషన్ బీజినెస్ నడపనివ్వలేదు. బీజినెస్ రెగ్యులర్‌గా నడవనీస్తే యిట్లాంటి
12-00 304లు చాలా ఎలొచేసే వారము. మేము ఇంత కోఆపరేట్ చేసినా, స్క్రిప్ట్స్ పెట్టిడామా?
మ. మాకు డబ్బు అవసరం, వారికి డబ్బు అవసరం లేదు అన్నట్లు మళ్ళీ చేయడం న్యాయమా?

శ్రీ ఎం. ఓంకార్:- ఇది జీరో అవర్ కాదు. ఒక్క విషయం మనవిచేస్తాను. నిన్ననే వరంగల్ జిల్లాలో ఘనపూర్ గ్రామంలో పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్బెట్స్ మందుపాతరలు పెట్టిన సందర్భంగా 13 మంది చనిపోయారు. మరొక 12 మంది వరకూ తీవ్రంగా ఉండి, ప్రమాద పరిస్థితులలో ఉన్నారు. 304 రూల్ క్రింద నోటీసు ఇచ్చాను. అంతకుముందు ఈ రాష్ట్రంలో నక్సల్బెట్ల విషయంలో ఇస్తే, హోం మంత్రిగారు చర్చకు ఒప్పుకున్నారు. దురదృష్టవశాత్తు చర్చ జరగలేదు. జరుగుతుందనే నమ్మకం లేదు. శాంతిభద్రతల క్షీణత, పీపుల్స్ వార్ గ్రూప్ చర్యల వల్ల పోలీసులు, రాజకీయ నాయకులు నష్టపడుతున్నారు, హత్యలు జరుగుతున్నాయి. దీని మీద సోమవారం నాడయినా ప్రకటన ఇచ్చే ఏర్పాటు చెయ్యాలి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- సోమవారం స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ రోజే చెయ్యమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సోమవారం చేస్తామన్నారు కదా? చిన్నారెడ్డిగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చిన్నారెడ్డిగారు సాయంత్రం వరకూ మాట్లాడినా వింటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక ఎజెండా లేదు, ప్రొసీజర్ లేదు. ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఏవిధంగా చెబితే అట్లా చేస్తాము. చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ ప్రకటన చేస్తారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఈ ఇన్సిడెంట్ మీదనే చెప్పమంటే ఇప్పుడే చెబుతాను. మొత్తం పరిస్థితి మీద అంటే మండే చెబుతాను.

శ్రీ ఎం. ఓంకార్:- సోమవారంనాడు మొత్తం సమస్య మీద చెప్పమనండి.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు

(1) మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి

డాక్టర్ డి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాత వర్షాభావ పరిస్థితుల వల్ల ఏర్పడినటువంటి దయనీయ స్థితిని తమద్వారా ఈ సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తేసుకువచ్చే అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. ఈ జిల్లా శాసన సభ్యులందరూ పార్టీల ప్రమేయం లేకుండా ఒక నెల రోజుల క్రితం రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చారు. తమరు అంగీకరించి దానిని అడ్మిట్ చేసినా, గతంలో మూడుసార్లు చర్చ వాయిదా పడింది. దురదృష్టవశాత్తు ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ వారు ప్రతిరోజు సభా కార్యక్రమాలలో....

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు : (1) మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ విషయం వద్దు. వారు ఇప్పుడు సభలో లేరు. నష్టం కలిగింది, నిజమే. పాయింట్‌కు రండి.

డాక్టర్ కె. చిన్నారెడ్డి:- ఈ రోజున అవకాశం వస్తే ఉన్న బి.జె.పి. ప్రతిపక్షం అడ్డం చెప్పడం న్యాయం కాదు. మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో రాష్ట్రంలో రెండవ స్థానంలో వుంది. కానీ దీనతనంలో అన్నిటి కంటే ముందు ఉంది. అక్షరాస్యత విషయంలో అట్టడుగున ఉన్న జిల్లా ఇది. ఈ జిల్లాలో ఈ సంవత్సరం నైరుతీ ఋతుపవనాలు తక్కువగా వున్నాయి. ఈ జిల్లాలో ఎప్పుడూ మే నెల రెండు, మూడు వారాలలో నైరుతీ ఋతుపవనాలు వస్తాయి. ఈ సారి జూన్ 18న ప్రవేశించాయి. ఒకసారి ఈ సంవత్సరం కురిసిన వర్షపాతం చూస్తే, కరువు పరిస్థితి తెలుస్తుంది. మే నెలలో వర్షాలు రాలేదు ఏవరేజ్ రెయిన్‌ఫాల్ 92.3 మి.మీ. ఈ సంవత్సరం ఉంది. అదే 1991-92లో 221.9 మి మీ. ఉంది. ఈ సంవత్సరం జూన్ నెలలో 42.0 మీ.మీ. నమోదయింది. ఏవరేజ్ (-) 54.3 శాతం. ఇది కూడా కంటిన్యుయెస్‌గా లేకుండా మధ్యలో గ్యాప్‌తో వర్షం రావడంవల్ల మొలకెత్తిన పిత్తనాలు కూడా ఎండిపోయాయి. ఏవరేజ్ రెయిన్‌ఫాల్ జూలైలో 178 ఎం.ఎం. ఉంటే 1991-92లో 196 ఎం.ఎం. ఉంది. ఈ సంవత్సరం కేవలం 109 ఎం.ఎం. మాత్రమే నమోదయింది. గత సంవత్సరం ఏవరేజ్‌తో చూస్తే (-) 38 8 శాతం ఉన్నట్లు లెక్కలో 162 ఎం ఎం మామూలు వర్షపాతం అయితే, ఆగస్టులో కొంతవరకూ బాగానే ఉంది. 1991-92లో ఆగస్టులో 110 మీ.మీ. అయితే 1992-93లో 156 మీ మీ ఉంది కానీ దురదృష్ట వశాత్తు సెప్టెంబరు ఆఖరులో అతి తక్కువ వర్షపాతం ఉంది సెప్టెంబరు మాసంలో పసువి కాలంలాగా ఉంది. దీనివల్ల ఉన్న క్రాప్స్ కూడా ఎండిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. సంవత్సరానికి ఇంచుమించు 7.02 లక్షల హెక్టార్లలో మొట్టమొదటి పిత్తనాలు నాటవలసి ఉంది. వర్షపాతంపై ఆధారపడిన పిస్కీగ్రం 7 లక్షల హెక్టార్లు ఉంది. కేవలం ఈ సంవత్సరం 4.32 లక్షల హెక్టార్లలో మాత్రమే పిత్తనాలు వేశారు వరికి 92 వేల హెక్టార్లకు సాగుబడి ఉంటే, 33 వేల హెక్టార్లలో మాత్రమే నాట్ల కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వము ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా త్రాగేనీటికి సమస్య లేదు. పశుగ్రాసం విసయానికి వస్తే రైతుల వద్ద ఎండుగడ్డి మిగలలేదు అన్నారు. అయినా పశువులను అమ్ముకునే దురవస్థ లేదన్నారు. ఇది తప్పుడు సమాచారం. త్రాగేనీటి కొరత ఉంది. గత సంవత్సరం రూ. 50 లక్షలు ఇందుకు ఇచ్చామన్నారు. బోర్‌వెల్స్ ఇంతకుముందున్నవే వాడుతున్నారు. క్రొత్తగా ఈ జిల్లాలో వెయ్యలేదు. పశువులను మేపుకోడానికి సౌకర్యం ఉందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కర్నూలు నుంచి అలంపూర్ మీదుగా నేషనల్ హైవే పోతుంది. అక్కడనుంచి వెడుతుంటే ప్రతిరోజు ఎన్నో పశువులను హైదరాబాదుకు తీసుకు పోవడం కనిపిస్తుంది. కూలీల పరిస్థితి బాగా లేదు. 6,16,000 మంది వ్యవసాయ కూలీలున్నారు. వర్షాభావం వల్ల 4,13,000 మంది వ్యవసాయ కూలీలు వలసపోతున్నారు. 2.10 ఇంచుమించు 60 శాతం మంది వ్యవసాయ కూలీలు జిల్లాను వదిలిపెట్టి పోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదే విధంగా 3 లక్షల 73 వేల మంది సన్నకారు రైతులున్నారు. 4 లక్షలా 34 వేల మంది చిన్నకారు రైతులున్నారు. వారందరిలో కూడా 2 లక్షల 29 వేల

సన్నకారు రైతులు, 2 లక్షల 53 వేల చిన్నకారు రైతులు ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల బాగా ఎఫెక్టు అయ్యారు. జిల్లా యంత్రాంగం ఈ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకుని రూ. 16 లక్షల తాత్కాలిక సహాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి ఇదివరకే నివేదిక పంపించడం జరిగింది. కానీ ప్రభుత్వ ఈనాడు నిమ్మకు నీరెత్తినట్లుగా ఎలాంటి సహాయం అందించడం లేదు. ఈనాడు జిల్లాలో ప్రతిపక్ష పార్టీ నాయకులు సభలు పెట్టి మీ జిల్లాలో ఉన్న శాసన సభ్యులు కానీ మీ జిల్లా నుంచి మీరు పంపించిన మంత్రులు కానీ ఈ జిల్లా అభివృద్ధి పడాలని ఎవరూ మాట్లాడడం లేదు. వారు ఇక్కడకు వస్తే వెలివేయండి సోషల్ బాయ్‌కాట్ చేయండని సినాదాలు ఇస్తున్నారు. దీనిని దృష్టిలోపెట్టుకుని మా ఆవేదనను మీ దృష్టికి తెస్తున్నాను. తమరు ఈ ప్రభుత్వానికి సరయిన డైరెక్షన్ ఇచ్చి తక్షణమే సహాయం అదించేలా చేయాలని కోరుతున్నాను. ఈనాడు రాయలసీమలో ఉన్న అనంతపురం జిల్లా అతి తక్కువ వర్షపాతం నమోదయిన జిల్లా ఈ రాష్ట్రంలో రెండవ అతి తక్కువ వర్షపాతం నమోదయిన జిల్లా మహబూబ్‌నగర్. అనంతపురం జిల్లాకు రాష్ట్రప్రభుత్వం తరఫున శాశ్వత ప్రణాళికలు ఏర్పాటుచేసి ఇంచుమించు రూ. 1000 కోట్లు ప్రణాళిక కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. అటువంటి ప్రణాళిక మహబూబ్‌నగర్ జిల్లాకు ఎందుకు చేపట్టడం లేదు? ప్రతి 4, 5 సంవత్సరాలకు ఈ కరువు వస్తున్నది. శాశ్వత ప్రాతిపదిక ప్లాన తేసుకోకపోతే ఈ జిల్లా కొంత కాలానికే ఎడారిగా మారుతుంది. ముఖ్యంగా జిల్లాలో అడవులతో కప్పబడిన శాతం చూస్తేకేవలం 16 శాతం మాత్రమే. జియోగ్రాఫికల్ ఏరియా అడవులతో కప్పబడి ఉంది. ప్రాసర్ ఎకలాజికల్ బ్యాలెన్స్ ఉంటే జియోగ్రాఫికల్ ఏరియా 1/3 33 శాతం కంపల్సరీగా అడవులతో కప్పబడి ఉండాలి. ఇలాంటి విషయాలలో శాశ్వత ప్రాతిపదికప్లాన చెక్‌డ్యామ్స్ పర్‌క్యులేషన్ ట్యాంక్స్ గాంటివి చేసుకోకపోతే ఈ జిల్లా అతి త్వరలోనే అనంతపురం కన్నా మొదలే అడవిగా మారే ప్రమాదం వుంది. ఈ జిల్లాలో ఉన్న రైతు కూలీలు, వ్యవసాయ కూలీలకు ఎలాంటి పని దొరకకుండా పోతుంది. వారంతా వలస పోతున్నారు. పాలమూర్ లేబర్ అంటే దేశంలో ఎంతో ప్రసిద్ధి ఉంది. ఇటుంటి రైతు కూలీలు వలస పోకుండా మీరు తక్షణమే మా సహాయానికి రావాలని కోరుతున్నాను. రెవిన్యూ శాఖామాత్యులకు మనవిచేసేది తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి. జిల్లాలో ఉన్న కరువు పరిస్థితులను అర్థం చేసుకోండి. మీరు ఒకసారి ఆ జిల్లాను సందర్శించడం జరిగింది. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు పూర్తిగా చేయి దాటిపోయాయి అని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రారావు (కొల్హాపూర్):- అధ్యక్షా, అదృష్టం. కనీసం ఈరోజు అయినా మాకు ఈ అవకాశం ఇచ్చారు. కానీ ఎవరితో చెప్పుకోవాలి? ఎవరు మాకు తీర్చే వారు? ఎవరికి వినిపించాలి ఈ గోడు? అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వపక్షాన ఎవరయినా మాకు హామీ ఇచ్చేదానికి ఈరోజు సిద్ధంగా ఉన్నారా? లేక హామీ ఇచ్చినా నిలబడడానికి సిద్ధంగా ఉన్నారా? ఏది ఎమయినా కానీ అవకాశం వచ్చింది కనుక ఏదో మా గోడు కాస్త వినిపించక తప్పదు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు : (1) మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, సభ్యుడు అధికార ప్రభుత్వం లేదని ఎవరికి వినిపించుకోవాలని తన గోడు చెప్పుకుంటున్నా మీరు కూడా నిశ్చలంగా, ఉంటే ఎలా?

ఛైర్మన్:– ప్రభుత్వం లేదనడం లేదు. ఎవరికి వినిపించుకోవాలంటున్నారు.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– ఆ వైపు స్పందించే వారు లేరు. వారి అభిప్రాయం వినడానికి మేము సిద్ధంగా ఉన్నాము. 4 గోడలకూ వినిపించాలి. మేము ఉన్నాము మహబూబ్‌నగర్ సమస్య పరిష్కరించడానికి అని ధైర్యంగా చెప్పడానికి ఎవరూ సిద్ధంగా లేరా?

శ్రీ కె. రామచంద్రారావు:– ప్రభుత్వం లేదనడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా కరువు గురించి ఈ రోజు చెప్పడమే కాదు ఇంతకు ముందు కూడా కరువుతో కూడిన జిల్లా అన్నది మాత్రం వాస్తవమయినది. ఎప్పటినుంచో అడుగుతున్నాము. రాజకీయాలతో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటినుంచీ సమితి అధ్యక్షులుగా సర్పంచ్‌గా, శాసన సభ్యుడిగా అయినప్పటినుంచీ కూడా మహబూబ్‌నగర్ జిల్లా ఎప్పటికీ శాశ్వతంగా కరువు కాటకానికి కూడుకున్నది, శాశ్వతమయిన కరువు నివారణ పనులు చేపట్టమని వేడుకుంటూ, బ్రతిమాలుకుంటూ వచ్చాము. కాళ్లకు బలపాలు కట్టుకుని ప్రభుత్వ యంత్రాంగం చుట్టూ తిరుగుతూ వచ్చాము. ఇప్పటికీ శాశ్వత కరువు నివారణ పనులు చేపట్టకపోగా ఈ సంవత్సరం మొదటినుంచీ కూడా కరువుతో కూడుకున్నది. వేసిన పైరులు ఎండిపోయాయి. మెట్ట పైరులు ఎండిపోవడమే కాకుండా వరి పొలాల్లో వేయడానికి వీలు లేకుండా పోయింది. అక్కడున్న రైతు కూలీలే కాకుండా రైతులుకూడా వలసపోతున్నారు. వలస పోవడమే కాకుండా వాళ్లు కూడా కూలీలుగా మారిపోతున్నారని చెబుతూ వచ్చాము. ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. కరువు నివారణ గురించి ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. తాత్కాలిక చర్యలు అంటూ చేసిన పాపాన పోలేదు. ఏ మాత్రం నిధులు విడుదల చేయలేదు. కరువు కాళ్లకు గజ్జలు కట్టుకుని కరాళ నృత్యం చేస్తున్నది. ప్రభుత్వానికి మేము నివేదిస్తూ వచ్చాము. ప్లానింగు బోర్డు సమావేశాలలో తీర్మానాలు చేస్తే అప్పటికే వారు రాకపోగా వచ్చిన అధికారులు ఎవరయినా ఉంటే ఈ రకమయిన తప్పుడు సమాచారం అందిస్తే మేము ఏమనుకోవాలి? మాకున్న దానిని ఏరకంగా నివేదించాలి? అక్కడ మంచినీటి కొరత లేదంటున్నారు. త్రాగునీటి కొరత లేకపోతే గ్రామాలలో ఉన్న వాళ్లు వేరే గ్రామాలకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే దుర్భర పరిస్థితి ఎందుకు వస్తుంది? త్రాగునీటి కొరతలేదని ప్రభుత్వం ఈ రకంగా సమాచారం ఇచ్చి హౌస్‌ని మిస్ గైడ్ చేస్తున్నారు. యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా మా వైపు చూస్తున్నదో ఎంత నిరాశక్తితో ఉన్నదో తమరిద్వారా మనవి చేస్తున్నాను. ఏదో అవకాశం వచ్చిందని చెప్పుకోవడం తప్ప మాకు దాని ఫలితం ఈరోజే వస్తుందన్న ఆశలేదు. చిన్నారెడ్డిగారు ఫిగర్స్ చెప్పారు. నేను ఆ ఫిగర్స్‌లోకి పోకుండా కనీసం మీరయినా ప్రభుత్వ అధికారులకు, తత్ సంబంధమయిన మంత్రిగార్కికి తెలియచేసే వారేమయినా స్పందించి చేయగలిగితే రెండు రోజులలో ఈ ఫస్ట్‌లోగా ఈ జిల్లాను కరువు

జిల్లాగా ప్రకటించాలని, ఆ ఏర్పాటుచేయవలసిందిగా వారితో మనవిచేస్తున్నాను. ఈ రకమయిన తప్పుడు సమాచారం ఇచ్చిన వాళ్లను నమ్మవద్దనీ ముఖ్యమంత్రిగారి చెన, వత్తిడి తెచ్చి ఈరోజో, రేపో కరువు జిల్లాగా ప్రకటన చేయవలసిందిగా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు కూడా అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- మీకు కూడా దొరుకుతుంది. మనం ఒక ప్రొసీజర్ పెట్టుకున్నాము. ప్రతి వాళ్లూ 304 ఇచ్చామని రాలేదని అడిగితే బ్యాడ్ ప్రిసిడెంట్ అవుతుంది. మళ్లీ ఇదే ప్రశ్న రేపు మీకు ఉత్పన్నం అవుతుంది. కాబట్టి మంత్రిగారి సమాధానం అయిన తరువాత మాట్లాడండి.

శ్రీ డి. కిరణ్ కుమార్ (అచ్చంపేట):- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కరువు పరిస్థితులు తీవ్రంగా ఉందన్న విషయం ఇప్పుడే ఈ సంవత్సరమే చెప్పింది కాదు. దాదాపు 4, 5 సంవత్సరాల నుంచీ పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్న విషయం మీకు తెలుసు. 4, 5 సంవత్సరాల నుంచీ కూడా వరుసగా ప్రభుత్వానికి చెబుతున్నాము. ఒక సంవత్సరానికి ఇంకొక సంవత్సరానికి కంపేర్ చేసుకుంటూ చూసినట్లయితే గత సంవత్సరం కంటే కూడా ఇప్పుడు ఇంకా పెరిగింది. పోయిన సారి కూడా ఇక్కడ మాట్లాడుతూ కరువు జిల్లాగా డిక్లేర్ చేసి సహాయక చర్యలు చేపట్టాలని చెప్పినప్పుడు ప్రభుత్వం సరిగా స్పందించక ముఖ్యంగా అక్కడి పరిస్థితులను అంచనా వేసి సరయిన సహాయక చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా ఉంది. దానికి తోడు ఇప్పుడు చూసినట్లయితే ఇంకా కరువు పరిస్థితి ఏర్పడి 12
గత సంవత్సరం ఏవయితే పంటలు వేసామో మెట్ట వరి ఈసారి దానిలో సగం కూడా మ
వేసుకోలేని దర్భర పరిస్థితి ఏర్పడింది. మంచినీటి సమస్య గ్రామాలలో ఎన్నో సంవత్సరాల నుంచీ పి.డబ్ల్యు. స్కీమ్స్ ఏ.ఆర్.డబ్ల్యు. స్కీమ్స్ ఏవి కూడా పూర్తిచేయలేని పరిస్థితి వుంది. మంచినీటి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పశువులకు మేత లేక ఈసారి హైదరాబాదు పశు వధశాలకు తరలిస్తున్నారని, నాకంటే ముందే మాట్లాడిన మిత్రులు చెప్పారు. అధ్యక్షా, మీకు తెలుసు తెలంగాణాలో మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో చాలా పెద్దది. అంతేకాదు దరిద్రంలో కూడా పెద్దదే. అక్కడ ఉండే లేబర్ సామాన్య పరిస్థితులు ఉన్నప్పుడు కూడా కరువులేని పరిస్థితులు ఉన్నప్పుడు కూడా అక్కడక్కడ ప్యాకెక్కులు కట్టడానికి వెళ్లి పాలమూర్ లేబర్‌గా పేరుపొంది వాళ్లు ప్యాకెక్కులు నిర్మించి పొట్టనింపుకునే పరిస్థితి ఉంది. ఇవ్వాళ అనేకమంది హైదరాబాదులో ఏ అడ్డా చూసినా పాలమూరు లేబర్ కనిపిస్తుంటారు. అంతేకాక పాలమూరు లేబర్ హైదరాబాదే కాక బొంబాయి కూడా కొన్ని వేల మంది మహబూబ్‌నగర్ నుంచీ వలస పెళుతున్నారు. హైదరాబాదులో చూసినా, బొంబాయిలో చూసినా వాళ్లే. ఆధారాలు కూడా వున్నాయి. వాళ్లకు సరయిన ఉపాధి కల్పించమని ఎన్నోసార్లు చెప్పినా ఈ ప్రభుత్వం స్పందించకుండా పోయింది. వారికి కావలసిన ఉపాధి కార్యక్రమాలు చేయలేని పరిస్థితిలో వుంది. ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి వారికి

కావలసిన ఉపాధి అవకాశాలు చేయవలసిన అవసరం ఉంది. ఈ జిల్లా దరిద్రంలో కూడా పెద్దది. ఆకలి చావులు కూడా అక్కడ జరిగిన విషయం ఈ సందర్భంగా మళ్లీ మీద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఇప్పటికే ఈ లేబర్ చిన్న పిల్లలు ఉంటే తీసుకుపోతున్నారు. ముసలి, ముతకా ఉంటే పిడివిపెట్టి పోతున్నారు. వీళ్లకు పని దొరికి 4 పైసలు సంపాదిస్తే అవి ఇంటికి పంపితే తప్ప వీళ్లు భోజనం చేయడానికి వీలులేదు. దుర్భర పరిస్థితిలో ఆకలి చావులు మళ్లీ ఒకసారి సంభవించడానికి కావలసిన పరిస్థితులు మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నాయి. ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో, ఆ కార్యక్రమం ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. అక్కడక్కడా ఆకలి చావులు సంభవించినా ఆశ్చర్యపడనక్కరలేదు. ప్రభుత్వానికి ఇంతకు ముందు కూడా విజ్ఞప్తి చేసాము. వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలి. ఇకపోతే మేము ఎప్పుడు చెప్పినా సహాయక చర్యలు అందిస్తామని చెప్పడం కంటి తుడుపు కోసం ఎంతో కొంత అందించడం అది సక్రమంగా సరిపోక పోవడం ఉంది. కరువు కాటకాలు నివారించడానికి లాంగ్‌రన్ ప్లాన్స్ లేకపోతే శాశ్వతంగా కరువు ఏర్పడుతుంది. కరువు నివారణకు కావలసిన కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరం ఉంది. అక్కడ ప్రాజెక్టులు కొన్ని పెండింగులో ఉన్నాయి. భీమా ప్రాజెక్టు ఉంది. జూరాల ప్రాజెక్టు ఉంది. ఇవి కంప్లీట్ అయితే 7 లక్షల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం తక్కిన ఎత్తిపోతల పథకాలు ఏవయితే ఉన్నాయో వాటికి ఒక ఆఫీసు పెట్టుకుని సర్వే చేయిస్తామంటున్నారు. కానీ ఇంజనీర్ల అభిప్రాయం ప్రకారం అక్కడ ఉండే పరిస్థితి ప్రకారం ఎత్తు పల్లాలు చూసినట్లయితే ఏమాత్రం టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న వాళ్లు కూడా ఇది మూడు సంవత్సరాల నుంచే కార్యక్రమం జరుగుతోంది. దీని గురించి బడ్జెట్‌లో కూడా ప్రస్తావన తేవడం జరిగింది. కానీ ఇది పొలిటికల్ స్లోగన్‌గా మిగిలి పోతుందేమోనని జిల్లా ప్రజలు భయపడుతున్నారు. సక్రమమయిన పరిస్థితిలో ఎస్టిమేట్ చేయడం లేదు. టెక్నికల్‌గా రిపోర్టు రావడం లేదు. దానికి కావలసిన నిధులు సమకూర్చుకోవడం లేదు. కరువు వచ్చినప్పుడు మాట్లాడుతున్నాము. కానీ శాశ్వతంగా కరువును ఎదుర్కోవడానికి కావలసిన పరిస్థితులు కల్పించడం లేదు. ఎన్నోసార్లు అడుగుతున్నాము. అడిగినప్పుడు మొక్కులు చెల్లించుకోవడానికో, మొహమాటానికో ఏదోకొంత ఇచ్చేసి కరువు అయిపోయిందని చేతులు దులుపుకునే పరిస్థితి ఉండడం మంచిది కాదు. అందుకని ఈ పరిస్థితులు ఎదుర్కోవడానికి ప్రభుత్వం స్పందించి ముఖ్యంగా తాత్కాలిక సహాయం అందించడమే కాక లేబర్ వలస పోతున్న వారిని ఆపుదల చేయాలని కోరుతున్నాను. మంచినీటి సమస్య తీర్చడానికి, పశుగ్రాసం కోసం కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– రెండు నిముషాల కన్నా ఎక్కువ సమయం తీసుకోను. అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్:- మంత్రిగారి రిప్లయి అయిన తరువాత మొదట క్లారిఫికేషన్‌కు మీకే ఇస్తాను. ఛాన్స్ వస్తుంది. ప్రొసీజర్ మీకు తెలుసు. ఇప్పుడు మీకిస్తే 304 నిబంధనలో ప్రతి వాళ్ళూ మాకు అవకాశం కావాలంటారు. మీకు క్లారిఫికేషన్‌కు మొట్టమొదటి అవకాశం ఇస్తాను. మీరు కోఆపరేట్ చేయండి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- జిల్లా ప్రజలు నా దృష్టికి తెచ్చిన సమస్యలు ఉన్నాయి. ఇక్కడ చెప్పకపోతే వారు తప్పు పడతారు.

ఛైర్మన్:- అలాంటప్పుడు నోటీసు ఎందుకు ఇవ్వలేదు? ఇంటరెస్టింగ్‌గా ఉన్నప్పుడు నోటీసు ఇస్తే పేరు యాడ్ అయివుండేది. రూల్స్ మీకు తెలుసు. అపోజిషన్ పార్టీలో ఉండే మీరు ఎన్నోసార్లు 304 మీద మాట్లాడుతుంటే మీరే పేరు లేదని చెప్పారు

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లా సమస్య వస్తుంది కనుక నేను మాట్లాడాలనుకుంటున్నాను.

ఛైర్మన్:- ఫస్ట్ క్లారిఫికేషన్‌కు మీకే అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడుదురు కాని.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- క్లారిఫికేషన్ కాదు. ఒక్క నిముషంలో పూర్తి చేస్తాను. మహబూబ్‌నగర్ జిల్లానే కాకుండా ఇంకా కరువు జిల్లాలున్నాయి. వాటన్నిటికే పోకుండా మహబూబ్‌నగర్ జిల్లా గురించి చెబుతాను. మహబూబ్‌నగర్ జిల్లాలో విశేషం ఏమంటే వర్షం పడదు కానీ నదులు పొంగుతాయి. నీళ్ళు కనుచూపుమేర కనపడుతుంగి కానీ ఒక్క మక్క నీరు కూడా పొలానికి వాడుకోలేని పరిస్థితి. శ్రీశైలం ప్రాజెక్టు ఉంది. ఫుల్‌డ్యామ్ ఉంటుంది. కృష్ణా పుష్కరాలకు స్నానం చేయడానికి ఉంటుంది కర్నాటక, మహారాష్ట్రాలలో వర్షాలు కురిస్తే కృష్ణా, తుంగభద్ర పొంగుతాయి. ఈ సుబ్బారెడ్డిగారే అనంతపురం జిల్లా కన్నా మహబూబ్‌నగర్ జిల్లా వరస్ట్‌గా ఉందనీ ఒప్పుకున్నాయి. మామూలుగా సౌత్, వెస్ట్ మాన్సూన్ ఉంటుంది. ఆ మాన్సూన్ టోటల్‌గా ఫెయిల్యూర్ అయింది. ఈ మేలో కొద్దిగా వర్షాలు పడితే కొంత మెట్ట పైరులు వేయడం జరిగింది. కానీ ప్రతి నెలలో డిఫిసెట్ రెయిన్ ఉంది. దానివల్ల కొరత వచ్చింది. మొన్న ఆగస్టులో కొద్దిగా వర్షంపడితే కొంచెం పచ్చగా వచ్చింది. మంత్రిగారు వచ్చి వెళ్ళిన 10 రోజులకు వర్షాలు పడడం వల్ల మళ్ళీ బాగుపడుతుందనుకున్నాము. సెప్టెంబరులో వర్షం లేదు. తగలబెట్టే పరిస్థితులు వున్నాయి. ఈనాడు పూర్తిగా ఎండిపోతున్నాయి. 7 లక్షల ఎకరాలలో మెట్ట పైర్లు వేయవలసి ఉంటే [illegible] కూడా ఎండిపోయింది. పెద్ద సోర్సెస్, మైనర్ ఇరిగేషన్ క్రింద 654 ఉన్నాయి. అందులో పి.డబ్ల్యు.డి. కంట్రోలులో ఉన్నాయి. దాని క్రింద 1,47,330 ఎకరాలు ఉండగా ఒక్క సోర్సుకు కూడా వాటర్ రాలేదు. అదే విధంగా మీడియం ప్రాజెక్టులు రెండు వున్నాయి. ఒక దాని క్రింద 12 వేలు, ఇంకొకదానిక క్రింద 4,200 ఎకరాలు ఉంటే దానికి ఒక్క చుక్క నీరు

రాలేదు. అదే విధంగా 5,692 నోర్మ్స్ పంచాయతీ రాజ్ కంట్రోల్‌లో ఉంటే దాని క్రింద 97,173 ఎకరాలు ఉంటే ఒక్క దానికి కూడా వాటర్ రాలేదు. ఇంతలో ఫ్లడ్స్ వచ్చినప్పుడు 237 నోర్మ్స్‌లు బ్రీచ్ అయ్యాయి. బ్రీచెస్ ఫిలప్ చేయడానికి, మరమత్తు చేయడానికి రూ. 108 లక్షల రిక్వైర్‌మెంట్ ఉంటే ప్రతిసంవత్సరం రూ. 4 లక్షలు ఇస్తున్నారు. ఈ విధంగా అయితే ఈ బ్రీచెస్ ఫిలప్ చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? డ్రాట్ డిస్ట్రిక్ట్‌ను ఏ విధంగా ఆదుకుంటున్నారో చెప్పడానికే నా ప్రయత్నం. మీగతా మిత్రులందరూ చెప్పారు. లేబర్ విషయంలో. మైగ్రేషన్ జరుగుతోంది. తాత్కాలిక మెజర్స్ వేస్తున్నారు. రూప అయినప్పుడు బావులు తవ్వినట్లుగా చేస్తున్నారు. పర్మనెంట్ మెజర్స్ తీసుకోండి. జూరాలను కంప్లీట్ చేయండి. ఆర్.డి.ఎస్. వాటర్ రావడం లేదు. అపవాదు ఏదయితే ఉన్నదో కె.సి. కెనాల్ మీద పెడుతున్నారు. కె.సి కెనాల్‌లో వాటర్ లేనప్పుడు షట్టర్స్ పగులగొట్టి నీళ్లు తీసుకుపోయే పరిస్థితి ఉంది. ఆర్ డి.ఎస్. ఏదయితే ఉన్నదో ఆలంపూర్ మేజర్ ఇరిగేషన్ నోర్మ్స్ దానిని తన్నుకుపోవడం సబబుగా లేదు. ప్రాంతీయ విభేదాలకు దారితీసే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తపడండి. ఎక్స్‌పర్ట్ కమిటీ కూర్చుని నిర్ణయం చేయడం జరిగింది. షట్టర్స్ మూసేయాలన్నారు. అదే విధంగా ఏదయితే డ్రింకింగ్ వాటర్ మంత్రాలయానికి ఇవ్వాలో దీని విషయంలో కూడా షట్టర్స్ వేయడం మంచిదని చెప్పడం జరిగింది. ఇంతవరకూ వాటి మీద చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో వచ్చి చూసారు. కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వీటి విషయంలో తాత్కాలిక మెజర్స్ కాకుండా పర్మనెంట్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం ఉంది. లేబర్ మైగ్రేషన్ అవుతోంది. పట్టణాలకు పోతున్నారు. అందువల్ల అక్కడ కూడా డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ వస్తున్నది. మామూలుగా పాలమూర్ లేబర్ హైదరాబాదు బొంబాయి వలస పోతున్నారు. అందువల్ల ఈ పాలమూర్ లేబర్‌ను పట్టణాల నుంచే ఖాళీ చేయిస్తున్నారు ఇటువంటి పరిస్థితులలో లేబర్‌కు పనిలేకుండా గ్రామాలలో ఉండే పరిస్థితి వస్తున్నది. తక్షణమే పనులు తీసుకోండి. రోడ్ వర్క్స్ చేపట్టండి. ఇమీడియట్‌గా బడ్జెటు ఎలోకేట్‌చేసి ఏ రకమయిన పనులయినా తీసుకుని కరువు పరిస్థితులను నివారించండి. ఫామిన్ కోడ్ ప్రకారం జిల్లా మొత్తాన్ని కరువు
12.50 ప్రాంతంగా పరిగణించండి. కనుక ఇమీడియట్‌గా మహబూబ్‌నగర్ జిల్లాను డ్రాట్ జిల్లాగా
మ డిక్లేర్‌చేసి డ్రింకింగ్ వాటర్ కొరకు చర్యతీసుకోవాలి. అలాగే బ్రీచ్డ్ ట్యాంక్స్‌కుగానీ, ఇతర పర్కుులేషన్ ట్యాంక్స్‌లకుగాని పెంటనే నిధులు ఇచ్చి పనులు ప్రారంభించండి. ఇమీడియట్‌గా స్టార్ట్ చేస్తేనేగాని ఆ పనులు పూర్తికావని మనవిచేస్తున్నాను.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):- గౌరవ సభ్యులు 304వ నియమం క్రింద యిచ్చిన నోటీసును పురస్కరించుకొని, నేను ఈ క్రింది వివరణను చేయదలిచాను.

వర్షపాతం:

ఈ సంవత్సరం, నైరుతి ఋతుపవనాలు ఆలస్యంగా 18.6.92 తేదీ నాటికి తెలంగాణా ప్రాంతంలోకి ప్రవేశించాయి. గత సంవత్సరంలోను, ప్రస్తుత సీజనులోను వర్షపాతం వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

(మి.మీ.లలో)

వరుస సంఖ్య	నెల	మామూలు వర్షపాతం	వాస్తవంగా 1991-92	కురిసిన వర్షపాతం 1992-93	పోల్చగా మామూలు వర్షపాతంలో శాతం	వర్షపాతంలోని తేడా
1.	జూన్	92.0	221.0	42.0		- 54.3 శాతం
2.	జూలై	178.0	196.0	109.0		- 38.8 శాతం
3.	ఆగస్టు	162.0	110.0	156.0		- 4.0 శాతం
4.	సెప్టెంబరు	86.0	3[illegible]	53.0		- 38.0 శాతం
	(16.9.92 వరకు మొత్తం)	518.0	530.5	363.0		- 30.0

1992, జూన్ జూలై నెలల్లో ఈ జిల్లాలో తగినంత వర్షపాతం లేదని పై వివరణ బట్టి తెలుస్తున్నది. 1992, ఆగస్టు నెలలో, మహబూబ్‌నగర్‌లో వర్షపాతం మామూలుగా వుంది. సెప్టెంబరు నెలలో, అంటే 16వ తేదీ వరకు, వర్షపాతం తిరిగి తక్కువగావుంది. కాబట్టి, ప్రస్తుత సీజనులో, అంటే, 1.6.92 తేదీ నుంచి 16.9.92 తేదీ వరకు, ఈ జిల్లాలో మామూలు వర్షపాతం 518.0 మి.మీ. కాగా, 363.0 మి.మీ.లుగా మాత్రమే నమోదు అయింది. ఈ వర్షపాతం 30 శాతం తక్కువగా వుంది.

వ్యవసాయ కార్యకలాపాలు:

ఋతుపవనాలు ఆలస్యం కావడంతో ఆరంభంలో జిల్లాలోని వ్యవసాయ కార్యకలాపాలు కుంటుపడ్డాయి. 1992 జూలై, ఆగస్టు మాసాల్లో విస్తృతంగా వర్షాలు కురిసిన తరువాతే మెట్ట పంటలకు విత్తనాల కార్యకలాపాలు పుంజుకున్నాయి. సాధారణంగా, ఈ కాలంలో

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు : (1) మహబూబనగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి.

..02 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మెట్ట పంటల విత్తనాలు నాటవలసి వుండగా, 16.9.92 నాటికి 4.32 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే విత్తనాలు చల్లడం జరిగింది. అంటే గత సంవత్సరం ఇదే కాలంలోని 99 శాతంతో పోల్చినట్లయితే, ఇది 62 శాతంగా వుంది. వరి పంటల విషయంలో, మధ్యతరహా, దిన్నతరహా సాగునీటి వనరులలోని నీరు సరిపోదు. రాజోలిబండ మళ్లింపు పథకం క్రింద నీటిని 4.8.92 తేదీన విడుదల చేయడం జరిగింది. ఇది వరి నాట్లను చేపట్టడానికి ఎంతో దోహదం చేసింది సాధారణంగా నీరు అందచెయబడే 0.92 లక్షల హెక్టార్ల విస్తీర్ణానికి గాను ఈ విధంగా నీరు విడుదల చేసిన ఫలితంగా 0.33 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ నాట్ల కార్యక్రమం చేపట్టడానికి వీలయింది. గత సంవత్సరం ఇదే కాలంలో నాట్లు పడిన 142 శాతం మామూలు ప్రాంతంతో పోల్చి, చూసినప్పుడు, ఇది 36 శాతం మామూలు ప్రాంతం మాత్రమే అవుతుంది. సెప్టెంబరు 1, 6, 16వ తేదీలలో వర్షం కురిసినందున నిలిచి వున్న పంటలకు ఎంతో మేలు జరిగింది.

సాగునీటి వనరులు:

5,692 దిన్న చెరువులు, కుంటలను పంచాయతీ శాఖ నిర్వహిస్తుంది. సాగునీటి శాఖ 654 చెరువులను నిర్వహస్తుంది. అయినప్పటికీ, ఈ వనరులకు తగినంతగా నీరు అందలేదు.

త్రాగేనీరు:

ఈ 1992 వేసవి కాలంలో ఎద్దడికి గుర్నెన ప్రాంతాలకు త్రాగునీటి సరఫరాను పెంపొందించడానికి రూ. 50.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం త్రాగునీటికి ఎద్దడి లేదు.

పశుగ్రాసం:

రైతులవద్ద ఎండుగడ్డి మిగల లేదు. అయినప్పటికీ, ఆగస్టు నెలలలోను, 16.9.92 వరకు పడిన వర్షాలవల్ల ప్రస్తుతం పశువులను మేపుకోడానికి సౌకర్యంగా వుంది. అందువల్ల పశువులను అమ్ముకునే దురవస్థ ఏర్పడిన సమాచారం ఏదీ అందలేదు.

కూలీల వలస:

కొన్ని మండలాలలో వ్యవసాయ కూలీలు వలస వెళుతున్నట్లు సమాచారం అందింది.

సహాయం:

1991-92 సంవత్సరంలో త్రాగునీటి సరఫరాను మెరుగుపరచడానికి రూ. 50.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయటం జరిగింది. 1992 వేసవిలో ఇదే కార్యం కొరకు మరో రూ. 50.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను గురించి. 25 సెప్టెంబరు, 1992. 183

దీనికితోడు 1991 అనావృష్టి సహాయపనుల కొరకు అదనంగా రూ. 73.00 లక్షల మొత్తాన్ని 1991 నవంబరు, 1992 మార్చిలలో విడుదల చేయడమయింది.

సాధారణ విషయాలు:

ఈ జిల్లాలో పిత్తనాలు వేసిన ప్రాంతం తగ్గినప్పటికి సాధారణంగా వెత్త ప్రాంతంలో 59 శాతం ప్రాంతంలో పిత్తనాలు జల్లడమయింది. ముఖ్యంగా వర్షాలు ఆలస్యంగా పడడం వల్ల, చెరువులలో తగినంత నీరు లేకపోవడం వల్ల కూడ వరి వేసే ప్రాంతం బాగా తగ్గిపోయింది. అయితే, పరిస్థితి 1992, అక్టోబరునాటికి ఖచ్చితంగా తెల్సే అవకాశముంది. ఎందుచేతనంటే సెప్టెంబరులో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను తగినంత వర్షపాతం వుంటుంది. అయితే, మహబూబ్‌నగర్‌లో సెప్టెంబరులో సాధారణంగా 179.2 మి.మీ.ల వర్షం పడుతుంది. అయినప్పటికీ ఈ వర్షాల ప్రభావంవల్ల చెరువులు పూర్తిగా నిండుతాయి. ఈ పరిస్థితులు అనుకూలంగా పరిణమించి వరిసాగు స్థిరపడుతుంది. ప్రజా పంపిణీ విధానం క్రింద చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులను సరఫరా చేయటం జరుగుతున్నది. బహిరంగ మార్కెటులో తగినంత పరిమాణంలో ఆహారధాన్యాలు కూడా లభ్యమవుతున్నాయి.

పరిస్థితిని అత్యంత జాగరూకతతో గమనిస్తూ, పరిస్థితిని ఎదుర్కొనటానికి అవసరమైన చర్యలను చేపట్టడం జరుగుతుంది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, మీకు తెలుసు. ఈ సంవత్సరం న్నెరుతీ ఋతుపవనాలు ఆలస్యంగా అంటే జూన్ 19వ తేదీన తెలంగాణా ప్రాంతంలో ప్రవేశించాయి. 1992 జూన్, జూల్తై నెలలలో ఈ జిల్లాలో తగినంత వర్షపాతం లేదని వివరణనుబట్టి తెలుస్తున్నది. 1992 ఆగస్టు నెలలో మహబూబ్‌నగర్‌లో వర్షపాతం మామూలుగా ఉందని గౌరవ సభ్యులు కూడా ఒప్పుకొన్నారు. సెప్టెంబరు నెలలో అంటే 16వ తేదీవరకు వర్షపాతం తిరిగి తక్కువైనది. కాబట్టి టోటల్‌గా ప్రస్తుత సీజన్‌లో అంటే 1.6.92 నుంచి 16.9.92 వరకు ఈ జిల్లాలో మామూలు వర్షపాతం 518 మిల్లీమీటర్లు అవుతే 363 మిల్లీమీటర్లు మాత్రమే నమోదు అయింది. అంటే ఈ వర్షపాతం 30 శాతం తక్కువ వుంది. వ్యవసాయ కార్యకలాపాల విషయానికివస్తే ఋతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించడంవల్ల 1992 జుల్తై, ఆగస్టు మాసాలలో విస్తృతంగా వర్షాలు కురిసిన తరువాత మెట్టపంటలకు పిత్తనాల కార్యక్రమాలు పుంజుకొన్నాయి. సాధారణంగా ఈ కాలంలో 7 లక్షల హెక్టార్లు వస్తేర్డంలో మెట్టపంట పిత్తనాలు వేయవలసివుండగా 16.9.92 తేదీనాటికి 4.3 లక్షల హెక్టార్లలో మాత్రమే పిత్తనాలు చల్లడం జరిగింది. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో 99 శాతంతో పోల్తే ఇది 62 శాతంగా వుంది. ఇక వరిపంట విషయానికివస్తే రాజోలిబండ మళ్లింపు పథకం క్రింద 4.8.92న నీటిని విడుదల చేయడం జరిగింది. వరినాట్లు వేయడానికి ఇది దోహదంచేసింది. 92 వేల హెక్టార్ల

విస్తీర్ణానికి నీరు విడుదలచేసిన ఫలితంగా 33 వేల హెక్టార్ల విస్తీర్ణంలో నాట్లు కార్యక్రమం చేపట్టడానికి వీలు అయింది....

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- తప్పుడు ఫిగర్ ఇచ్చారు...

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- గత సంవత్సరం ఇదే కాలంలో నాట్లుపడిన 142 శాతం మామూలు ప్రాంతంలో పోల్చిచూస్తే ఇది 36 పర్సెంట్ మాత్రమేనని మీకు తెలియ చేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కొన్ని చిన్నతరహా నీటి వనరులు తగ్గిపోయాయి. త్రాగునీటి విషయానికివస్తే 1992లో వేసవికాలంలో ఎద్దడికి గురైన ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాను పెంపొందించడానికి 50 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం స్కేర్సిటీ అవుతే లేదు కానీ.... Still we are expecting rainfall during the month. సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ సెప్టెంబరు ఆఖరివరకు వస్తుందనే ఆశతో వున్నాము. కానీ డ్రింకింగ్ వాటర్ సప్లయికి వచ్చేటప్పటికి 1992-93లో ఎం.ఎస్.పి. క్రింద 60 లక్షలు ఇచ్చాము, ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద 86 లక్షలు, రాజీవ్ టెక్నాలజీ మిషన్ క్రింద 60 లక్షలు, డిఫంక్ట్ స్కీముకు 21 లక్షలు ఇచ్చాము. బోర్‌వెల్స్ రెస్టోరేషన్ కోసం 38 లక్షలు ఇవ్వడం జరిగింది. అంతేకాక కూలీల వలస గురించి వారు చెప్పారు. వారు చెప్పిన ఫిగర్స్ చాలా ఎగ్జాజరేటెడ్‌గా వున్నాయి. 31 వేల మంది కూలీలు మాత్రం వలస వెళ్లినట్లు సమాచారం అందింది. అయితే కూలీలకు పని కల్పించడానికి దాదాపు 12 కోట్ల రూపాయలు జె.ఆర్.వై. క్రింద జిల్లాలో వున్నాయి. ఈ మొత్తాన్ని ఉపయోగించి కూలీలకు పని కల్పించడానికి త్వరలో ఆదేశాలు ఇస్తాం. ఇక తాత్కాలిక సహాయ చర్యలకన్నా శాశ్వత సహాయ చర్యలు తీసుకొమ్మని సభ్యులు చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో తాత్కాలిక సహాయ చర్యలేకాకుండా శాశ్వత సహాయ చర్యలు తీసుకొనడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నంచేస్తుంది. జిల్లాలోని 2 మండలాలలో స్కాంట్ రెయిన్ ఫాల్, 42 మండలాలలో డెఫిసిట్ రెయిన్‌ఫాల్, 20 మండలాలలో నార్మల్ రెయిన్ ఫాల్ ఉంది. ఆ మండల్స్ లిస్ట్ పేస్ చేశాను. మీకు తెలుసు, రాష్ట్రం అంతటా స్పెరుతో బుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించినందువల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. స్పాటిస్టిక్స్ ప్రకారం కృష్ణా, గుంటూరు, నిజామాబాద్, నల్లగొండ, కడప, చిత్తూరు, మహబూబ్‌నగర్ - ఈ జిల్లాలలో డెఫిసిట్ రెయిన్‌ఫాల్ ఉందని రిపోర్ట్ అయింది. సెషన్ అయిన తరువాత స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కేడర్ ఆఫీసరును ఈ జిల్లాలకు పంపించి, జిల్లాల లోని పరిస్థితిని ఎసెస్ చేయించి, తక్షణం ఏ రకమైన సహాయచర్యలు చేపట్టాలో నివేదికలు తీసుకొని పరిస్థితిని గుర్తించి తప్పకుండా ప్రభుత్వం ఆదుకొంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, చాలా ఆవేదనతో మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. చాలా కష్టపడి ఈ 304 నోటీసును అడ్మిట్‌చేయించడం జరిగింది, చాలా కష్టపడి ప్రిపేర్ అయి వచ్చాము. మీరు ఇచ్చిన సమాచారం తీసుకొని ప్రజలకు చెపితే ప్రజలు మమ్మల్ని

జిల్లాకు కూడా రానివ్వరు. మీరు కనీసం మా జిల్లాను కరువు జిల్లాగా గుర్తిస్తామని కూడా చెప్పలేదు. మీరు తరువా డబ్బు ఇవ్వండి, ఎందుకంటే మీరు నాలుగు రోజుల ఉంటారో, పది రోజులు ఉంటారో తెలియని అనిశ్చిత పరిస్థితిలో కొనసాగుతున్నారు. అందు వల్ల మీ మాట ఎవరూ వినరని మనసులో ఏమైనా భయంవున్నా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించినట్లయితే తరువాత వచ్చే మంత్రివర్గం డబ్బు ఇస్తుంది, వారితో పోట్లాడే శక్తి మాకు ఉందని మనవిచేస్తున్నాను. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు బాగా వున్నాయి. కొద్దోగొప్పో ఎవర్నైనా బావుల క్రింద వరి నాట్లు వేసుకొన్నా వారు ఎలక్ట్రిసిటీలేక ఇబ్బంది పడుతున్నారు. ఎలక్ట్రిసిటీ కనక్షన్లు ఔట్ ఆఫ్ టర్న్ కావాలంటే 10 వేల రూపాయలు కడితే ఇస్తామంటున్నారు. మాది చాలా పేద జిల్లా అని మీరే ఒప్పుకొంటున్నారు. అలాంటప్పుడు 5 వేల రూపాయలు కడితే ఔట్ ఆఫ్ టర్న్ ఎలక్ట్రిసిటీ కనక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని తమద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. కూలీలకు ఆల్టర్నేటివ్ ఎంప్లాయ్‌మెంట్ చూపించండి. అలాగే పశుగ్రాసం ఏర్పాటుచేయవలసిందిగా తమద్వారా మనవిచేస్తున్నాను. మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, కరువు జిల్లాగా డిక్లేర్ చేయాలంటే అందుకు వున్న పద్ధతులు గౌరవ సభ్యులకు తెలుసు. స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కేడర్ ఆఫీసర్ ఇనిస్పెక్ట్ చేసిన తరువాత - As per rules we will definitely declare.

శ్రీ డి. కిరణ్‌కుమార్:- అధ్యక్షా, మహబూబ్‌నగర్‌ను కరువు జిల్లాగా ప్రకటించ వలసిందిగా గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ వచ్చాము. కాని ఈ రెండు సంవత్సరాలుగా ఒక నిర్ణయానికి రాకపోవడం శోచనీయం. మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతమంది పనికట్టుకొని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటింపచేయడంలో శాసనసభ్యులు విఫలమయ్యారని మా మీద బురదజల్లుతోంటే గత రెండు సంవత్సరాలుగా అందుకోసం మేము నిరంతరంగా ప్రయత్నంచేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇంతవరకూ కరువు జిల్లాగా ప్రకటింపకపోవడం బాగాలేదు. మొదట కరువు జిల్లాగా ప్రకటిస్తే తరువాత మిగతా కార్యక్రమాలు చేసుకోవచ్చు. ఇక తాత్కాలిక సహాయం ఎంత అందచేస్తారో అది కూడా చెప్పాలి. కాని ఆ విషయం చెప్పకపోవడంవల్ల ఈనాడు మేము 304 నోటీసును అడ్మిట్ చేయించుకొని ఏదైతే మాట్లాడామో దానికి అర్థంలేకుండా పోతుంది. అందువల్ల నేను మంత్రిగారికి మనవిచేసేది మొదట మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి. ఇక తాత్కాలిక సహాయం ఎంత ఇస్తారో అది కూడా ప్రకటించండి. తక్కిన డబ్బు తరువాత ప్రకటించినా ఫరవాలేదు. తాత్కాలిక కార్యక్రమాలను తీసుకోవాలని అవసరం ఉంది. మంత్రిగారు ఈ విషయంలో మీమీ ఇష్టాన్ని మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- మా డిమాండు మా జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించమని. మా జిల్లాలో యిప్పుడు చెరువులు నిండలేదు. కుంటలు నిండలేదు. వ

పంచాయతీరాజ్ సోర్సెస్, పి·డబ్ల్యుడి· సోర్సెస్, మీడియం ప్రాజెక్టులు వీటిల్లో ఎక్కడా చుక్క నీరు రాలేదు· పాడి కల్టివేషన్ అయితే అది బావుల క్రింద జరిగింది· మహబూబ్‌నగరకు జూరాల ప్రాజెక్టు వచ్చే ప్రశ్న లేదు· ఈనాడు 32 వేల బావులకు కరెంటు కనెక్షన్ పెండింగ్ వుంది· ప్రతి సంవత్సరం దానికి 5 వేలు అదనంగా చేర్చబడుతుంది· ఇది క్లియర్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా? కరువు పరిస్థితులు దృష్ట్యా ఏం చర్యలు తీసుకుంటున్నారు? 20 మండలాల్లో మామూలు వర్షపాతం వుందంటున్నారు· మీరు యిచ్చిన ఫిగర్స్ ఒక నెల క్రితంవి· ఈనాటి పరిస్థితులలో 20 మండలాల్లో మామూలు వర్షపాతం కన్న తక్కువ వుంది· కనుక వీటిని కూడ కరువు మండలాలుగా ప్రకటించాలి· మీరు టెక్నాలాజికల్ మిషన్ క్రింద, జవహర్‌రోజ్‌గార్ క్రింద ఫండ్స్ యిచ్చామన్నారు· ఇవన్నీ నార్మల్ కోర్సులో వచ్చినవి· డ్రాట్ ఫండ్స్ కాదు· చెన్నారెడ్డిగారి స్కీము కింద రిమోట్ రూరల్ ఫండ్స్ కొన్ని యిచ్చారు· కొన్ని జిల్లాలకు యివ్వడం జరిగింది· కొన్ని జిల్లాలకు అసలు యివ్వలేదు· కరీంనగర్ లాంటి జిల్లాలకు కోట్ల రూపాయలు యిచ్చారు మాకు ఇవ్వలేదు· మా జిల్లాకు ఒక కోటి రూపాయలు కూడ యివ్వలేదు· పనులు పూర్తయినాయి కాని కాంట్రాక్టర్లకు బిల్స్ పేమెంట్ చేయలేదు· పేమెంటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా? ఈ నార్మల్ ఫండ్స్ కాకుండా కరువు పరిస్థితుల దృష్ట్యా నిధులు అలాట్ చేస్తున్నారా? తర్వాత, లేబర్ మైగ్రేషన్· ఇప్పటికే మీ వద్ద ఫిగర్స్ వుంటాయి· ఇంకా లేబర్ మైగ్రేషన్ ఇంటెన్సిఫై అయ్యే పరిస్థితి వుంది· ఈ పరిస్థితులలో మైగ్రేషన్ కాకుండా వారిని ఆపడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? తాత్కాలికంగా అయినా కొన్ని ఫండ్స్‌తో వారికి పని కల్పిస్తారా?

శ్రీ ఎం· రత్నబోస్ (గన్నవరం):- సార్, మహబూబ్‌నగర్ కరువు ప్రాంతంగా ప్రకటించాలని సభ్యులు కోరిన సందర్భంగా మంత్రిగారు సమాధానం యిస్తూ···· మరి కృష్ణా జిల్లాలో వర్షపాతం తక్కువగా····

ఛైర్మన్:- నో···· నో···· ఏదైనా వుంటే సబ్జక్టు మీద మాట్లాడండి·

శ్రీ ఎం· రత్నబోస్:- కృష్ణా జిల్లాలో వర్షపాతం చాలా తక్కువగా వుందని వారు అంగీకరించారు అధ్యక్షా· కృష్ణా జిల్లాలో 6 నియోజకవర్గాలలో వర్షపాతం చాలా తక్కువగా వుంది· చెరువుల క్రింద వరినాట్లు ఎండిపోయినాయి, చాలా గ్రామాలలో త్రాగడానికి నీరు కూడ లేదు· ముఖ్యంగా నా నియోజకవర్గంలో దాదాపు 15 గ్రామాలలో త్రాగడానికి నీరు లేక····

ఛైర్మన్:- వన్ మినిట్· మీరడిగిన ప్రశ్నలకు మినిస్టరుగారి వద్ద సమాచారం వుండదు·

శ్రీ ఎం. రత్నబోస్.- అధ్యక్షా, మంత్రిగారు మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారు. మా జిల్లా పరిస్థితి వారికి పూర్తిగా తెలుసు.

ఛైర్మన్:- దయచేసి కూర్చోండి. మీరు ఏది మాట్లాడినా మంత్రిగారి వద్ద సమాచారం ఉండదు. మీరు నోటీసు యివ్వండి. పరిశీలిస్తాం.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- గౌరవ సభ్యులు వ్యవసాయ కూలీలు వలస వెడుతున్నారు, దానిని ఎలా అరికడతారని అడిగారు. నేను ముందే మనవిచేయడం జరిగింది. జె.ఆర్.వై. క్రింద దాదాపు 12 కోట్ల రూపాయలు ఆ జిల్లాలో వుంది. ఆ బాధ్యత బోకప్ చేస్తామన్నాము. అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక వెంటనే స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ స్థాయి ఆఫీసరును ఈ వర్షపాతం తక్కువ ఉన్న జిల్లాలకు పంపించి, పరిస్థితిని అంచనా వేయించి కరువు ప్రాంతాలను ఏ విధంగా ప్రకటించాలో, ఏ విధంగా చేయాలో పరిశీలించి ఆ విధంగా తప్పకుండా చేస్తామని మనవిచేస్తున్నాను.

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించమని కోరాము. అధ్యక్షా, తర్వాత స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ స్థాయి ఆఫీసరును పంపిస్తామన్నారు. మంత్రిగారు ఆ జిల్లా పరిస్థితిని చూశారు. ఇంకా స్పందించకపోతే అది సరైనది కాదు. జిల్లా ప్రజలు అవేదనతో మంత్రిగారి దృష్టికి తెచ్చారు. ఆ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించండి. కనీసం తక్షణ సహాయ చర్యలు చేపట్టండి. ఆ అవసరం వుంది. దాటవేయడం సరైన పద్ధతి కాదు. వారు కనీస బాధ్యతగా దానిని కరువు జిల్లాగా ప్రకటించకపోతే నేను నిరశనగా బైటకు వెళ్లిపోతాను.

Dr. D.L. Ravindra Reddy:- Half-handedly, I cannot say that the district can be declared as drought affected area. There are certain guidelines to declare a district as drought affected area. After getting report from the Collector, Mahaboobnagar regarding the serious deficiency of rainfall, any general failure of crops, any abnormal rise in prices, any extraordinary mortality.... ఇవి కాకుండా క్యాప్ కటింగ్ మెథడ్స్ అన్నీ మానిగాని చెప్పే వీలు లేదు. అది మాని తప్పకుండా చర్యతీసుకుంటాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- నేను స్పెసిఫిక్‌గా ఒకటి అడిగాను. కుంటలలో చెరువులలో నీళ్ళు లేవు. బావులకు కరెంటు కనెక్షన్లు లేవు. గత 10 సంవత్సరాల నుంచి వున్నవే ఇప్పుడు వున్నాయి. ఈనాటికి 32 వేల కనెక్షన్లు పెండింగులో వున్నాయి. కనెక్షన్లు పూర్తిచేస్తారా? డిస్ట్రిక్ట్ ఎలాట్‌మెంటు కాకుండా ఈ స్పెషల్ పరిస్థితుల దృష్ట్యా అని అడిగాను సార్.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు : (2) ఐ.డి.పి ఎల్. నుండి మందుల కొనుగోలు గురించి.

డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి:- పరిశీలిస్తాము సార్.

(2) ఐ.డి.పి.ఎల్. నుండి మందుల కొనుగోలు గురించి.

శ్రీ జి.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్‌లకు గాను కొన్ని డిపార్టుమెంటులో మందుల కొనుగోలు గురించి చాలా వార్తలు వింటున్నాము. ఎక్కువగా ప్రైవేటు సంస్థలనుంచి కొంటున్నారు. మన రాష్ట్రంలోని హైదరాబాదులో ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్ సంస్థ ఒక పెద్ద సంస్థ. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థగా స్థాపించారు సుమారు 25 సంవత్సరాలయింది. ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్న సంస్థ ఇది. మన రాష్ట్ర ప్రజలకు కావలసిన ఎన్నో మందులు తయారుచేస్తూవచ్చారు. అందులో ముఖ్యంగా యాంటీ టీ., యాంటీ మలేరియా, నేషనల్ బ్లైండ్‌నెస్ ఇరాడికేషన్ ప్రోగ్రాం క్రింద వారికి కావలసిన మందులు, ఫ్యామిలీ ప్లానింగ్ వారికి కావలసిన మందులు యిలా ఎన్నో ఇంటర్నేషనల్ స్టాండర్డ్సులో ఆ కంపెనీ తయారుచేస్తూ సప్లై చేస్తున్నది. 1986-87 నుంచి ఆ సంస్థ క్షీణదశలో పడింది. ఈనాడు 20 శాతం కెపాసిటీతో పనిచేస్తున్నారు. త్వరలోనే అది మూతపడే ప్రమాదం వచ్చి పడింది. మంత్రిగారు స్టేట్‌మెంటులో కొన్ని వివరాలు యిచ్చారు. కాని 5-6 సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన మందులు ఐ.డి.పి.ఎల్. నుంచి ఎంత కొనుగోలు చేశారు? ఎందుకు సర్కెన పద్ధతిలో కొనుగోలు చేయడం లేదు? వారికి ప్రోత్సాహం యివ్వకపోతే 5 వేల కార్మికులు పనిచేసే పెద్ద సంస్థ మూతబడిపోయే ప్రమాదం ఉంది. వరప్రసాదంగా ఔషధాలు తయారుచేసే సంస్థను నిర్లక్ష్యం చేస్తే ముందు ముందు నష్టపోతాం. ఈనాడు ప్రైవేటురంగంలో హైదరాబాదులో వస్తున్నాయి. ప్రభుత్వరంగంలోనివి యిలా మూతబడితే రేపు ప్రైవేటు వాళ్ళు వారి యిష్టం వచ్చిన రేట్లు టెండర్లలో కోట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం తెచ్చే పరిస్థితి వుంది. ఈ సంస్థ మూతబడితే డైరక్టుగా, ఇన్‌డైరెక్టుగా ఎన్నో రూపాయలు టాక్సుల రూపేణా వచ్చేది తగ్గిపోయి ఆదాయం తగ్గిపోతుంది. ఈ పరిస్థితులలో మంత్రిగారు సర్కెన వివరణ యివ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం గత 5-6 సంవత్సరాలుగా ప్రభుత్వం తరఫున ఎన్ని సంస్థల నుంచి ఎన్ని ఆర్డర్సు ప్లేస్ చేశారు? చాలా లెఫ్ సేవింగ్ డ్రగ్సు వీరు తయారుచేస్తున్నారు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, ఆరోగ్య శాఖామంత్రిగారు క్షుణ్ణంగా ఆలోచించి ఎక్కువ మందులు ఐ.డి.పి.ఎల్. ద్వారా రిక్వయిర్‌మెంట్ చేయాలి. వారికి వర్కింగ్ క్యాపిటల్ ప్రాబ్లమ్ వుందని అంటున్నారు. దీని గురించి ప్రధానమంత్రిగారికి శాసనసభ్యులం ఒక వినతిపత్రం యిచ్చాము. ఐ.డి.పి.ఎల్.ను రివైవ్ చేయడానికి వర్కింగ్ క్యాపిటల్ యివ్వమని కోరాము. వారి సాధకబాధకాలు, లోటుపాట్లు సరిదిద్ది ఆ సంస్థ ద్వారా మందులు కొనుగోలు చేసి అవసరమైతే అడ్వాన్సుగా పేమెంటు ఇచ్చి ఫ్యాక్టరీ మూతపడకుండా రాష్ట్రశ్రేయస్సును దృష్టిలోవుంచుకుని వర్యతీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా అక్కడ ఒక జనరల్ మేనేజరీ లెవెల్లో వున్నవారు ఉన్నారు. ఫ్యాక్టరీలో 5 వేలమంది పనిచేసే వ్యవస్థకు జనరల్ మేనేజర్ ఉన్నాగానీ, విథౌట్ ఎనీ పవర్స్? పవర్స్ అన్నీ ఢిల్లీలో కేంద్రీకృతం చేసుకున్నారు.

ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా అధికారం లేదు· చిన్న విషయం, పెద్ద విషయం ఢిల్లీని కంటాక్ట్ చేసి ఢిల్లీని అప్రోచ్ అయితేగాని ఎలాంటి పని చేయలేని పరిస్థితిలో వున్నారు· అందువలన డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగాలి· వర్కింగ్ క్యాపిటల్ మన రాష్ట్ర ప్రభుత్వం భరించి డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ తీసుకువచ్చి ఆ సంస్థను నిలబెట్టేదానికి ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను· ఇందులో చాలా సాధక బాధకాలు వున్నాయి· అధ్యక్షా, ఈనాడు లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కానీ విటమిన్ బి-1, బి-2, బి-6, బి-12 లాంటి ఔషధాలు తయారుచేసే ఏక్నైక సంస్థ· ఇలాంటిదే మద్రాసులో ఒక బ్రాంచి సంస్థ ఉంటే, ఆ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ ఆర్డర్స్ యిస్తూ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య లేకుండా చాలా చక్కగా నడుపుతున్నారు· మన రాష్ట్రంలో ఒక పద్ధతి ప్రకారం నడిస్తే ఈ సంస్థను మూసివేయించే పరిస్థితి నుండి కాపాడవచ్చు· ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొని ఆ సంస్థ మూతపడకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిమీద ఉంది· ప్రభుత్వం ముందుకువచ్చి సరైన విధంగా తగుచర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను

శ్రీ ఎం· ఓంకార్:- ఇది భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు, వైద్య, ఆరోగ్య మంత్రిగారికి ఇద్దరికీ సంబంధించిన సమస్య· కేవలం మన డిపార్ట్మెంట్ అవసరం అయిన మందుల కోసం ఐ·డి·పి·ఎల్· దగ్గర ఆర్డర్స్ సరిగా యివ్వడంలేదు అన్న ఒక్క అంశం మాత్రమే కాదు· చాలా ముఖ్యమయిన విషయాలను ప్రభుత్వం పరిశీలించాల్సి వుంది· ఆసియాలోకెల్లా చాలా పెద్ద ఔషధాల ఫ్యాక్టరీ ఇది· వాస్తవానికి ఈ ఫ్యాక్టరీ మన రాష్ట్రానికి రావడానికి పెద్దలు, ఇప్పుడు భారీ పరిశ్రమల శాఖమంత్రిగా వున్న శ్రీ రామచంద్రారెడ్డిగారి కృషి ఎంతో వుంది· చాలా మందికి ఈ వివరాలు తెలియవు· ఎంతో ప్రెస్టీజియస్ ప్రాజెక్టు ఇది· పైగా 1972 నుండి 1979-80 వరకు మంచి లాభాలమీద బాగా ఎఫిషియంట్గా నడిచింది· నష్టాలు ఎప్పటినుండి ఆరంభమయ్యాయి అంటే 86-87 నుండి నష్టాలు మొదలయ్యాయి· ఒక ఎం·డి·గారు, ఆ ఎం·డి·గారి క్రింద తగిన నిపుణులు ఉన్న కాలంలో మందులు ఎక్కువ ఉత్పత్తి అయ్యాయి· మార్కెట్లో విక్రయం జరిగింది· లాభాలు వచ్చాయి· అలాంటి సమర్థవంతమయిన ఎం·డి·ని మార్చివేసి, నిపుణులను మార్చివేసి ఇతరులను పెట్టుకోవడం మూలంగా ఒక డెలిబరేట్ సాబొటేజ్ జరిగింది· జరుగుతూ వుంది· ఎన్ని రకాలుగా జరుగుతుందంటే, ఒకటి, ఇందులో వున్న ఫార్ములాస్ను బయటకు తీసుకుపోయి ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం, వాళ్లు కొన్ని ప్రైవేటు మందుల కంపెనీలు పెట్టుకుని నడపడం జరుగుతోంది ఇది పెద్ద తప్పు లోపల పొడక్షన్ కూడా అనేక కారణాలతో పడిపోతున్నది· దీని కెపాసిటీలో 20 శాతం మాత్రమే పనిచేసే దుస్థితిలోకి దిగింది· తరువాత అధ్యక్షా, మన డిపార్ట్మెంట్లు కూడా ఎలా తయారయ్యాయి అంటే బాధాకరమయిన విషయమే గానీ, అందరికీ తెలిసిందేగానీ, నోటితో ఎవరూ చెప్పలేదు· బయట ఏదైనా వర్తకుల దగ్గర, ఏజెంట్ల దగ్గర తన సరుకు కొంటే విధిగా కొంత కమీషన్ 10 శాతం లేకపోతే 20 శాతం గానీ వాళ్లకు యిస్తారు· 5 వేల రూపాయలు ఈ ఖరీదులో దానికి 20 శాతం చొప్పున 120 రూపాయలు కమీషన్ అనేది ఉంది· ఆర్డర్సు

యిచ్చేవాళ్లకు, డిపార్ట్‌మెంట్ వాళ్లకు ప్రైవేటు కంపెనీలు ఈ కమీషన్ యిస్తాయి· ఐ·డి·పి·ఎల్ కమీషన్ ఇవ్వరు· అందుకోసం కమీషన్ కోసం / ककुర్తిడడి ఐ·డి·పి·ఎల్‌కు ఏదయితే ఆర్డర్స్ ప్లేస్ చేయవలసి ఉందో అవి చేయడంలేదు· ప్లేగా మరొక ముఖ్యవిషయం ఏమిటంటే త్వరగా సప్లయి చేస్తామని మేనేజ్ చేసుకుంటారు· మాకు యిచ్చిన సమాధానంలో ఏమంటున్నారంటే మా ప్రభుత్వం అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు ఖచ్చితంగా ఇనస్ట్రక్షన్స్ యిచ్చింది, ఇనస్ట్రక్షన్స్ ఏమిటంటే ప్రభుత్వ ఏజెన్సీ దగ్గర కొనాలి· ఐ·డి·పి·ఎల్ దగ్గరే కొనాలని స్పెసిఫిక్‌గా యిచ్చామన్నారు· ఐ·డి·పి·ఎల్‌లో మందులు సప్లయి చేయలేకపోతున్నారు· కొన్ని రకాల మందులు ముఖ్యంగా అడల్ట్‌ఫిన్ ట్యాబ్‌లెట్స్, బ్రిటోసిన్, ఏరిటామ్సిన్, క్లోరోపినకాల్ ఇటువంటివి రెండు మూడు రకాలు ఉన్నాయి· ఇటువంటి రకాల మందులు అసలు లేనే లేవని అధికారులు రాస్తున్నారు· నేను మనవి చేసేది ఏమిటంటే స్టేట్‌మెంట్స్‌తో తృప్తి పడకుండా ఈ ఫ్యాక్టరీ ఎంతో మేలు చేసేది కాబట్టి మన రాష్ట్రంలో చాలా నష్టపోతుంది, లేకలేక ఒక విలువైన ఫ్యాక్టరీ ఇది· ఆసియాలోకెల్లా పెద్దదయిన ఈ ఫ్యాక్టరీని నిలబెట్టుకోడానికి రెండు మార్గాలు వున్నాయి· గవర్నమెంట్ ఆ ఫ్యాక్టరీకి కావలసిన వర్కింగ్ క్యాపిటల్ యిచ్చి, 38 కోట్ల 20 లక్షలు యిస్తే ఆ ఫ్యాక్టరీ సరిగా నడవడానికి అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు· ఎఫిషియెంట్ మేనేజ్‌మెంట్ అవసరం అని అంటున్నారు· దీనిని తిరిగి మంచి నిపుణుల చేతికి అప్పజెపితే రెండు మూడేండ్లలో మరింత లాభాలు సాధించగలిగే సంస్థగా మారుతుంది· రెండవది ఏమిటంటే మన డిపార్ట్‌మెంట్స్ అన్నీ ప్రైవేటు మాన్యుఫ్యాక్చరర్స్ దగ్గర కమీషన్‌కు ఆశపడి ఆర్డర్స్ యివ్వకుండా విధిగా దీనికే యిచ్చేవిధంగా మాడాల్సిన అవసరం ఉంది· ఇంకొక విషయం ఏమిటంటే సార్·

ఛైర్మన్:- మినిష్టరుగారు మాట్లాడేది ఉంది కాబట్టి త్వరగా ముగించండి· ఇంకా మాట్లాడవలసిన వారు ఉన్నారు·

శ్రీ పి· కృష్ణారెడ్డి (నారాయణఖేడ్):- అధ్యక్ష, లిస్ట్‌లో నా పేరుకూడా ఉంది· దయచేసి నన్ను మాట్లాడనివ్వండి· ఒక్క 3 నిముషాలు చాలు·

అధ్యక్ష, 304 నిబంధన క్రింద ఐ·డి పి·ఎల్‌లో తయారయ్యే మందుల గురించి సభ్యులు ప్రస్తావించడం జరిగింది· వారు ఐ·డి·పి·ఎల్· మేనేజ్‌మెంట్ వారు – మేము పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీతో అనఫీషియల్‌గా శ్రీ కె·కె· రెడ్డిగారి నాయకత్వంలో విజిట్ చేయడం జరిగింది· అయితే పెద్దలు ఓంకార్‌గారు చెప్పినట్లు మనదేశంలోనేగాక, ఆసియా ఖండంలో మందులు తయారుచేసే పెద్ద ఫ్యాక్టరీలలో ఇది ఒకటయినా, ప్రస్తుత పరిస్థితిలో ఈ ఫ్యాక్టరీ సిక్ అయ్యే పరిస్థితి ఉంది· ఆ ఫ్యాక్టరీ ఎసెట్స్ చూస్తే ఏమీమీది తొమ్మిది వందల కోట్ల రూపాయల ఎసెస్‌మెంట్ ఉంది· ఎన్నో వేలమంది ఉద్యోగులు రోడ్డుమీదకు వచ్చే ప్రమాదం ఉంది· ఇప్పుడు ఏదయితే మందులు మన ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో, టెండర్స్ పిలిచి, టెండర్స్ ద్వారా లోస్ట్ క్వొటేషన్ ఉన్న మందులను తీసుకుంటున్నారు గానీ ఏదయితే మందులు బయట సంస్థలు, ప్రైవేటు మేనేజ్‌మెంట్స్ తయారు చేస్తున్నారో ఆ మందులు నాసిరకం మందులు· ఇదివరకు ఎన్నో ఎగ్జాంపుల్స్ ఉన్నాయి·

అయితే ఐ.డి.పి.ఎల్ సంస్థవారు అంతా పెద్ద స్టాండర్డ్ మందులు తయారుచేస్తారు. వారు ప్రైవేటు వారి ధరలకు టెండర్స్ యివ్వలేని పరిస్థితి మీకు బాగాతెలుసు. పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు చాలా ఓవర్ హెడ్స్ ఉంటాయి. ఎంత పెద్ద స్టాండర్డ్ మందులు చేసినా కానేవాళ్లు లేని పరిస్థితి ఆ సంస్థకు ఏర్పడింది. తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మన పబ్లిక్ సంస్థలను మనం కాపాడవలసిన అవసరం ఎంతయినా ఉంది ఈ సంస్థను కాపాడడం కోసం ఇందులో తయారయ్యే మందులను ప్రభుత్వ మెడికల్ హాస్పిటల్స్‌కు ప్రభుత్వం కొనుగోలు చేయాలని తమద్వారా నేను కోరుతున్నాను. ఆర్థిక సహాయం కూడా ఈ సంస్థకు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి తన కాళ్లపై తాను నిలబడడానికి ఈ సంస్థకు కావలసిన సహాయ సహకారాలు అందించవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంస్థ నిలబడేదానికి ప్రభుత్వం ఆదుకోవాలని తమద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. మీకు అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఒక విషయం మీ దృష్టికి తేసుకు 1.00 మ. వస్తున్నాను. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. ఈ పబ్లిక్ సెక్టార్‌ను ప్రైవేటైజేషన్ వైపు తీసుకుపోవడమో కేంద్రంలో ఒక నిర్ణయానికి రావడం జరిగింది. ఐ.డి.పి.ఎల్ సంస్థ పబ్లిక్ సెక్టార్ లోనే ఉంది. దానికి దేశంలో నాలుగైదు యూనిట్లు ఉన్నాయి. ఆ యూనిట్లలో ముఖ్యంగా హైదరాబాదు యూనిట్‌కి జరుగుతున్న అన్యాయం ఏమిటి అనేది ఇంతకుముందు సభ్యులు చెప్పిన విషయం మీకు తెలుసు. ఇక్కడ ఉన్నటువంటి హాస్పిటల్సులో బీదవాళ్లకు మందులు దొరకాలంటే, మందులు సప్లైచేయడానికి ఒక సంస్థకు మనం సెలక్టొప్పుకుంటే – ఈవాళ ప్రైవేటైజేషన్‌కు ప్రోత్సాహం ఇవ్వడానికి కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కాబట్టి ఈ ఐ.డి.పి.యల్‌కు ఈ రోజు నష్టాలు వస్తున్నాయి నిజంగా చెప్పాలంటే, ఈవాళ స్మెంటిస్టులు ఎవర్నైతే ఉన్నారో, వాళ్లు ఫార్ములాలు కనిపెట్టిన తరువాత బయటకువచ్చి, వాళ్లు సొంతంగా ఫ్యాక్టరీలు పెట్టుకుంటున్నారు. వాళ్లకు సొంతంగా డిస్ట్రిబ్యూటర్లు వస్తున్నారు, వాళ్లకు సొంతంగా సప్లై చేసుకోడానికి అవకాశం కల్పిస్తున్నారు. కాని, మన ప్రభుత్వ సంస్థగా ఏదైతే పెట్టుకున్నారో, ఉపాధి కల్పన గురించి కాని, నిరుద్యోగ సమస్యగాని, లేకపోతే, మనిషికి ఈవాళ ప్రాణాలు రక్షించే కీలకమైన ప్రాజెక్టు ఐ.డి.పి.ఎల్. ఈ ఐ.డి.పి.యల్. బంద్ అయిపోతే, ఒక మామూలు జ్వరం వచ్చినప్పుడు ఒక టాబ్లెట్ కొనాలంటే, రూపాయికి తక్కువ రాదు. పెరిగేటువంటి ధరలు తగ్గిస్తామని ఈ కాంగ్రెసు ప్రభుత్వం చెబుతూ వచ్చింది. సంవత్సరానికి కోటిమందికి ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెసు ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఈవాళ పబ్లిక్ సెక్టారులో ఉన్నటువంటి ఫ్యాక్టరీలు అన్నీ కూడా మూతపడిపోతే, మన రాష్ట్రంలో లక్షమందికి ఉద్యోగాలు లేక, నిరుద్యోగ సమస్యకు అవకాశం కల్పించిన వారవుతారు. అదే మనకు బాధగా ఉంది. అదే కాదు, అంతకంటె ఎక్కువగా, ఈవాళ మనం ప్రాణాన్ని రక్షించుకోవాలి అంటే, సామాన్య ప్రజలకు, పేద ప్రజలకు, మురికివాడలలో ఉన్నటువంటి వాళ్లకు, బలహీనవర్గాలకు, ఈ ఐ.డి.పి యల్. సంస్థ ద్వారా టాబ్లెట్స్ కాని, క్యాప్యూల్స్ కాని అందించాలి. ఈ మందులు మార్కెట్లో చాలా చోట్ల దొరుకుతాయి

అదే ప్రైవేటురంగంలో ఉన్నటువంటి వ్యక్తులు ఈవాళరూపాయికి, రెండు రూపాయలకు, పది రూపాయలకు, పది రూపాయలకు కూడా అమ్మే ప్రమాదం ఉంది· కార్మిక సంస్థలు, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న యాజమాన్యంతోను అక్కడ ఉన్న మంత్రిగారితోను ప్రధాన మంత్రిగారితోను మాట్లాడడం జరిగింది· ఈ ఐ·డి·పి·ఎల్· ఫ్యాక్టరీని రక్షించుమని అడగడం జరిగింది· నెలకు కోటి రూపాయలు జీతభత్యాలకుగాను, కోటి రూపాయలు మెయింటెనెన్సుకుగాను అవుతుంది· రెండు కోట్ల రూపాయలు ఈ విధంగా వారికి 5 సంవత్సరాల నుంచి ఖర్చు అవుతున్నది·

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయపడుతూ వస్తున్నప్పటికి, ఒకప్పుడు ఈ ఐ·డి·పి·ఎల్ ఫ్యాక్టరీ పెట్టినప్పుడు కేవలం రూ· 100 కోట్లతో ప్రారంభించడం జరిగింది· ఈ ఫ్యాక్టరీకి ఉన్నటువంటి ప్రాపర్టీని, దీనికి ఉన్నటువంటి శక్తిని, ఈనాడు 1000 కోట్ల రూపాయలకు మనము తీసుకుపోయేటువంటి పరిస్థితి మనకు లేదు· అలాంటి పరిస్థితులో కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం రిక్వెస్ట్ చేసి ఒక 100 కోట్ల రూపాయలు అదనంగా తీసుకుని, అక్కడ ఉన్నటువంటి జీతభత్యాల విషయంలోనే కాదు, అక్కడ చెడిపోయిన మెషినరీ ఏదైతే ఉందో దానిని క్రొత్తగా అమర్చుకోవడమో, అక్కడ ఉన్నటువంటి ట్రీట్ మెంట్ ప్లాంటును సరిగా చేసుకోవడమో చేయాలి·

ఇప్పుడు పొల్యూషన్, పోల్యూషన్ అంటున్నాము· మరి పొల్యూషన్ ద్వారా నీరు కాలుష్యం అవుతుంది· దీంతో ఏమిటవుతుందంటే, త్యాగే నీరు కూడా ప్రమాదంగా పరిణమిస్తుంది· దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది· సామాన్య ప్రజలకు మందులు చౌక ధరకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది· ఈ నిరుద్యోగ సమస్య రానీయకుండా, వాళ్లకు ఉద్యోగ భద్రత కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది· అందుగురించి పెద్దలు, ఆరోగ్యశాఖ మంత్రి, రోశయ్యగారిని నేను కోరుతున్నాను· ప్రభుత్వ ఆసుపత్రులలో వారు ఈ ఐ·డి·పి·ఎల్ తయారుచేసే మందులు కాకుండా ఇతర సంస్థలలో తయారైన మందులు కమీషన్ క్రింద కొనడానికి ఎందుకు పోత్సహిస్తున్నారని అడుగుతున్నాను· దానిని అరికట్టవలసిన శక్తి వీళ్ల దగ్గర లేదా? లేకపోతే, ఎందుకు వీళ్లు ఈ రకంగా జారీ చేస్తున్నారని అడుగుతున్నాను· అట్లే మరి ఇ·యస్·ఐ· హాస్పిటల్ క్రింద ఉన్నటువంటి ఫ్యాక్టరీలలో కార్మికులు ఎవర్నైతే ఉన్నారో, వారికి మంచి మందులు నాణ్యత కలిగినటువంటివి చౌక ధరకు అందించాలి· కాని, ప్రైవేట్కైజేషన్లో తయారైన మందులు ఇప్పుడే మీకు ఉదాహరణ చెప్పాను, 25 పైసలకు తయారైన ఒక టాబ్లెట్ ఒక రూపాయికి అమ్ముతున్నారు· ఇదే రకంగా ఈ ఐ·డి·పి·యల్· ఫ్యాక్టరీ మూతపడిపోతే, రూ· 10 లకు కూడా అమ్మే ప్రమాదముంది· నేను ఈవాళ్ల ఒక ఎం·ఎల్·ఏ·గా ఉన్నాను· ఎంతో బాధపడుతూ చెబుతున్నాను· నేను ఓల్డ్ సిటీలో ఉంటున్నాను· ఒక 5 రూపాయలు తీసుకుపోతే, రెండు టాబ్లెట్లు వస్తున్నాయి· ఈ ఐ·డి·పి·యల్ బ్యాన్ అయిపోతే, రూ·10 లకు అమ్మే ప్రమాదం ఉంది· అందు గురించి బీదవారికోసం ప్రభుత్వ ఆసుపత్రులు, కార్మికులకు ఉన్న ఇ·ఎన్·ఐ· ఆసుపత్రులు, సక్రమంగా నడవాలంటే, ఈ ఐ·డి·పి·యల్· మనం ఉంచుకోవాలి· దీనిని రక్షించుకోవాలంటే, రూ· 100 కోట్లు

గ్యాంటుగా కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకోండి. అక్కడ ఉన్నటువంటి కార్మిక నాయకులతో ఒక ఒప్పందానికిరండి. ఈ ఫ్యాక్టరీ మూత పడనీయకుండా ఆరోగ్యశాఖ మంత్రిగారు ఆదేశాలు ఇవ్వాలి. ప్రభుత్వంలో, అక్కడ తయారైన మందులు లేకపోతే, పరోక్షంగా వేరేచోట కొనడానికి అవకాశం ఉన్నటువంటి ఆ సంస్థలను బ్యాన్ చేయాలి. ఐ.డి.పి.యల్. మందులేకొనాలి. ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి ఇ.ఎస్.ఐ. హాస్పిటల్‌లోగాని, ప్రభుత్వ ఆసుపత్రులలోగాని, ఎక్కడా కూడా కొనకుండా, ఐ.డి.పి.యల్:లోనే కొనాలి. దీనిని రక్షించమని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, బహుశ ఈ ప్రివేర్డ్ సెట్‌మెంట్ గౌరవసభ్యుల దగ్గర కూడా ఉన్నది. మళ్లీ నేను చదివితే రిపిటిషన్ అవుతుంది. చదివిందే చదవడం కూడా నాకు ఇష్టం లేదు. అందుకని నేను స్టేట్‌మెంట్ కాకుండా, వారందరు చెప్పినటువంటి మాటలను విన్నాను కాబట్టి కొంత ఇన్‌ఫర్‌మేషన్ నాకు ఉన్నంతవరకు నేను చెబుతాను.

1. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసినటువంటి ఒక ప్రతిష్ఠాత్మక మైనటువంటి ఇండస్ట్రీ ఐ.డి.పి.యల్. మిత్రులు చెప్పారు, రూ. 900 కోట్ల నుంచి రూ. 1000 కోట్ల వరకు కూడా ఈవాళ ఫ్యాక్టరీకి ఉన్న స్థిరచరాస్తులు, ఫ్యాక్టరీ వ్యవహారం అంతా కూడా వాస్తవమే. అయితే, దురదృష్టవసాత్తు గత నాలుగైదు సంవత్సరాల నుంచి, ఆరు సంవత్సరాల నుంచి, ఈ ఫ్యాక్టరీకి నష్టాలు వస్తున్నాయి. ఫ్యాక్టరీలో మార్కెటింగు అధికారులు కూడ నన్ను ఇటీవల కలిసారు. ఫ్యాక్టరీలో పని చేస్తున్నటువంటి కార్మిక మిత్రులు, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా కలిశారు. నేను వాస్తవాలను గురించి వారితో డిస్కస్ చేశాను, ఆరోగ్యశాఖ అధికారులతో కూడా మాట్లాడాను. నేను ఒక రోజు ఫ్యాక్టరీకి స్వయంగా వెళ్లి మోచిరావాలి, ఏదైనా చేయాల నేటువంటి ఆత్యుత్త గౌరవ సభ్యులకు ఏదైతే ఉందో, నాకు కూడా అంతే ఉంది. కాని ప్రధానమైనటువంటి విషయాలు దీంట్లో రెండు ఉన్నాయి. ఒక పెద్ద ఇండస్ట్రీ హైదరాబాదులో ఏర్పాటు అయినందుకు సంతోషం. ఆ ఫ్యాక్టరీ దెబ్బ తినకుండా మనకు వలసిన బాధ్యత, అవసరం మనకు అందరికి ఉంది. కాని కేవలం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆ ఫ్యాక్టరీని పెంచిపోషించగలుగుతుందని అనుకోవడం కూడా చాలా కష్టమైనటువంటి విషయం. దీంట్లో రెండు ఉన్నాయి. ఆ ఫ్యాక్టరీ సిక్ కాకుండా ఫ్యాక్టరీలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులకు జీవన భృతిలేకుండా పోయే ప్రమాదం ఉందని అందరం ఆందోళన చెందుతున్నాము. నా శాఖ నుంచి నేను వ్యాస్తే, అట్లా ప్రయోజనం ఉంటుందనుకోను కాని మిత్రుల సలహా తీసుకుని, నేను అధికారులతో మాట్లాడి మా శాఖకు సంబంధం లేకపోయినా, కేంద్రప్రభుత్వంలో వారికి వ్యాస్తే మంచిది. ఈ ఫ్యాక్టరీకి కొంత పెట్టుబడి ఇవ్వండి. అదనంగా కావలసినటువంటి మంచి ఎఫిషియంట్ మేనేజ్‌మెంట్ ఇచ్చి, ఫ్యాక్టరీ మనుగడకు దోహదం కల్పించండి అని అడిగేదానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. తప్పకుండా చేస్తాను కూడా.

దానికి తోడుగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు, వ్యవహారంలో కూడా, 1990-91లో, ఒక వైద్య విధాన పరిషత్తునుంచే కోటి రూపాయలకు ఆర్డరును పేస్ చేయడం జరిగింది కాని అక్కడ తయారవుతున్న ఔషధాలను కొన్ని ఇవ్వగలుగుతున్నారు, కొన్ని ఇవ్వ లేకపోతున్నారు· ఇవ్వలేకపోవడానికి రెండు మూడు కారణాలున్నాయి· కొన్ని ప్రొడక్షన్ లేకపోవడం, ప్రొడక్షన్ ఉన్నా రేట్స్ ఎకనామికల్‌గా లేకపోవడం – ఇవన్నీ కూడా ఉన్నాయి· కాని ఆ సంవత్సరం 50 శాతం మాత్రమే సరఫరా చేశారు· అలాగే, 1991-92 లో మరో కోటి రూపాయలకు ఆర్డరును పేస్ చేస్తే, దానిలో కూడా 50 శాతం సప్లై చేశారు· 1992-93లో ఇప్పటివరకు, సెప్టెంబరు వరకు కూడ ఈ రోజు వరకు 45 లక్షల రూపాయలకు ఆర్డరును పేస్ చేశారు· దానిలో ఒక 50 శాతం ఇచ్చారు·

దీంట్లో రెండు కారణాలున్నాయి అని నేను మనవి చేశాను· వారి దగ్గర ఈ డిపార్టుమెంటు కోరుతున్నటువంటి ఔషధాలు లేకపోవడం ఒక కారణం, ఉన్నా, కొన్ని ఔషధాలు గిట్టుబాటు లేకుండా పోవడం· ఇది వారు నేను వెళ్లినప్పుడు నాతో చెప్పిన మాట·

(ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

10 ఏ· ఇది వైద్య విధాన పరిషత్తే కాకుండా వివిధ గవర్నమెంట్ హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ లెవెల్ హాస్పిటల్స్‌లో కూడా నేరుగా ఇండెంట్ చేయడానికి వీరికి కూడా అధికారం ఉంది వీరు కూడా వేస్తున్నారు· దీనిలో ఒక ప్రధానమయిన విషయాన్ని గౌరవసభ్యులు గుర్తు పెట్టు కోవాలి· ఈ మెడిసిన్స్ పర్‌చేజ్ సిస్టమ్ గత ఒకటి లేక రెండు సంవత్సరాల్లో వచ్చింది· బహుశా చాలా కాలం క్రితము వచ్చింది· ఆ సిస్టమ్‌నే బ్రెమ్ అండ్ ఎగ్మెన్ కొనసాగిస్తున్నాము· ఒక రకంగా చెప్పాలంటే ఔషధాల తయారీ పరిశ్రమలు ప్రైవేటు రంగంలో విపరీతమయిన ప్రాఫిట్స్ ఆర్జిస్తున్నాయనే మాట వారికి తెలుసు· నాకూ తెలుసు కాని పబ్లిక్ రంగంలో ఉన్నటువంటి ఈ సంస్థ దురదృష్టవశాత్తు మనము ఎవరూ కోరుకోనటువంటి నష్టానికి గురికావడం జరుగుతుంది· అంతేకాకుండా ఈ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో బహుశా భారతదేశంలో మన ఫార్మాసిటికుల్స్ ఇండస్ట్రీస్ ఉన్నటువంటి రాష్ట్రంలో రెండవ రాష్ట్రమో, మూడవ రాష్ట్రమో మనది· చాలా పెద్ద సంఖ్యలో ఉన్నాయి· ఇవన్నీ కూడా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌గా ఉన్నాయి· అనేక సంస్థల నుంచి డబ్బు తేసుకొని మనము కూడా ప్రోత్సాహం ఇచ్చాము· చాలా కాలం నాడే రాష్ట్ర ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ ఒక ఉత్తర్వు జారీ చేసింది· అంటే ఈ రాష్ట్రంలో ఉన్న స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ వాళ్లు తయారు చేసే వస్తువులు, మందులు కానివ్వండి, ఇతరత్రావస్తు స్టముదాయాలు కానివ్వండి, ఖరీదు చేయాలని లాభాలు ఇవ్వాలి, ఖరీదు చెప్పడం, మిగిలిన వాటి కంపెనీల కంటే ఒక ఐదు శాతం అధికధర ఉన్నా కూడా మొత్తం స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌నే మనము ప్రోత్సహించాలని ఒక జీవో ఇచ్చాము· కనుక మొత్తంగా ఈవాళ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌ని పదల్‌పెట్టి పెద్దలు బాల్‌రెడ్డిగారు చెప్పారు, మీరు పర్‌చేజ్ మొత్తం కూడా ఐ·డి·పి·యల్· నుంచి చేయండి, అది సాధ్యమా? మీరు కూడా చెప్పండి· నేనూ ఆలోచన చేయమని కోరుతాను· నా వరకూ

నాకు ఏ రకమయిన భేదాభిప్రాయాలు లేవు· ఆ పరిశ్రమను కాపాడుకోవాలి, ఆ పరిశ్రమలో నిరుద్యోగం రాకుండా మూత పడకుండా చూచే దానికి తగు శ్రద్ధ తీసుకోవాలి· కానీ ఈ రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేసే మందులవల్ల ఆ పరిశ్రమ బతికిబట్టకట్టగలుగుతోంది, కష్టం అనుకోవడం, కేంద్రప్రభుత్వం ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవాలి వారు ఇందాక చెప్పిన విధంగా భారీ పరిశ్రమల శాఖామంత్రిగారితో నేను మాట్లాడుతాను, వారిని కూడా కేంద్రప్రభుత్వానికి ఈ అత్యంత ప్రతిష్ఠాకరమయినటువంటి పరిశ్రమను కాపాడడానికి కావలసిన తోడ్పాటు ఇవ్వవలసిందిగా వారి వైపు నుంచి ప్రయత్నం చేస్తాను· నా వైపు నుంచీ ప్రయత్నం చేస్తాను· రాష్ట్ర ఆరోగ్యశాఖకు సంబంధించినంతవరకూ నేను ఇంకా చర్చ చేసి తరువాత మెడిసిన్స్ పర్చేజింగ్ పాలసీని కూడా ఎవాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను ఆ సందర్భంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ ఏమీ లేకుండా ఒక్క ఈ ఫాక్టరీ నుంచే పట్టుడానికి సాధ్య అవుతుందని నేను ఇక్కటికి ఇక్కడే అనుకోవడం లేదు· సాధ్యమవుతుందా అనేది డిఫిరెంట్ అంగిల్స్ నుంచీ వారితో కూడా మాట్లాడతాను అనే మాట మనవి చేస్తున్నాను·

శ్రీ యం· ఓంకార్:– ఇది ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ కూడా· మన దేశానికి కావలసిన మందులే కాకుండా మన విదేశాలకు ఎగుమతి చేసుకోడానికి కూడా కావలసిన శక్తిసామర్థ్యతలు, టెక్నికల్ నోహౌ అంతా ఉన్నటువంటి పరిశ్రమ· వారి ఒక్కరి నుంచి అయ్యే పని కాదు· భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఆరోగ్యశాఖ మంత్రి ఇద్దరూ కలసి కేంద్రం మీద పత్తిడి, మొత్తం మీద నడపాల్సి ఉంటుంది· స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌ని ప్రోత్సహించవద్దు, లేకపోతే వాటిని మూసివేయాలనే విధం కాదు· ఈవాళ మార్కెట్ ఎలా ఉంది అంటే ఒకటా, ఇప్పుడున్న పరిస్థితి ప్రకారంగా మీరు ఆర్డర్స్ ఇచ్చినప్పటికయినా ఐ·డి·పి·ఎల్· వారు మీకు సప్లయి చేయలేరు· ఆ రకమయిన కొరతలో వాళ్ళు ఉన్న మాట వాస్తవమే· టైమ్ దృష్ట్యా నేను కోరేది ఒక్కటే, అది మూత పడనీయకుండా ఏ విధంగా అయినా చేయించండి· ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్, భారతదేశానికి కావలసిన మందులు అన్నీకూడా అన్ని ప్లాంటాలలో ఇది సప్లయి చేసే అవకాశాలు ఉన్నాయి· కేంద్రాన్ని ఏ విధంగా అయినా మెప్పించి దానిని నిలబెట్టే ప్రయత్నం చేయండి·

శ్రీ కె· రోశయ్య:– సాధ్యమయినన్ని ప్రయత్నాలు చేసి దానిని రక్షించుకోవడానికి ప్రభుత్వం తప్పనిసరిగా శ్రద్ధతో పని చేస్తుంది·

శ్రీ జె·కె· రెడ్డి:– మేము మాట్లాడితే టైం లేదంటారు, ఏదో ఒక సమస్య మీద··

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇట్ ఈజ్ ఏ స్టాట్యుటరీ అబ్లిగేషన్, దయచేసి మీరు మిగిలిన దానిని కూడా అడగాలి కాబట్టి వారు ప్రశ్న వేశారు·

